In this system, a number of crop species are grown in coconut gardens to meet the diverse need of the farmers and to temporally increase productivity of land. This is most suited and generally practiced in smaller holdings. Such systems are being evaluated under different agro-climatic conditions by AICRP on Palms (Table 7) (Khan and Krishnakumar, 2002)

Table 7. Intèrcrops evaluated under AICRPP Centres in the HDMSCS

Centre	Intercrops
Ambajipet (A P)	Cocoa, cinnamon, pepper, pineapple, banana,turmeric, elephant foot yam, *Colocasia*, pepper, coffee, acid lime, guava and pomegranate
Arsikere (Karnataka)	Clove, nutmeg, pepper, pineapple, banana, coffee, and mango
Kahikuchi (Assam)	Pepper, betel vine pineapple, banana, and citrus
Andaman Centre	Coconut, clove, cinnamon, nutmeg and coffee
Ratnagiri (Maharashtra)	Coconut, clove, cinnamon, nutmeg, allspice, pepper, and banana
Veppankulam (Tamil Nadu)	Coconut, banana, citrus, guava, tapioca, betel vine, nutmeg, clove, and pulses

At Ambajipet, Andhra Pradesh, coconut along with cocoa, cinnamon, pepper, pineapple, banana, turmeric, elephant foot yam, and *Colocasia* were remunerative with net return of Rs. 85,424/ha and gave benefit cost ratio of 1.74 (ANGRAU, 2002). Such systems also supply large quantities of organic biomass, which can be effectively used to recycle as soil nutrient, thereby considerably bringing down the use of chemical fertilizers. Srinivasulu *et al.* (2002) reported that recycling of biomass waste available from the coconut based HDMSCS-Model-I, based on coconut and crops such as cocoa + cinnamon + pepper + pineapple + banana + elephant foot yam + *colocasia* under coastal agro-ecosystem in Andhra Pradesh could recycle 209 kg of N, 51 kg of P_2O_5 and 69 kg of K_2O back into the system (Table 8)

Table 8. Recyclable organic biomass in coconut-based cropping systems under coastal agro-eco system (Ambajipeta, A.P)

Cropping system model	Total biomass (kg)	High biomass contributor (kg)	Annual Vermicom post recovery* (t/ha)	Quantity of annual recyclable nutrients (kg/ha)
Model-I (Coconut + Cocoa+ Cinnamon + Pepper+ Pineapple + Banana + Elephant foot yam + Colocasia + Turmeric)	5224 (29.0 t/ha)	Cocoa-I 2610.5 Coconut-II 1310.5	2.90	209 N 51 P_2O_5 69 K_2O
Model-II (Coconut + Pepper+ Pineapple + Banana + Elephant foot yam + Colocasia + Turmeric)	2678 (14.9 t/ha)	Coconut-I 1401.5 Banana-II 694.5	1.55	112 N 27 P_2O_5 37 K_2O
Model-III Coconut sole crop	1218 (6.8t/ha)	Coconut 1064.5	0.74	53 N 13 P_2O_5 17 K_2O

Three crop models on coconut-based high density multi-storied cropping system were studied in Assam (Nath, 2002). The three models in the trial were coconut + black pepper +banana + Assam lemon + pineapple + ginger (model 2); and coconut alone (model 3). Economic assessment of the different intercrops in the models showed that of the 3 models, model 1 was the most remunerative, recording the highest net return of Rs. 63488/ha, followed by model 2 (Rs. 31406/ha), while the lowest net profit of Rs. 16074/ha was from coconut mono-cropping (model 3). The maximum increase in coconut yield was obtained in model 1 (82.2%), followed by model 2 (50.4%). On the other hand, the increase of coconut yield in model 3 was only 18.2%, indicating that intercropping in coconut garden does not affect the yield of the base crop, but rather increases the productivity as a whole.

Conclusions

Spices are low volume and high value crops and their demand is increasing both in domestic and international markets. Use of spices in non-conventional areas such as cosmetics, and pharmaceutical industries are on rise, which demands more production. Area expansion is limited scope. There is ample scope for diversification of spice crops and its products. Hence, spices as component of intercrop would be highly remunerative under coconut based cropping system. There is a need to develop coconut + spice crop based models that suits various agro-climatic conditions of Andhra Pradesh.

References

Nair, G.K. (2004). Intercropping spices with coconut increases yield. The Hindu Business line, Wednesday, Mar 03, 2004 (http://www.thehindubusinessline.com/2004/03/03/stories/2004030300381100.htm).

Kanidannan, K., C.K.Thankamani and B.Chempakam. (2004). Spices for crop diversification and cropping system. *Spice India,* **17** (9): 11-18.

Parthasarathy, V.A., B Chempakam, , K. Kandiannan, and V. Srinivasan 2005. Spices in Farming Systems. In: *Alternative Farming Systems: Enhanced Income and Employment Generation Options for Small and Marginal Farmers* (Eds. A.K. Singh *et al.*). Farming Systems Research and Development Association, Project Directorate for Cropping Systems Research, Modipuram, pp.144- 153.

Venkitaswamy, R. 2002. Mixed cropping of black pepper in coconut in Pollachi tract of Tamil Nadu. In: *National Seminar on Strategies for Increasing Production and Export of Spices,* 24-26 October 2002, Indian Institute of Spices Research, Calicut, Keala.

EFFECT OF VIRGIN COCONUT OIL ON CHRONIC DISEASES

Prof. A. JYOTHI
Department of Home Science
Sri Padmavathi Mahila Viswa Vidyalayam, Tirupathi, A.P.

CHRONIC DISEASES

Diabetes

Obesity

Cardiac diseases

HIV/AIDS

Cancer

Tuberculosis

IMPORTANCE OF GOOD NUTRITION ON HIV/AIDS

Eating the right food in the right amounts at the right time

Aids has a devastating effect on a person's nutritional well being

- Nutrient absorption is reduced.
- Appetite and metabolism are disrupted.
- Muscles, Organs and other tissues waste away.
- Secondary infections and other stresses increase demands for energy and nutrients.

GOOD NUTRITION:

- Delay progression from HIV to AIDS
- Acts as complementary therapy in HIV / AIDS care
- Enhances body's immunity .
- Complement the work of ARV's.

THE FOOD GUIDE PYRAMID



Preparation of the product VIRGIN COCONUT OIL

- Procurement of Coconuts
- Milk Extraction
- Fermentation (24-36 hrs)
- Separation of Fat & water Extraction of Oil

VIRGIN COCONUT OIL

- Lauric acid the major fatty acid from the fat of coconut has long been recognized for its antiviral, antibacterial and anti protozoal functions.
- Lauric acid is the basis of monolaurin and sodium lauryl sulphate which were found as the active chemicals promising in controlling HIV.
- Lauric acid is a MCFA which comprise 53% and capric were effective in killing HIV in lab cultures.
- Monolaurin is the antiviral, antibacterial and antiprotozoal monoglyceride used by the human to destroy lipid coated viruses such as HIV , herpes , cytomegalo virus, influenza various pathogenic bacteria including listeria monocytogens and H.pylori and protozoa such as Giardia lamblia.

Physico chemical properties of Virgin Coconut Oil

S.No.	Tests	Physico-Chemical properties of Virgin Coconut Oil			
		Standard (%)	Fresh	2 month	6 month
1.	Free fatty acids	0.2	0.28	0.28	0.3
2.	Peroxide test	Nil	Nil	Nil	Nil
3.	Rancidity	Nil	Nil	Nil	Nil
4.	Moisture	0.2	0.019	0.019	0.019
5.	Melting point	23-26	25.7	25.7	25.7
6.	Lauric acid test	48-54	52	52	52

SAMPLE SELECTION - CHRONIC DISEASES

- A sample of 25 HIV/AIDS infected children were selected randomly between the age group of 7 -12 years from local NGO.
- A sample of 50 Diabetics were selected randomly between the age group of 40 - 60 years from local clinics
- A sample of 50 Obese were selected randomly between the age group of 17 -22 years from local colleges Hostels
- A sample of 50 Hypertensives were selected randomly between the age group of 40 -60 years from local clinics
- For adoption – 1 week (20ml)
- For adjustment – 2 week (40ml)
- 40ml of virgin coconut oil was given for 2 months daily .
- VCO has to be taken orally . It was recommended to take as a ghee substitute.

Effect of Virgin Coconut Oil on Lipid Profile of Experimental and Control Group.

Group		Total cholesterol (130-250 mg/dl)		HDL (30-70 mg/dl)		LDL (50-190 mg/dl)		VLDL (10-30 mg/dl)		Triglycerides (40-160 mg/dl)	
		Mean ± SD	t-value	Mean ± SD	t-value	Mean ± SD	t-value	Mean ± SD	t-value	Mean ± SD	t-value
Experimental group	B	175.700 ± 10.047	3.324*	29.700 ± 1.550	4.237*	100.100 ± 7.376	2.687*	36.50 ± 7.72	2.763*	140.200 ± 10.003	3.376*
	A	164.800 ± 9.234		45.100 ± 3.288		74.400 ± 6.091		29.10 ± 3.48		96.700 ± 5.221	
Control group	B	149.800 ± 5.093	0.799	31.800 ± 3.177	1.017	116.500 ± 7.007	1.969	31.800 ± 3.177	0.783	121.900 ± 5.336	2.507*
	A	127.000 ± 0.596		27.900 ± 2.147		99.800 ± 4.781		29.300 ± 1.386		109.600 ± 6.992	
Experimental group Vs Control group	B	175.700 ± 31.77	2.30*	29.700 ± 1.550	1.10	100.10 ± 23.33	1.61	36.50 ± 7.72	0.44	140.20 ± 31.63	1.61
		149.80 ± 16.10		31.800 ± 3.177		116.50 ± 22.16		31.800 ± 3.177		121.90 ± 16.87	
	A	164.80 ± 29.20	3.66*	45.100 ± 3.288	3.32*	74.40 ± 19.26	3.28*	29.10 ± 3.48	0.55	96.70 ± 16.51	1.48
		127.00 ± 14.53		27.900 ± 2.147		99.80 ± 15.12		29.30 ± 4.38		109.60 ± 22.11	

B – Before Supplementation ; A – After Supplementation ; * Significant

Shows the Blood Pressure Before and After Intervention

Group		Mean ± SD	t – value
Experimental group	B	160.000 ± 17.889	0.494*
	A	155.700 ± 20.890	
Control group	B	164.500 ± 17.385	0.125
	A	163.500 ± 18.353	
Experimental & control group	B	160.00 ± 17.89	0.57
	B	164.50 ± 17.39	
	A	155.70 ± 20.89	0.89*
	A	163.50± 18.35	

B- Before Supplementation, A – After Supplementation

Comparison of clinical signs and symptoms of HIV/AIDS between experimental and control groups before and after supplementation

Clinical signs and symptoms	Experimental Group		Control Group	
	Before	After	Before	After
Recurrent Fevers	15(100)	4(26.66)	15(100)	13(86.66)
Diarrhea	7(46.66)	3(20)	10(66.66)	15(100)
Lesions	2(13.33)	1(6.66)	7(46.66)	10(66.66)
Dry skin	4(26.66)	4(26.66)	4(26.66)	8(53.33)
Rashes	2(13.33)	0	6(40)	7(46.66)
Mouth Ulcers	5(33.33)	1(6.66)	4(26.66)	5(33.33)
Bleeding Gums	6(40)	1(6.66)	4(26.66)	7(46.66)
Dry Hair	2(13.33)	2(13.33)	6(40)	8(53.33)
Anaemia	5(33.33)	1(6.66)	6(40)	8(53.33)
Cough	6(40)	1(6.66)	8(53.33)	9(60)
Tuberculosis	2(13.33)	1(6.66)	3(20)	7(46.66)
Cold	7(46.66)	1(6.66)	9(60)	9(60)
Loss of Appetite	15(100)	6(40)	7(46.66)	8(53.33)
Weight Loss	6(40)	2(13.33)	14(93.33)	7(46.66)

Effect of virgin coconut oil on CD4 count of HIV/AIDS experimental group and control group

Group		Mean ±S.D	't' value
(1)Experimental Group	B	320.067 ± 177.985	**2.794***
	A	524.733 ± 220.956	
(2)Control Group	B	548.267 ± 294.417	**3.084***
	A	284.40 ± 151.97	
(3)Experimental Group Vs control Group	B	320.067 ± 177.985 548.267 ± 294.42	**2.57***
	A	524.733 ± 220.956 284.40 ± 151.97	**3.47****

* Significant
** More Significant

B- Before supplementation
A- After supplementation

Clinical Signs And Symptoms

	Before Intervention	After Intervention
SKIN (Dry skin ,Itching, Rashes, Sepsis)	↑	↓
FEVER (Recurrent Fevers)	↑	↓
MOUTH (Angular stomatitis, Thrush,Bleeding Gums)	↑	↓
HAIR (Dry Hair, Sparse Hair)	↑	↓
ANAEMIA	↑	↓

Serum lipid profile compared with control and experimental group

Group		Total cholesterol (130-250)		HDL (30-70)		LDL (50-190)		VLDL (10-30)		Triglyceride (40-160)	
		Mean ± SD	t value	Mean ± SD	t value	Mean ± SD	t value	Mean ± SD	t value	Mean ± SD	t value
Experimental Group.	B	158.93 ± 23.20	0.43	35.93 ± 6.06	5.72**	146.00 ± 25.80	7.71**	31.13 ± 5.11	1.96*	143.07 ± 21.27	0.29
Control Group	B	162.13 ± 17.34		47.67 ± 5.13		89.47 ± 11.88		27.87 ± 3.93		141.00 ± 7.88	
Experimental Group	A	155.409 ± 22.23	0.57	38.73 ± 5.82	3.43**	142.40 ± 27.84	7.53**	29.13 ± 4.73	2.07**	140.53 ± 21.22	1.59*
Control group	A	159.87 ± 20.67		46.80 ± 7.02		82.00 ± 13.76		25.93 ± 3.66		130.33 ± 13.05	
Experimental Group	B	158.93 ± 23.205	0.426	35.933 ± 6.060	1.290	146.000 ± 25.802	0.367	31.31 ± 5.11	1.112	143.067 ± 21.271	0.327
	A	155.400 ± 22.232		38.733 ± 5.825		142.400 ± 27.844		29.13 ± 4.73		140.533 ± 21.222	
Control	B	162.133 ± 17.335	1.866*	47.667 ± 5.137	1.394	89.467 ± 11.882	1.591*	27.867 ± 3.931	0.386	141.000 ± 7.881	0.325
	A	159.867 ± 20.675		46.800 ± 7.016		82.000 ± 13.760		25.933 ± 3.660		130.333 ± 13.052	

Effect of Virgin Coconut Oil on Body Mass Index of experimental and Control group before and after

Group		Mean ± SD	T – value
Experimental group	B	28.735 ± 1.952	1.934*
	A	26.983 ± 2.097	
Control group	B	25.974 ± 1.160	0.391
	A	26.352 ± 2.829	
Experimental & control group	B	25.97 ± 1.16	3.85 (NS)
	B	28.74 ± 1.952	
	A	26.35 ± 2.83	0.578*
	A	26.98 ± 2.10	

B- Before Supplementation, A – After Supplementation, Not Significant

CONCLUSION

Virgin Coconut Oil improves insulin secretion by the pancreas and the body's cells ability to utilize blood glucose. Virgin Coconut Oil helps to supply energy to the cells as it is easily absorbed rather than stored in fat tissues like other oils

Virgin Coconut Oil helps supplying energy cells because it is easily absorbed with out the need of enzymes.

Medium Chain Triglyceride's found in coconut oil support healthy thermo genesis levels. Coconut oil also ideal for people on low carbohydrate diets

The coconut oil acts as a blood sugar regulator acting in as little as 30 minutes to bring blood sugar levels back done to appropriate levels.

Extra Virgin Coconut Oil (VCO) has tremendous. Lauric acid makes up 50-55 percent of the Medium Chain Fatty Acid (MCFA) in extra Virgin Coconut Oil (VCO).

Virgin Coconut Oil has antiviral properties antimicrobial properties. It helps in prevention of bacterial and fungal infections. The Medium Chain Fatty Acid's when broken down into free fatty acids can kill disease causing organism like bacteria, viruses and fungi

The Medium Chain Fatty Acid's (MCFA's) which are in coconut oil also help to enhance the body's own immure system.

The Medium Chain Fatty Acid (MCFA) in coconut kills of bad bacteria and yeast in the colon, aiding digestion and nutrient absorption. Virgin Coconut Oil (VCO) is used by the body as energy and not stored as fat. It helps the body to absorb vitamins and minerals.

Prevent depression.

Ease muscle and joint pain.

Virgin Coconut Oil (VCO), lowering total cholesterol, triglyceride, phospholipids, LDL; the effects were uniformly beneficial. In serum and tissues, VLDL cholesterol levels were lowered and HDL cholesterol was increased. The fatty acid in coconut oil prevents this oxidation due to the biologically active polyphenol components present in the oil.

The Virgin Coconut Oil (VCO) reduced the plaque formation. The Virgin Coconut Oil (VCO) does, having the ability to kill major type of atherogenic bacteria and viruses in the blood while exhibiting anti-inflammatory action in synergy with omega-3 fatty acids and the fat that it increases the metabolism.

Virgin Coconut Oil (VCO) effect on the activities of antioxidant enzymes and lipid per oxidation levels and vitamin E and polyphenols

Coconut oil has also been found to kill most STD bacteria including some strains of HIV. It inactivates viruses like measles, herpes simplex 1 and 2, bacteria such as E.coli, salmonella, influenza, yeast infections; fungus like Candida, Chlamydia and eczema can't grow in coconut oil.

Virgin coconut oil can delay as well as reduce HIV which spreads AIDS. Lauric acid inhibits, delays and reduces the spread of HIV. Virgin coconut oils are rich in medium chain fatty acids of vital nutrients and protective antimicrobials lauric and capric acids.

Monolaurin helped in inactivating other viruses such as measles, herpes, vesicular stomatitis and cytomegalovirus and protection against cancer inducing substances

Virgin coconut oil has decreases hyperglycemia

Virgin coconut oil has outstanding effect on immunity power of HIV/AIDS infected persons.

Infections, recurrent fevers, GI tract problems, skin rashes have remarkably reduced.

VCO has contributed in leading a healthy life and increasing the life expectancy

కొబ్బరిలో అయిదు దశాబ్దాల పరిశోధనా ప్రగతి

డా. యస్. డి. శిఖామణి
ఉపకులపతి
ఆంధ్ర ప్రదేశ్ ఉద్యాన విశ్వవిద్యాలయము
వెంకటరామన్నగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర

మానవుని అవసరములన్నిటికి ఉపయుక్తముగా ఉండే కొబ్బరి చెట్టు 'కల్పవృక్షము' గా పిలువబడుట పరిపాటి. కొబ్బరి పండించు దేశములలో ఇండోనేషియ, ఫిలిఫ్ఫైన్స్ తరువాత భారత దేశము మూడవ స్థానములో ఉన్నది. భారతదేశములో కొబ్బరి పంట 1.84 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణములో పండించబడుతూ, 12,252 మిలియన్ల కాయలు ఉత్పత్తి అగుచున్నవి. ఆంధ్రరాష్ట్రములో కొబ్బరి లక్ష హెక్టార్ల విస్తీర్ణములో సాగు చేయబడుచున్నది. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రముల తరువాత కొబ్బరి ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్, సాలీన 1010 మిలియన్ల కాయల ఉత్పత్తితో దేశములో నాల్గవ స్థానములోను, ఉత్పాదకతలో మొదటి స్థానములోను ఉన్నది. రాష్ట్రములో సగానికి పైగా విస్తీర్ణము ఉభయ గోదావరి జిల్లాలలో ఉన్నది.

1947 లో నల్లముట్టె పురుగు బదనికల ప్రయోగశాల స్థాపనతో మన రాష్ట్రంలో కొబ్బరి పంటపై పరిశోధనకు నాంది పలికింది. ఈ బదనికలను పెంచు ప్రయోగశాల దేశంలోనే అతి పురాతనమైనది. 1955లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వ్యవసాయశాఖ పరిధిలో కొబ్బరిపై పరిశోధన చేపట్టడానికి, మొట్టమొదటి కొబ్బరి పరిశోధన స్థానము, అంబాజీపేటలో 60 ఎకరాల విస్తీర్ణములో స్థాపించబడింది. తరువాత 1959లో కోనసీమనందు గల రాజోలులో తాటిపాక తెగులు మరియు ఇతర వ్యాధుల నివారణకు ఒక పరిశోధన పథకం ఏర్పాటు చేయబడినది. 1966లో ఈ పరిశోధనా స్థానం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం యాజమాన్యం పరిధికి బదిలీ అయినది. రాజోలులో గల ఈ కొబ్బరి తెగుళ్ల పథకం 1972లో జాతీయ కొబ్బరి పరిశోధన పథకములో చేర్చబడినది. తద్వారా కొబ్బరి నాశించు అన్ని తెగుళ్ల అధ్యయనమునకు అవకాశం ఏర్పడింది. కొబ్బరి పరిశోధన పథకము కూడా 1975లో జాతీయ కొబ్బరి పరిశోధన పథకము పరిధికి (ఐ.సి.ఎ.ఆర్) మార్చబడినది. రాజోలు నందు గల కొబ్బరి తెగుళ్ల పథకము అంబాజీపేటలోని కొబ్బరి పరిశోధనా కేంద్రముతో విలీనము చేయబడినది. అప్పటి నుండి వ్యవసాయ పరిశోధనా స్థానం, అంబాజీపేట నందు కొబ్బరి పై సమగ్ర పరిశోధన జరుగుటకు శ్రీకారం చుట్టబడినది. జూన్ 2007 నుండి ఆంధ్రప్రదేశ్ ఉద్యాన విశ్వవిద్యాలయం యాజమాన్యం పరిధిలో, కొబ్బరి మరియు కొబ్బరిలో అంతర పంటలపై పూర్తిస్థాయి పరిశోధనలు చేపట్టుటకు ఉద్యాన పరిశోధనా స్థానముగా మార్పు చేయబడినది.

పరిశోధన లక్ష్యములు:

1. కొబ్బరిలో మేలైన రకాల ఉత్పత్తి మరియు యాజమాన్యం ద్వారా దిగుబడి, నాణ్యత పెంచుట మరియు కొబ్బరి రకాలకు సరియైన యాజమాన్య పద్ధతులను రూపొందించుట.
2. కొబ్బరిలో అంతర పంటల సరళిని రూపొందించి తద్వారా ఆదాయాన్ని పెంచుట.
3. సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా కొబ్బరి నాశించు పురుగులు - తెగుళ్లను అరికట్టుట.
4. నల్లముట్టె పురుగు అదుపునకు బదనికలను వ్యాప్తి చేసి, రైతులకు ఉచితముగా సరఫరా చేయుట.
5. విస్తరణ కార్యక్రమముల ద్వారా, రైతులకు ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానమును అందించుట.

ముఖ్యమైన పరిశోధన ఫలితములు

అ) కొబ్బరి యాజమాన్యం:

దాదాపు రెండు దశాబ్దాలు కొబ్బరి రకాల మీద పరిశీలన జరిగింది. అనేక దేశ, విదేశ రకాలు పరీక్షించబడ్డాయి. తద్వారా, మన రాష్ట్రంలో కొబ్బరి సాగుకు, ఈస్ట్‌కోస్ట్‌టాల్ (దేశవాళీ), ఫిలిప్పీన్స్ ఆర్డినరీ, లక్కదీవి ఆర్డినరీ, కొచ్చిన్ చైనా, అను పొడుగు రకములు, గంగా బొండము అను పొట్టి రకము అనుకూలమైనవని నిర్ధారింపబడినది.

1) అధిక దిగుబడి మరియు సంకర జాతుల ఉత్పత్తి:

సంకర జాతుల ఉత్పత్తిపై రెండు దశాబ్దాల పాటు చేసిన పరిశోధన ద్వారా రాష్ట్రంలో తొలి సంకర జాతి కొబ్బరి రకాన్ని, 1991 లో 'గోదావరి గంగ' పేరుతో విడుదల చేయబడింది. ఈ రకము, దేశవాళీ (ఈస్ట్ కోస్ట్‌టాల్) మరియు గంగా బొండము సంకరణం ద్వారా రూపొందించబడింది. ఈ సంకర జాతి కొబ్బరి రకం 4 సంవత్సరములలో కాపునకు వచ్చి అధిక దిగుబడి (చెట్టుకు 140 కాయల వరకు) నీయగలదు. ఈ రకము రాష్ట్రములో చాలా ప్రాచుర్యం పొందినది. ఇప్పటి వరకు రైతులకు లక్ష మొక్కల వరకు సరఫరా చేయబడినవి.

2) 1993 లో పొడుగు రకాల్లో ఫిలిప్పీన్స్ ఆర్డినరీ అనువైన రకముగా గుర్తించబడినది. ఈ రకము 'డబుల్ సెంచరీ' పేరుతో విడుదల చేయబడినది. ఈ రకం దేశవాళీ రకం కంటే 30 శాతం అధిక దిగుబడి నివ్వగలదు. ఎండు కొబ్బరి దిగుబడి కూడా ఎక్కువగా కలిగి వుండును. (కాయకు 200 గ్రా.)

3) పొట్టి రకాల ప్రాముఖ్యత మరియు సంకర జాతి కొబ్బరి మొక్కల ఉత్పత్తికి అనువైన కొబ్బరి రకాలపై చేసిన పరిశోధనల ఫలితముగా గంగా బొండాం రకాన్ని జాతీయ స్థాయిలో 2007 లో 'గౌతమి గంగ' గా విడుదల చేయబడినది. ఈ రకములో ఒక నీటి కాయలో అర లీటరు నీరు వరకు ఉండును. గౌతమి గంగ రకం సాలీనా 60-80 కాయల దిగుబడితో కాయకు 156 గ్రాముల ఎండుకొబ్బరిని మరియు 68 శాతం నూనెను ఇస్తుంది.

4) జాతీయ స్థాయిలో సాగుకు అనుకూలమైన కొబ్బరి రకాల విషయంలో చేసిన పరిశోధన ఫలితంగా కీర బస్తర్ మరియు కల్పప్రతిభ అను పొడవు కొబ్బరి రకాలు 2007లో విడుదల చేయబడినవి. కీరబస్తర్ రకమును కేరళ, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములలో సాగుకు సిఫారను చేయడమైనది. సగటున 110 కాయలు సంవత్సర దిగుబడితో, 2.97 టన్ను/ హెక్టారు ఎండు కొబ్బరి మరియు 2.04 టన్ను /హెక్టారు నూనె (68% నూనె శాతం) దిగుబడితో ఈ రకం దేశవాళీ కన్నా మెరుగైనది. కల్ప ప్రతిభ రకం సాలీన 100 కాయల దిగుబడితో కాయకు 228 గ్రాముల ఎండు కొబ్బరిని మరియు 65.7% నూనెను ఇస్తుంది.

5) వివిధ సంకర జాతి కొబ్బరి మొక్కలపై గత 15 సంవత్సరములోసాగిన పరిశోధనల ఫలితముగా లక్కదీవి ఆర్డినరి × గంగా బొండం మరియు ఫిలిప్పైన్స్ ఆర్డినరి× గంగాబొండం అను సంకరములు గోదావరి గంగ ఉత్పాదకత కన్నా అధిక దిగుబడితో విడుదల సిద్ధంగా ఉన్నవి.

6) కొబ్బరి దిగుబడులపై సమగ్ర పోషక యాజమాన్యప్రభావము అనే అంశం పై చేసిన పరిశోధనలో, 50 శాతము కొబ్బరి పొట్టు (సేంద్రియ) ఎరువు + 50 శాతము సిఫారసు చేసిన రసాయన ఎరువుల నందించుట ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చునని తేలినది.

7) కొబ్బరి పంట యాజమాన్య పద్ధతులపై అధిక దిగుబడి సాధించుటకు (ఈస్ట్‌కోస్ట్ టాల్) దేశవాళీ రకముపై పలురకాల పరిశోధనలు చేపట్టడం జరిగింది. ఎరువుల యాజమాన్యంపై పలు సంవత్సరాలు సాగిన పరిశోధనల ద్వారా, ఏటా చెట్టుకు 1 కి.గ్రా. యూరియా, 2 కి.గ్రా. సూపర్ ఫాస్ఫేట్, 2 1/2 కి.గ్రా పొటాష్‌ను ఎరువులు అందించినట్లయితే అధిక దిగుబడి మరియు మంచి నాణ్యత సాధించవచ్చని తేలినది. కొబ్బరి పోషణలో నత్రజని, భాస్వరం, పొటాష్ పోషకాలు ముఖ్య పాత్ర వహిస్తాయని నిరూపణ జరిగింది.

8) పొడుగు రకాల కొబ్బరి జాతులను 8×8 మీటర్లు దూరములో నాటుట (ఎకరానికి 60 మొక్కలు) నాణ్యమైన పద్ధతిగా వెల్లడైంది.

9) కొబ్బరి పొట్టుతో ఎరువు (కంపోస్ట్) తయారీ పై చేపట్టబడిన పరిశోధనలో, ప్లూరోటస్ సాజర్ కాజు అను శిలీంధ్రము మరియు రాక్ ఫాస్ఫేటుల ద్వారా, సుమారు 2 నెలల వ్యవధిలో చక్కని కంపోస్ట్ తయారు చేయవచ్చునని తేలినది. అతి తక్కువ ఖర్చుతో, రైతులు వారి కమతములలో ఈ కంపోస్టు తయారుచేసుకుని, పలురకాల పంటలపై ఉపయోగించుకొనవచ్చును.

10) కొబ్బరి రైతులు కొబ్బరి తోటలందు అంతర పంటలు పండించుట ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చని పరిశోధనల ద్వారా తేలినది. అంతర పంటల సేద్యము వలన నేలయందు గల తేమ, పోషక పదార్థాలు, సూర్యరశ్మి సక్రమముగా ఉపయోగించడం ద్వారా, కొబ్బరిలో దిగుబడులు పెరగుతాయని తెలియవచ్చినది. 5 సంవత్సరముల్లోపు తోటలలో, ఏక వార్షిక అంతర పంటలు 20 సంవత్సరములు దాటిన తోటలయందు బహువార్షిక పంటలు పండించటం లాభసాటి. 1996 లో సంభవించిన పెనుతుఫాను తరువాత, కోస్తా జిల్లాల్లో కొబ్బరి అంతర పంటలు సాగు ప్రాముఖ్యతను సంతరించుకుంది. టమోటో, వంగ, బెండ, క్యాబేజీ, కాలీఫ్లవర్, చిక్కుళ్ళు, కంద, చేమ, పసుపు, అల్లం తదితర ఏక వార్షిక కూరగాయలు, అరటి, కోకో, మిరియం, అనాస వంటి బహువార్షికాలు కొబ్బరితో అనుకూలమైన అంతర పంటలుగా నిర్ధారణ అయినది. కొబ్బరిలో అంతర పంటల సాగుతో అధిక దిగుబడులతో పాటు, అధిక ఆదాయము పొందవచ్చునని తేలింది. కొత్త అంతర పంటలైన ఔషద మొక్కలు, పలురకాలైన వాణిజ్య పరమైన పూలమొక్కలపై పరిశోధన సాగుతున్నది.

11) కొబ్బరి బొండాల డొక్కనుండి వచ్చు పదార్థములతో ప్లూరోటస్ సాజర్ కాజు మరియు ట్రైకోడెర్మా విరిడి శిలీంధ్రముల ద్వారా రెండు నెలల కాలములో అధిక పోషక విలువగల సేంద్రియ ఎరువు తయారుచేయవచ్చునని కనుగొనబడినది.

ఆ. కొబ్బరితోటలలో సస్యరక్షణ సమస్యలు:

కొబ్బరి నాశించు పురుగులు, తెగుళ్ళపై విస్తృతంగా పరిశోధనలు జరిగాయి. ఈ చీడపీడల యాజమాన్యంపై పలు పరిశోధన ఫలితములు సిఫార్సు చేయబడినవి.

12) **నల్లముట్టెపురుగు:** కొబ్బరిపై వచ్చు నల్లముట్టెపురుగును అదుపులో ఉంచుటకు అంబాజీపేటలో గల బదనికల పెంపకకేంద్రము, దేశములోనే చాలా ప్రాచీనమైనది. బదనికలను అధికసంఖ్యలో ఉత్పత్తి చేసి, పురుగు ఆశించిన తోటలలో వదులుటకు, రైతులకు ఉచితముగా సరఫరా చేయుటకు ఈ బదనికల పెంపక కేంద్రములను 1947వ సంవత్సరములో గోదావరిజిల్లాలోని రాజోలు, నర్సాపురము ప్రాంతములలో స్థాపించిరి. తరువాత 1958 వ సంవత్సరములో సోంపేటలో ఏర్పాటు చేసిరి. తదనుగుణంగా సాగిన పరిశోధనల ఫలితముగా ప్రకృతిలోని నల్లముట్టె పురుగు యొక్క బదనికలు అనేకమైనవి కనుగొని, ప్రయోగశాలలో ఉత్పత్తికి అనువైన వాటిని ఎక్కువ సంఖ్యలో ఉత్పత్తి ప్రారంభించిరి. గత 40 సంవత్సరములుగా దాదాపు 370 మిలియన్లు బదనికలను రాష్ట్రములో కొబ్బరి పండించు రైతులకు ఉచితముగా సరఫరా చేస్తు విశిష్ట సేవనందించారు. తదుపరి కొబ్బరిపై వచ్చు ఇతర పురుగులు కొమ్ముపురుగు, ఎర్రముక్కుపురుగు, ఇరియోఫిడ్ నల్లి మొదలైన పురుగులను అదుపులో ఉంచుటకు జీవనియంత్రణ పద్దతులతో పాటు ఇతర పద్దతులు జోడించి, మేలైన యాజమాన్య పద్దతుల నందించుటకు పరిశోధనలు జరిగినవి.

కొబ్బరి ఆకులను ఆశించి నల్లముట్టెపురుగు గొంగళిపురుగు విపరీతమైన నష్టాన్ని కలుగజేస్తుంది. నల్లముట్టెపురుగు వివిధ దశలపై పనిచేయు బదనికలు గుర్తించడం జరిగి, ప్రయోగశాలో బదనికల పెంపకము జరుగుచున్నది. ఈ బదనికలు విడుదల ద్వారా తోటలలో నల్లముట్టె పురుగును అదుపులో వుంచవచ్చునని పరిశోధనలు వల్ల వెల్లడైంది. కొబ్బరి రైతులు, బదనికలును పోస్టుద్వారా గానీ, ప్రత్యక్షంగా సంప్రదించి గాని ఉచితముగా పొందే సదుపాయం కలిగించబడింది. ఏటా పరిశోధనా స్థానపు ప్రయోగశాలలో 5 లక్షల బదనికలు ఉత్పత్తి చేయబడుతున్నాయి.

13) కొబ్బరి చెట్లపై రసాయనాల పిచికారీ ఇబ్బందికరము మరియు శ్రమ, ఖర్చుతో కూడినపని అగుటచే కొబ్బరిలో పురుగుల నివారణకు కొబ్బరి వేరుద్వారా కీటక నాశక మందులను పెట్టు కొత్తపద్దతి, రాష్ట్రములో తొలుతగా ఈ పరిశోధనా స్థానంలో కనుగొనబడింది. ఈ పద్దతి రైతులో బాగా ప్రాచుర్యం పొందింది. కొబ్బరితోటలు పెంపకములో ఇది చౌక మరియు సమర్థవంతమైన విధానముగా పరిగణించవచ్చును.

14) **కొమ్ము పురుగు యాజమాన్యము:** కొబ్బరి లేత ఆకులను, మొవ్వును ఆశించి, నష్టాన్ని కలిగించు పురుగులలో కొమ్ము పురుగు అనేపెంకు పురుగు ముఖ్యమైనది. ఆకు మొదళ్ళలో ఇసుకలో కలిపిన మందులను ఉంచడం ద్వారా (25 గ్రాముల సెవిడాల్‌పొడి, 200 గ్రాముల ఇసుక మిశ్రమం లేక 100 గ్రా. వేపగింజ పొడి, 150 గ్రా. ఇసుక మిశ్రమము) ఈ పురుగు నివారణ సాధ్యమవుతుందని గమనించడమైనది. వైరస్ మరియు బూజులాంటి జీవనియంత్రణ పద్ధతిద్వారా మరియు ఫిరమోన్ ఎరలు మొదలగు విధానాలు ద్వారా కూడా ఈ పురుగును అరికట్టవచ్చని పరిశోధనలో తేలింది.

15) **కొబ్బరి నల్లి:** కొబ్బరి కాయలకు నష్టం కలిగించు ఇరియోఫిడ్ నల్లిపై జరిపిన విస్తృతమైన పరిశోధనలద్వారా సేంద్రీయ ఎరువుల వాడకము, అంతర పంటలు సాగు, సిఫారసు మేరకు రసాయన ఎరువులు వాడుట, క్రమమైన నీటి తడులతో పాటు వేరు ద్వారా అజాదిరక్టిన్ 10000 పి.పి.ఎమ్. (10 మి.లీ.+ మి.లీ. నీరు) అందిచుట వంటి అంశములతో కూడిన సమగ్ర యాజమాన్యపద్ధతి రూపొందించబడినది. తద్వారా ఈ నల్లిని అదుపులో వుంచవచ్చునని పరిశోధనలో వెల్లడి అయింది.

16) **ఎర్రముక్కు పురుగు:** ఫిరమోన్ ఎరల వాడకము మరియు వేరు ద్వారా మోనోక్రోటోఫాస్ పెట్టుట వంటి సమగ్ర యాజమాన్య పద్ధతులలో ఎర్రముక్కు పురుగును సమర్థవంతముగా అదుపులో వుంచవచ్చునని పరిశోధనలో వెల్లడి అయినది.

17) అపుడపుడు కొబ్బరిని ఆశించు ఇతర పురుగులయిన ఆకుతేలు, ఫెలిరా ఆకు పురుగు నివారణ కూడా పరిశోధనలలో చోటు చేసుకున్నాయి.

18) **మామిడిలో కాయ తొలుచు పురుగు నివారణ:** ఇటీవల కోస్తా ప్రాంతాలలో ఎదిగే మామిడికాయలను ఆశించు, కాయ తొలుచు పురుగు చాలా నష్టాన్ని కలిగిస్తున్నది. ఈ సమస్యపై విస్తృతంగా పరిశోధన జరుపబడి, యాజమాన్య పద్ధతులు సూచించబడ్డాయి.

19) **కోకో పంటపై పురుగులు - పరిశోధన:** కొబ్బరిలో మేలైన అంతర పంటగా కోకో పంట సూచించబడుటచే మొదటిసారిగి ఆంధ్ర ప్రదేశ్‌లో కోకో పంట ప్రవేశ పెట్టబడింది. కనుక, పంటపై వచ్చు వివిధ పురుగులను గుర్తించి, ఆకు తినే పురుగులు, ఆకులు, పువ్వులు, పిందెలనుండి రసం పీల్చు పురుగులు, కాండము తొలుచు పురుగులు, ఎలుకలు మొదలయినవి కోకో పంటలకు నష్టము చేయునని తేల్చడమైనది. యాజమాన్య పద్ధతులపై పరిశోధన చేపట్టబడినది.

20) **ఆయిల్ పామ్ పంటపై పురుగులు:** రాష్ట్రములోని నీటి సదుపాయముగల కోస్తా జిల్లాలలో ఆయిల్ పామ్ తోటలసాగు క్రొత్తగా ప్రారంభమైనది. ఆయిల్ పామ్‌ను ఆశించు పురుగులను గుర్తించుట జరిగినది.

కొబ్బరి తెగుళ్లు - యాజమాన్యము

21) **తాటిపాక తెగులు:** 1949 లో ఈ తెగులు తొలిసారిగా తూర్పు గోదావరి జిల్లా తాటిపాక గ్రామంలో గుర్తించారు. ఈ తెగులుపై పరిశోధనకు ఒక ప్రత్యేక పథకం కూడా ఏర్పడినది. పరిశోధన ద్వారా, ఈ తెగులు "మైకో - ప్లాస్మా" అనే సూక్ష్మజీవి వల్ల సంక్రమించి, ఇతర చెట్లకు వ్యాప్తి చెందుతుందని కనుగొనబడినది. తెగులు సోకిన చెట్లను నరికివేసి, నాశనం చేయుట శ్రేయస్కరమని వెల్లడైంది.

22) **ఎర్రలక్క తెగులు (గానోడెర్మా) :** కొబ్బరి చెట్ల నాశించే తెగుళ్లలో ఇది ప్రమాదకరమైన శిలీంధ్రపు తెగులుగా గుర్తింపబడినది. ఈ తెగులు నివారణ మరియు యాజమాన్యానికి (రెండు దశాబ్దాలుగా) పరిశోధనలు విస్తృతంగా జరిగాయి. తెగులు సోకిన చెట్లకు పోషణ బాగా చేయడం మరియు చెట్టుకు 5 కి.గ్రా. వేపపిండితో కలిపి 50 గ్రా ట్రైకోడెర్మా విరిడె శిలీంధ్రము పొడిని పళ్లెములో చెట్టు చుట్టూ వేయుట, పచ్చిరొట్ట ఎరువు వేయుట, పళ్లెములద్వారా నీరు పెట్టుట, తోట శుభ్రముగా ఉంచుట ద్వారా తెగులును ఆరికట్టవచ్చునని పరిశోధనలో నిర్ధారణ అయినది.

23) **మొవ్వుకుళ్లు తెగులు:** మొవ్వులో సూడోమోనాస్ ఫ్లోరిసెన్స్ పొడిని వేయుట లేక కాపర్ ఆక్సిక్లోరైడ్ (0.3%)ను

5 రోజుల వ్యవధిలో మూడు పర్యాయములు పిచికారి చేయుటద్వారా మొవ్వుకుళ్ళు తెగులును నివారించవచ్చునని పరిశోధనలో వెల్లడి అయినది.

24) **నల్లమచ్చ తెగులు:** ట్రైకోడెర్మా విరిడె శిలీంధ్రమును పొడి రూపములో కలిపి నల్ల మచ్చపై పూత పూసిన, తెగులును అదుపులో వుంచవచ్చని కనుగొనిరి.

25) ఎండుకొబ్బరి నిల్వ చేసినపుడు వివిధ శిలీంధ్రములతో పాటు ఆస్పర్జిల్లస్ ఫ్లేవస్, ట్రైకోడెర్మా జాతి శిలీంధ్రములు పనిచేయునని గమనించిరి. ఈ క్రుళ్ళు నివారణకు పరిశోధన జరుగుతున్నది.

కొబ్బరిపై ప్రచురణలు:

గత అయిదు దశాబ్ధములుగా కొబ్బరి పంటపై పలు అంశములపై సాగిన పరిశోధనల ఫలితములను, సాంకేతిక పద్ధతులను, పలు జాతీయ, అంతర్జాతీయ పుస్తకములలో ప్రచురణలుగా మరియు శాస్త్రీయ సదస్సులలో ప్రదర్శించుట జరిగినది. ఈ విధముగా దాదాపు 50 సాంకేతిక వ్యాసములు, 10 పుస్తకాలలో అధ్యాములు 300 వ్యాసములు ప్రాంతీయ భాషలో ప్రచురింపబడినవి.

రైతుల కమతములలో ప్రదర్శన క్షేత్రములు:

వివిధ అంశములపై అనగా కొబ్బరిని ఆశించు తెగుళ్ళు, పురుగులు వాటి నివారణ మరియు ఆధునికి సాంకేతిక విజ్ఞానముపై ప్రయోగశాలలో సాధించిన పరిశోధన ఫలితములను రైతుల తోటలలో ప్రదర్శించి, రైతులకు అవగాహన కల్పించుటకూడా జరుగుచున్నది.

గ్రామ దత్తత వధకము:

గ్రామ దత్తత పథకం ద్వారా ముక్కామల గ్రామాన్ని పరిశోధన స్థానం వారు దత్తత చేసుకొని, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతుల పొల్లాల్లో ప్రదర్శించి రైతులకు ఆధునికి శాస్త్రవిషయాలను తెలియజేసి, వారి సందేహాలను నివృత్తి చేసిరి. ప్రస్తుతము ఈ పథకములో పొతాయిలంక గ్రామము దత్తత గ్రామముగా ఉన్నది.

రైతులకు విస్తరణ కార్యక్రమముల ద్వారా పరిశోధన ఫలితములు అందించుట:

ప్రతి సంవత్సరం దూరదర్శన్, రేడియో, రైతు శిక్షణ శిబిరాలు మరియు వార్తా పత్రికలు ద్వారా నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించబడుచున్నది.

సేవలు:

కొబ్బరి మొక్కలు, బదనికలు మరియు వరి విత్తనములు ఉత్పత్తి, సరఫరా: గత 3 దశాబ్దాల కాలం నుండి కొబ్బరి రైతులకు మేలు రకపు కొబ్బరి మొక్కలను సాలీనా సరఫరా చేయడం జరిగినది. మేలురకపు వరి విత్తనాలను కూడా ఉత్పత్తి చేసి రైతులకు అందించడం జరుగుతుంది. దాదాపు 370 మిలియన్ల నల్లముట్టె పురుగు యొక్క బదనికలు (గత నాలుగు దశాబ్దములో) రైతులకు ఉచితముగా సరఫరా చేయబడినవి.

1996 పెనుతుఫాను - అందించబడిన సేవలు:

కొబ్బరి ఉత్పత్తికి రాష్ట్రానికే నిలయమైన గోదావరి డెల్టా తదితర ప్రాంతాలు 1996లో సంభవించిన పెనుతుఫాను తాకిడికి గురై ఆ ప్రాంతాల్లో కొబ్బరి తోటలు నేలమట్టమయ్యాయి. కొబ్బరి రైతులు విపరీతమైన ఆర్థిక నష్టానికి గురయ్యారు. ఈ సందర్భంలో కొబ్బరి తోటలు కోలుకోవడానికి తగిన సలహాలు, సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన స్థానపు శాస్త్రవేత్తలు కొబ్బరి రైతులకందించారు. ఎరువులు వాడకం, పోషణ, అంతర పంటల సేద్యం, సస్యరక్షణ చర్యలు వెనువెంటనే చేపట్టాలని రైతులకు తెలియచెప్పారు. శ్రీకాకుళం మరియు ఇతర జిల్లాలో తుఫాను

సమయములో రైతుల తోటలు సందర్శించి, తగు సత్వర చర్యలు సూచించిరి. శాస్త్రజ్ఞులచే రైతు కమతాల సందర్శన - పరిశోధన స్థానపు శాస్త్రవేత్తలు రైతుల కమతములను, తోటలను సందర్శించి వారికి తగిన సాంకేతిక సలహాలను ఇవ్వడం జరుగుతోంది. రైతాంగ సమస్యలను తెలుసుకుని, అవి పరిశోధన అంశాల్లో పొందుపరచబడుచున్నవి.

జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు శిక్షణ :

గత 10 సంవత్సరాలుగా ట్రెయినింగ్ మరియు విజిట్ కార్యక్రమములద్వారా, నెలకొక పర్యాయము జిల్లా వ్యవసాయశాఖ, అనుబంధ శాఖల అధికారులకు ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానముపై శిక్షణ కార్యక్రమములు పరిశోధన స్థానమందు నిర్వహించబడుతున్నవి. వ్యవసాయ అధికారులు పంటపై గుర్తించిన సమస్యలను పరిశోధన అంశములుగా తీసుకొనబడుచున్నవి.

వ్యవసాయ శాస్త్ర విద్యార్థులకు శిక్షణ :

(రావే ప్రోగ్రామ్) పరిశోధన స్థానపు శాస్త్రవేత్తల పర్యవేక్షణలో, వ్యవసాయ శాస్త్ర కళాశాల విద్యార్థులకు, గ్రామములో పలు పంటల శాస్త్ర విజ్ఞానముపై అవగాహన కల్గించబడుచున్నది.

వ్యవసాయ శాస్త్ర తరగతులు - విద్యాబోధన: పరిశోధన స్థానపు శాస్త్రవేత్తలు, హార్టికల్చర్ పోలిటెక్నిక్ విద్యార్థులు విద్యాబోధన చేయుచున్నారు. ఇదియే కాకుండా యూనివర్శిటీ పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులలో కూడా శాస్త్రవేత్తలు పాల్గొనుచున్నారు.

జరుగుతున్న పరిశోధన:

1. సేంద్రీయ ఎరువుల ప్రభావము, కొత్త రకముల అంతర పంటలు, ఫర్టిగేషన్ పద్ధతులు మరియు కొబ్బరి ఉత్పత్తులపై పరిశోధన.
2. జీవ నియంత్రణ పద్ధతుల ద్వారా చీడ పీడలు - తెగుళ్ల నివారణపై పరిశోధన.
3. వృక్ష సంబంధమగు మందులు వాడకము మరియు వాతావరణ కాలుష్యము లేని సమగ్ర యాజమాన్యము ద్వారా ఇరియోఫిడ్ నల్లి, ఎర్రముక్కు పురుగుల నివారణకై పరిశోధన.

భవిష్యత్తులో పరిశోధన ప్రాధాన్యతలు:

- కొబ్బరిలో సూక్ష్మ పోషకముల పాత్ర, ఎరువులలో వాటి ఆవశ్యకత.
- కొబ్బరి తోటల మట్టి నమూనాలు, ఆకు విశ్లేషణ ఆధారంగా ఎరువుల నియంత్రణ, యాజమాన్యం.
- కొబ్బరి ప్రత్యుత్పత్తులు, వాటి విలువలను పెంచుట, వ్యర్థ పదార్థముల ఉపయోగములపై పరిశోధన మరియు కొబ్బరి నిల్వలో సమస్యలు.
- బదనికలను ఉత్పత్తి చేసే ప్రయోగశాల సామర్థ్యం పెంపొందించి, నల్లముట్టె పురుగుతో పాటు కొమ్ము పురుగు నివారణ కూడా బాక్యులో వైరస్, మెటారైజియమ్ వంటి జీవ నిరోధకములనకు సరఫరా చేయుట.
- కొబ్బరిని ఆశించు చీడ - పీడలను, తెగుళ్లను జీవ నియంత్రణ పద్ధతుల ద్వారా నివారణ.

కొబ్బరి సాగులో ఉత్పాదకత పెంచుటకు మేలైన యాజమాన్యం మరియు ప్రస్తుత మౌల్యవర్ధన మార్గాలు

డా. వి.రాజగోపాల్, డైరెక్టర్ (రిటైర్డ్)

మరియు

వి.టి.రాయుడు, సీనియర్ సైంటిస్ట్

సెంట్రల్ ప్లాంటేషన్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, కాసరగాడ్, కేరళ

కొబ్బరి సాగు - గణాంక స్థితులు

- ప్రపంచంలో కొబ్బరి చాలా దేశాలలో సాగు చేయబడుచున్నది.
- ఆసియా ఖండంలో పదమూడు దేశాలలో కొబ్బరి ప్రముఖముగా సాగులో ఉన్నది.
- మొత్తం కొబ్బరి సాగు విస్తీర్ణం మరియు ఉత్పత్తిలో 88% విస్తీర్ణం మరియు 87% ఉత్పత్తి ఆ పదమూడు దేశాలనుండి వస్తుంది.
- ఈ 13 దేశాలలో ఇండోనేషియా, ఇండియా, ఫిలిప్పైన్స్ మరియు శ్రీలంక దేశాలు కొబ్బరి సాగులో అగ్రస్థానంలో ఉండి, 77% ఉత్పత్తిని ఆక్రమించింది.

ఆంధ్ర ప్రదేశ్ - గణాంకాలు

- సుమారు ఒక లక్ష హెక్టార్లలో కొబ్బరి సాగు చేయబడుచున్నది.
- హెక్టారుకు సరాసరి నికర కాయల ఉత్పత్తి 11,501 కాయలు. ఇది జాతీయ సరాసరితో పోలిస్తే సుమారుగా రెండింతలు
- ఆంధ్ర మరియు తమిళనాడు రాష్ట్రాలలో ఆ సరాసరి ఉత్పత్తిని 25,000 - 30,000 కాయల వరకు పెంచుటకు అనుకూలమైన వాతావరణ మరియు భూపరిస్థితులు కలవు.

WTO నుంచి ఉద్భవించే ఆవశ్యకాలు

- తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఉత్పత్తిని పెంచుట
- తక్కువ ఖర్చుతో కూడిన వ్యవసాయ సాంకేతిక పరిస్థితులను అవలంబించుట

ఉదాహరణకు

- వ్యర్థ పదార్థాలతో సేంద్రీయ ఎరువును తయారుచేసి ఉపయోగించుట
- పరాన్న జీవులు, పరాన్న భుక్కులను వృద్ధిచేయుట
- ఉన్న భూమిని సమర్థవంతముగా సద్వినియోగం చేసుకొనుట
- పంటల ఉత్పత్తుల ఆహార విలువలు, వివిధ రకాలుగా ఉపయోగించుట
- భూమి తీరు, వాతావరణం, నీటి అవసరాలు మొదలైన వాటిని బట్టి పంటను ఎంపిక చేయుట

ఉత్పాదకతను పెంచుటకు సాంకేతిక పరిజ్ఞానం

- అనుకూల వాతావరణం మరియు నేలలు
- అనువైన రకాల ఎంపిక : వంగడాలు మరియు సంకర జాతి రకాలు
- పంట పోషక మరియు రసాయన పద్ధతుల యాజమాన్యం

- సమగ్ర వ్యవసాయ పద్ధతులు
- సమగ్ర సస్య సంరక్షణ విధానాలు
- పంటకోత తదనంతరపు పరిజ్ఞానం
- మొత్తం ఆదాయంలో కొబ్బరి నుంచి వచ్చు రాబడి కేవలం 16%, అంతర పంటలతో వచ్చు ఆదాయం 29%. కాబట్టి సన్న చిన్నకారు రైతులకు నికర ఆదాయం పెరగాలంటే, సరైన సమగ్ర వ్యవసాయంతో కూడిన ప్రణాళికను రూపొందించుట ఎంతో అవసరం.

సేంద్రీయ వ్యవసాయం - ఉపయోగాలు

- అంతర దేశ వ్యాపారంలో రసాయన కలుషితమైన ఉత్పత్తులు రోజు రోజుకు పెరుగుచున్నవి. ఈ పరిస్థితులలో నాణ్యమైన కొబ్బరి ఉత్పత్తులకు అవకాశం ఇచ్చి, మంచి రాబడులు పొందవచ్చు. ఇప్పటికే చాలా మంది రైతులు సేంద్రీయ పద్ధతులతో కొబ్బరి సాగును చేసి అధిక రాబడిని పొందుచున్నారు. కాబట్టి, సన్న, చిన్నకారు రైతులు సేంద్రీయ విధానంలో కొబ్బరి ఉత్పత్తులను పెంచినట్లయితే అధిక లాభాలను పొందగలరు.
- సేంద్రీయ ఎరువులు నేల భౌతిక గుణాలను మరియు భూమిలోని సూక్ష్మజీవులను వృద్ధి చేస్తాయి.
- సేంద్రీయ విధానంలో, నీటి యాజమాన్యం సులువుగా ఉంటుంది మరియు చెట్లను బెట్టబారిన పడకుండా కాపాడతాయి.
- కొబ్బరి తోటలో లభ్యమయ్యే వ్యర్థ పదార్థాలను సేంద్రీయ ఎరువులుగా మార్చినట్లయితే, తోటకు అవసరం అయిన నత్రజనిని మరియు అవసరం అయిన దానికి సగం భాగం పొటాషియంను అందించగలదు.

కొబ్బరి ఉత్పత్తుల ఆహార విలువలు - వివిధ రకాలుగా ఉపయోగించుట

- ప్రపంచ దేశాలలో కొబ్బరితో తయారైన ఉప ఉత్పత్తులకు మంచి గిరాకీ ఉన్నది. ఫిలిప్పైన్స్ దేశం నలభైకి పైగా ఉప ఉత్పత్తులను తయారు చేసి వేరే దేశాలకు పంపిణీ చేయుచున్నది. ఈ ఉప ఉత్పత్తులలో కోకో కెమికల్స్, కొబ్బరి పాలు ఉత్పన్నాలు, కొబ్బరి నీరు ఆధారంగా ఉత్పన్నాలు, కొబ్బరి టెంక మరియు కొబ్బరి పీచుతో ఉత్పన్నాలు ప్రధానమైనవి.
- శ్రీలంక దేశం కొబ్బరి మరియు కొబ్బరి పీచుతో ఉత్పన్నాలు, కొబ్బరి కల్లు ప్రధానంగా ఉత్పత్తి చేయుచున్నది.
- డోమినికన్ రిపబ్లిక్ దేశం లేత కొబ్బరి నీరును ప్రధానంగా ఉత్పత్తి చేయుచున్నది.
- సమోమ దేశం కొబ్బరి పాలుతో చేసిన పదార్థాలను ఉత్పత్తి చేయుచున్నది.
- ఫిజి దేశం కొబ్బరి జున్నును తయాచుచేయుచున్నది.
- ఇండోనేషియా మరియు థాయిలాండ్ దేశాలు కొబ్బరి చక్కెరను ప్రధానంగా ఉత్పత్తి చేసున్నారు.
- ఇండియా, వియాత్నాం, థాయిలాండ్, ఇండోనేషియా, శ్రీలంక మరియు ఫిలిప్పైన్స్ కొబ్బరి చెట్టు ఆధారంతో చేతితో తయారు చేసిన అలంకార వస్తువులు ముందంజలో ఉన్నాయి.

కుటీర పరిశ్రమలకు అనువైన ఉత్పత్తులు

- నాటాడికో
- వినిగర్

- పచ్చి కొబ్బరితో చేసిన పదార్థాలు
- కొబ్బరి చిప్స్
- లేత కొబ్బరి కురిడీ
- కొబ్బరి జున్ను
- కొబ్బరి పాలతో చేసిన బేకరీ పదార్థాలు
- కొబ్బరితో చేసిన బేకరీ పదార్థాలు
- కొబ్బరి నీళ్ళతో చేసిన పానీయాలు
- లేత కొబ్బరి నీళ్లు, లేత కొబ్బరి కురిడీ మరియు కొబ్బరి చిప్స్ రూపంలో ఉత్పత్తులను చేసినట్లయితే హెక్టారుకు రెండు నుండి నాలుగు రెట్లు ఆదాయమును పొందవచ్చు. (రూ. 11,000 - 20,000 నుండి రూ. 43,000 - 52,000).

నికర ఆదాయానికి ప్రణాళికలు

- ప్రస్తుతం సి.పి.సి.ఆర్.ఐ. కొబ్బరి జున్ను వనరుల జాతీయ మరియు అంతర్జాతీయ భాండాగారంగా వ్యవహరించుచున్నది. కాబట్టి, వీటిని ఉపయోగించి, అధిక దిగుబడులను ఇచ్చే వంగడాలను మరియు సంకర జాతి రకాలను తయాచు చేయుట.
- అందుబాటులో ఉన్న అనేక మేలైన సాంకేతిక యాజమాన్య పద్ధతులను ప్రతి రైతు ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులు అవలంభించినట్లయితే, కొబ్బరితో అనుహ్యామైన అధిక దిగుబడులను సాదించవచ్చు.
- కొబ్బరి తోటలోని వ్యర్థ పదార్థాలను ఉపయోగించి, సేంద్రీయ విధానాలను ప్రోత్సహించినట్లయితే, రసాయన ఎరువుల వాడకాలను తగ్గించడమే కాకుండా అధిక మరియు నాణ్యామైన ఉత్పత్తులను పొందవచ్చు.
- కొబ్బరి తోటలలో అంతర పంటలు, మిశ్రమ పంటలు మరియు సమగ్ర వ్యవసాయ విధానాలను అనుసరించినట్లయితే, సుస్థిరమైన ఆదాయమును పొందవచ్చు.
- సన్న, చిన్నకారు రైతులకు ఆదాయం పెరగాలంటే, కొబ్బరి చెట్ల ఆధారంగా తయారుచేసే అలంకరణ వస్తువులు మరియు కొబ్బరితో తయారు చేసిన వివిధ ఆహార పదార్థాలపైన శ్రద్ధ చూసి, కుటీర పరిశ్రమలను పెంపొందిచుట.
- ప్రస్తుతం చౌగాట్ ఆరంజ్ డ్వార్ఫ్ (సి.ఒ.డి) మరియు గంగా బోండాం రకాలు పానీయాలుగా వాడడానికి అనువైనవి. కాబట్టి, చల్లని పానీయాలకు బదులుగా ఈ కొబ్బరి నీళ్లను పానీయాలుగా పెంపొందించుట.
- కొబ్బరి చక్కెరను మరియు తియ్యని కొబ్బరి కల్లును ఆరోగ్యవంతమైన పదార్థాలుగా ధృవీకరించిరి. కాబట్టి వీటిని ప్రోత్సహించుట.
- కొబ్బరి నూనె ఆరోగ్యానికి మంచిదని ధృవీకరించిరి. కాబట్టి కొబ్బరి నూనెను వంటనూనేగా ప్రోత్సహించిరి.
- పూర్తిగా కొబ్బరి తోటపైనే ఆధారపడకుండా, రైతులు సమగ్ర వ్యవసాయాన్ని చేపట్టితే కుటుంబంటో అందరికీ ఎల్లకాలం పని ఉంటుంది, నమ్మకమైన నికరాదాయం పొందగలుగుతారు.
- నిరాశ, నిస్పృహాలను, వదలి, ఆశాభావం, పట్టుదల, నేర్పరితనంతో పైన చెప్పిన ప్రణాళికలను పాటించి, కొబ్బరి సాగును చేపట్టితే క్లిష్ట పరిస్థితులలో కూడా వ్యవసాయం, అనుబంధ ఉత్పత్తుల ద్వారా రైతాంగం అధిక నికరాదాయాన్ని పొందుతూ సుఖప్రద జీవితాన్ని కొనసాగించగలుగుతారు.

శ్రీ. ఆర్. సుందర రామ రాజు

పాలక వర్గ సభ్యులు, కొబ్బరి అభివృద్ధి బోర్డు
ఇటుకల గుంట, పశ్చిమ గోదావరి జిల్లా

సభాధ్యక్షులు, వేదికనలంకరించిన పెద్దలు, గౌరవ ప్రతినిధులు, కొబ్బరి రైతు సోదరులు, కొబ్బరి కార్మికులు, శాస్త్రవేత్తలు, కొబ్బరి పారిశ్రామికులు, వ్యాపారులు, ఎగుమతిదారులు, పత్రికా మరియు ఇతర మీడియా ప్రతినిధులు, సోదరి, సోదరులారా!

మీ అందరికి వినమ్రుడనై, నా నమస్కారాలు తెలియజేసుకుంటూ, నాకు తెలిసిన కొబ్బరి విషయాలను, మీముందు ఉంచటం కోసం ప్రయత్నిస్తాను.

ముఖ్యముగా ఈ అంబాజీపేట కొబ్బరి పరిశోధన కేంద్రం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల సందర్భముగా మనం అందరం నేడిక్కడ సమావేశమయ్యాము. ఈ సెప్టెంబరు 2 నుండి 7 వ తేదీ వరకు పెద్ద ఎత్తున సభలను, సమావేశాలను నిర్వహించి కొబ్బరి ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని హార్టికల్చరల్ యూనివర్సిటీ వారు సంకల్పించటం దానికి కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు వారు పూర్తిగా సహరించడం, నాకెంతో సంతోషంగా ఉంది.

ముఖ్యముగా ఈ కొబ్బరి పరిశోధనాస్థానం 1955 లో ఏర్పాటు చేయబడింది. ప్రారంభమునుండి అనేక మంది ప్రముఖ శాస్త్రవేత్తలు, ఇక్కడ పనిచేశారు. అత్యంత నైపుణ్యంగల, కార్మికులెందరో ఇక్కడ ఉండేవారు. నేను కూడా ఈ గ్రామంలో, హైస్కూల్‌లో చదువుకునేవాడిని. చిన్నప్పటినుండి ఈ కోనసీమ ప్రభావం నాపై బాగా పడింది. నేను ఈ జిల్లా నుండి పక్కజిల్లా అయిన పశ్చిమగోదావరి జిల్లాలో నివశించినా, అక్కడ కూడా కొబ్బరి తోటను పెంచి, ఇంచుమించు కోనసీమ వాతావరణంలోనే నివశిస్తూ, సంతృప్తి చెందుతున్నాను.

ఇక్కడ మీ మధ్య తిరిగిన, పెరిగిన, ఒక సామాన్య రైతు బిడ్డనైన నేను, ఈనాడు జాతీయ స్థాయి కొబ్బరి ఉత్తమ రైతుగా ఎంపిక కాబడటానికి కోకోనట్ బోర్డు మెంబరు కావటానికి, ప్లాంటేషన్ క్రాప్స్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ రీసెర్చి అడ్వైజర్ కమిటీ సభ్యునిగా, శాస్త్రవేత్తల స్థానంలో ఒక రైతుగా ఎంపిక కాబడటానికి, నేషనల్ కోకోనట్ గ్రోవర్సు ఫెడరేషన్ అధ్యక్షస్థాయికి ఎదగటానికి, ఈ రోజున ఏషియన్ అండ్ పసిఫిక్ కోకోనట్ కమ్యూనిటీ, సమావేశాలలో, అబ్జర్వర్ హోదాలో మనదేశ కొబ్బరి రైతుల కష్టసుఖాలు, మనోభావాలు, అంతర్జాతీయ సమాజానికి వివరించే అవకాశం లభించినా, అది కేవలం ఈ అంబాజీపేట రీసెర్చి స్టేషన్ శాస్త్రవేత్తల ద్వారా లభించిన ప్రోత్సాహము, విజ్ఞానమే, ప్రధాన కారణంగా, నేను ఎల్లపుడూ భావిస్తూ ఉంటాను.

కోకోనట్ అభివృద్ధి బోర్డువారు, కొచ్చిన్‌లో కొబ్బరి పంట మీద జాతీయస్థాయిలో, శాస్త్రియ అవగాహన గురించి క్విజ్ కార్యక్రమం జరిగినపుడు, మిత్రులు, ఈ కోనసీమ రైతుసోదరులు ప్రధమ స్థానంలో నిలబడటానికి కూడా ఈ పరిశోధనా స్థానములోని శాస్త్రవేత్తలు, వీరిని ప్రభావితులను చేశారనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదని, నేను భావిస్తూ ఉన్నాను.

కొబ్బరి ముఖ్యముగా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా, కరేబియా దీవులతో పాటు పసిఫిక్ దేశాలలో గల తేమ, నీరు, లభించే ఉష్ణ మండల ప్రాంతాలలో గల సుమారు 93 దేశాలలో 11.8 మిలియన్ హెక్టార్లలో పండించబడుతోంది.

ప్రపంచంలో కొబ్బరి పండించే ప్రాంతంలో సుమారు 88% మరియు ఉత్పత్తిలో 82% ఆసియా, మరియు పశిఫిక్ దేశాలలోనే ఉంది. ఇండోనేషియా, ఫిలిఫ్ఫైన్స్ దేశాలు కొబ్బరి ఏరియాలో, ప్రపంచంలో ముందున్నాయి. మన దేశం ఏరియాలో మూడవ స్థానంలో ఉంది. కాని యావరేజ్ కాయల దిగుబడిలో ప్రపంచములోనే ప్రధమస్థానంలో ఉంది. మనదేశంలో ఇంచుమించు ఉత్పత్తి సామర్ధ్యములో ఆంధ్రప్రదేశ్‌ది అగ్రస్థానం. ఈ రికార్డును సాధించిన, ఆంధ్ర రైతు సోదరులను, వారికి శాస్త్రీయ అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలను, మన వ్యవసాయ కార్మికులను, ఈ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల సందర్భముగా నేను వారందరిని అభినందిస్తున్నాను.

ఈ.సి.టి. × జి.బి.డి. హైబ్రేడు తయారు చేసి గోదావరి గంగగా నామకరణం చేసి రైతులకు అందచేసిన ఘనత ఈ రీసెర్చి స్టేషన్ శాస్త్రవేత్తలకే దక్కుతుంది.

ముఖ్యముగా ఈ రోజు వరల్డ్ కోకోనట్ డే, ప్రపంచములో ముఖ్యంగా కొబ్బరి పండించే దేశాలు, ఈ రోజు పండుగ రోజుగా భావిస్తాయి.

కొబ్బరి పంట, చిరకాలంగా సమస్యల పంటగానే ఉంది. కొబ్బరి మొత్తం ఉత్పత్తిలో 96 శాతం సన్న మరియు చిన్న కారు రైతుల కమతాల నుండి జరుగుతోంది. వారు తమ సమస్యలను స్వయంగా పరిష్కరించుకొనే సామర్థ్యం కలిగిన వారు కారు. అందుచేత వీరంతా ఆ దేశాలలో ప్రభుత్వాలను ఆశ్రయించారు. దానికి స్పందించిన వివిధ దేశాల పాలకులు, తమంతట తాము ఆ సమస్యలను పరిష్కరించలేమని భావించి, ఆ పరిస్థితులను అధిగమించడానికి, కొంత సమిష్టి కృషి అవసరమని భావించారు. ముఖ్యమైన కొబ్బరి పండించే దేశాల ప్రతినిధులు యు.ఎన్.ఒ. ఆధ్వర్యంలో, సమావేశమై సమస్యలను చర్చించి, ఒక ప్రత్యేక అంతర్జాతీయ వేదిక ఏర్పాటు వైపు మొగ్గు చూపారు. దాని ఫలితంగా కొబ్బరి పండించే 14 దేశాలు కలసి 1969 జూన్ 30 వ తేదీన ఆసియా మరియు పసిఫిక్ కోకోనట్ కమ్యూనిటీ ఏర్పాటు చేసుకున్నారు. ఈ సంస్థ కేంద్ర కార్యాలయం ఇండోనేషియా రాజధాని అయిన జకార్తాలో ఉంది. ఈ సంస్థ తమ తొలి సమావేశాన్ని 1969 సెప్టెంబరు 2 నుండి 8 వరకు శ్రీలంక రాజధాని కొలంబోలో నిర్వహించారు. కొబ్బరి పంటకు సంబంధించి వివిధ దేశాలు ఎదుర్కొనుటువంటి క్లిష్ట సమస్యలను ఒక అంతర్జాతీయ వేదిక మీద అంతర్జాతీయ సమాజం సమిష్టిగా ఆలోచించిన మొదటి రోజు సెప్టెంబరు 2.

1998 నవంబరులో వియత్నాంలోని, హోచిమిన్ సిటీలో 35వ ఎ.పి.సి.సి. సెషన్ జరిగింది. ఆ సమావేశంలో సెప్టెంబరు 2 వ తేదీన ప్రపంచ కొబ్బరి దినోత్సవంగా ప్రకటించారు. 1999 నుండి వరల్డ్ కోకోనట్ డే ను కొబ్బరి పండించే దేశాలు పండుగగా నిర్వహించుకుంటున్నారు. నేడు మనం కూడా 10వ ప్రపంచ కొబ్బరి దినోత్సవం నేడిక్కడ వైభవంగా జరుపుకుంటున్నాము. కొబ్బరి గురించి సమగ్ర సమాచారం తెలియజేయుచూ కొబ్బరిలో వివిధ ఉత్పత్తుల యొక్క ఉపయోగాలను తెలియజేస్తూ, కొబ్బరి ఉత్పత్తి దారులను, వినియోగదారులను, పారిశ్రామికులను, ఎగుమతిదారులను ప్రోత్సహించడం కోసం, ఈ రోజును అంతర్జాతీయ సమాజం ప్రత్యేకంగా కేటాయించింది.

కొబ్బరి దీర్ఘకాలిక పంట. దీని పైన ఎటువంటి రీసెర్చి చేపట్టిన ఎక్కువ సమయం పట్టును, అంతేకాకుండా అనేక సందర్భాలలో ఫలితాలు వెలువడకుండానే, తమ కార్యక్రమాలను నిలుపు చేసిన సందర్భములు, ఆగిపోయిన సందర్భాలు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితులు, గమనించిన కొన్ని అంతర్జాతీయ సంస్థలు, తమ వంతు సహాయం ఈ పంటపై జరుగుచున్న పరిశోధనలకు అందచేయుట, తామే పరిశోధనలు చేసి ఫలితాలను సంబంధిత దేశాలకు అందించడం చేస్తున్నాయి. అందులో ముఖ్యమైనది, ఇంటర్నేషనల్ కోకోనట్ జెనిటెక్ రీసోర్సెస్ నెట్‌వర్క్. ఇందులో సుమారు 30 కొబ్బరి పండించే వివిధ దేశాలు ఆసియా, ఆఫ్రికా, అమెరికా, మరియు ఫసిపిక్ దేశాలు సభ్యత్వం కలిగిఉన్నాయి. ఈ సంస్థ సభ్యదేశాలనుండి, మరియు సంపన్న దేశాలనుండి డొనేషన్స్ ద్వారా సహకారాన్ని పొంది రిసెర్చిమీద ఖర్చుపెట్టి, మంచి ఫలితాలను సాధిస్తున్నది. అంతేకాకుండా భూమండలం ఉపరితలం మీద, కార్బన్ డై ఆక్సైడ్ నానాటికి పెరుగుతుంది. దానిని ఆక్సిజన్‌గా మార్చుచేసే సజీవ యంత్రాలైన చెట్లు, నానాటికి అంతరించిపోతున్నాయి. దీనివల్ల భూమండలం ఉపరితలం వేడెక్కి ఉత్తర ధృవప్రాంతంలోనే, మంచు పర్వతాలు కరిగి, ఆనీరు సముద్రాన్ని చేరడం వల్ల గత 100 సం.రాలుగా 60 సెం.మీ. సముద్ర నీటిమట్టం పెరిగి సముద్ర తీర ప్రాంతాలలో పల్లపు ప్రాంతాలు జలమయం అయినవి. ఈ స్థితి ఇలాగే కొనసాగితే, వచ్చే నూరు సంవత్సరాలలో 1.7 మీ. సముద్ర నీటి మట్టం పెరిగే అవకాశం, ప్రపంచంలోని కొన్ని దేశాలు నీటిలో కలిసిపోయే ప్రమాదంపొంచి ఉందని కోజెంట్ తమ వంతు జాగ్రత్తలు తీసుకుంటున్నది. సముద్ర నీటి మట్టం పెరిగినపుడు తీర ప్రాంతాలను చేరివున్న కొబ్బరికే, హెచ్చుగా నష్టం సంభవిస్తున్నది, కాబట్టి ప్రపంచంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న కొబ్బరి జాతులను సేకరించి భద్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టింది. ఇండియా అండమాన్స్‌లో 129 రకాలను భద్రపరిచింది. మొత్తం 12 దేశాలలో భద్రపరిచిన రకాలు 665. వీటిని జాగ్రత్తగా పరిశీలుస్తూ, వాటిని అభివృద్ధి చేస్తూ, వాటిని ముందు తరాల అవసరాల కోసం భద్రపరిచారు.

కొబ్బరి పరిశ్రమకు, యూరోపియన్ యూనియన్ సపోర్టు కూడా కొంతవరకు లభించింది. యూరప్ దేశాలు, కొబ్బరి పండించే దేశాలు వివిధ రకాల తెగుళ్ళు, టిష్యూకల్చర్ కోసం చేసే పరిశోధనల కోసం అభివృద్ధి చెందుతున్న దేశాలకు సహకరించారు. వీరంతా బ్యూరో ఫర్ ది డవలప్‌మెంట్ ఆఫ్ రీసెర్చ్ ఆన్ ట్రోపికల్ పెరినీయల్ ఆయిల్ క్రాప్స్ అంటే కొబ్బరి ఆయిల్ ఫామ్ మీద జరిగే రీసెర్చ్‌కి వీరెంతగానో సహాయపడ్డారు. ఈ సంస్థను బ్యూరోట్రోప్‌గా పిలుస్తారు.

ఎఫ్.ఏ.ఒ. అంటే ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్. ఇది యునైటెడ్ నేషన్స్‌కు సంబంధించిన సంస్థ. తమ సభ్య దేశాలైన 166 దేశాల, వివిధ వ్యవసాయ ఉత్పత్తులకు, సమస్యలకు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను సహకరిస్తుంటుంది. ముఖ్యముగా కొబ్బరి పండించే దేశాల శాస్త్రవేత్తలను సమావేశపరిచి, సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సహకరించడం. శాస్త్రవేత్తలకు ఉపకరించే అనేక పుస్తకాలను ప్రముఖుల చేత వ్రాయించి, ప్రపంచ ప్రజానీకానికి అందుబాటులోనికి తీసుకొచ్చిన ప్రముఖ సంస్థ. కొబ్బరి పంట విషయంలో 1961 నుండి 1979 వరకు ఈ సంస్థ ప్రముఖ పాత్ర వహించింది. కొబ్బరి రైతులకు అంతర్జాతీయ సమాజం, సంస్థల మద్దతు ఉన్న విషయాలను మీకు ఈ సభ ద్వారా తెలియజేయుచున్నాను. మన దేశంలో కొబ్బరి పై పరిశోధనలను వ్యవసాయ విశ్వవిద్యాలయాల ఆధ్వర్యంలోను, కేంద్ర స్థాయిలో సెంట్రల్ ప్లాన్టేషన్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, కాసరగాడ్‌లోను జరుగుతుంటాయి. అభివృద్ధి పర్యవేక్షణకు కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు, కాయిర్ అభివృద్ధిని పర్యవేక్షణ జాతీయస్థాయిలో కాయిర్ బోర్డు ఉన్నాయి. కాయర్ బోర్డుకు స్వంతంగా రీసెర్చి విభాగం ఉన్నది.

కొబ్బరి పరిశ్రమలలో వివిధ దశలు ఉన్నాయి. మొదటిది ఉత్పత్తి దశ. ఆ దశలో కొబ్బరి రైతే రాజు. ఉత్పత్తి కార్యక్రమానికి నాయకుడు. రెండవ దశ. చెట్టు నుండి కాయను దింపు దశ. దీనికి దింపు కార్మికుడే నాయకుడు. మూడవ దశ ఒలుపు దశ. ఈ దశలో ఒలుపు కార్మికుడే నాయకుడు. తరువాత కాయ నాణ్యత దశ. ఈ దశలో అక్కడ నాడిగాడే నాయకుడు. కొబ్బరి కాయను కదిలించే వెలువడే నీటి శబ్దాన్ని అనుసరించి ఆ కాయ మంచిదా, పాడయినదా చెప్పే నేర్పరి. తరువాత ప్రొడక్ట్ డైవరిఫికేన్ దశ. కొబ్బరి కాయలను పీచును వేరుచేసిన తరువాత చిప్ప నుండి కొబ్బరిని వేరుచేయుటు, తరువాత దానిని ఆయిల్‌గా మార్చి, దాని ఆధారిత పరిశ్రమలు, తరువాత వర్తకులు, ఎగుమతిదారులు.

ముఖ్యముగా శాస్త్రవేత్తలు మరియు కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు వారు వివిధ దశలలో ఉత్పన్నమయ్యే సమస్యలను అధ్యయనం చేసి ఇటువంటి సభలు, సమావేశాల ద్వారా కొబ్బరి సంభందిత వ్యక్తులు ఎదుర్కోంటున్నటువంటి సమస్యలకు పరిష్కారాన్ని వీలుగా సూచనలు చేస్తూ ఉండాలి. అది వారి బాధ్యత.

మన దేశంలో కొబ్బరి పంట రెండు కేంద్ర మంత్రివర్గాల కింద పనివిభజన చేయబడింది.

కొబ్బరి కాయపై డొక్క పీచు, మంత్రిత్వ శాఖ క్రిందకు వస్తుంది.

పీచు ఎగుమతుల ద్వారా మన దేశంలో సుమారు 350 కోట్లు విదేశీ మారక ద్రవ్యం లభిస్తుంది. మనర రాష్ట్ర పీచు పరిశ్రమ కేరళ మాదిరిగా త్వరలోనే ఎదుగుతుందనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు. కాయిర్ సంబంధించి జాతీయ స్థాయిలో కాయిర్ బోర్డు ఉంది. సుమారు 5 - 6 చురుకైన సభ్యులు ఆంధ్రప్రదేశ్ నుండి కాయిర్ బోర్డుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఇరియోఫిడ్ నల్లి సోకిన విషయం మీకు తెలుసు. ఈ మైటు వల్ల జరిగే నష్టం లోపలి కాయ కంటే, పైనున్న డొక్క పీచుకే ఎక్కువ నష్టం వాటిల్లుతుంది. మన దేశములోని పీచు నాణ్యత లోపిస్తే, ప్రపంచ డిమాండును, ఇతర దేశాలు ఆక్రమించుకొని, మనలను అధిగమించే ప్రమాదముంది.

కొబ్బరిలో డొక్క పీచును తీసిన తరువాత, చిప్ప, గుంజు, నీళ్ళు కల్గిన మిగిలిన కాయకు సంబంధించి వ్యవసాయ మంత్రిత్వ శాఖ క్రింద కార్యకాలపాలు జరుగుతూఉంటాయి. వీటిని విషయాలను చూడటానికి కోకోనట్ డెవలప్‌మెంటు కూడా ఉన్నది. మన రాష్ట్రమునుండి నేను మరియు మన రాష్ట్ర హార్టికల్చరల్ కమీషనరు మధుసుధనరావుగారు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మన రాష్ట్రంలో యువ పారిశ్రామికులు ఎవరు ముందుకు వచ్చినా వారికి మా ఊరి అండదండలు ఉంటాయని మీకు హామీ

ఇస్తున్నాను. కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు వద్ద ఎన్నో ప్రాజెక్టులు ఉన్నాయి. వారితో మీరు వివరాలకోసం సంప్రదించవచ్చు.

కొబ్బరినుండి సుమారు 100 ప్రొడెక్ట్స్ తయారుకాబడిన 50 ప్రొడెక్టలు అంతర్జాతీయంగా విరివగా ఎగుమతులు, దిగుమతులు జరుగుచున్నాయి. మన ఎగ్జిబిషన్‌లో చూసి ఉంటారు. ఈనెలతో మనం చీపుర్లు చేసే దశలో ఉంటే అక్కడ వాటితో ప్లవర్‌వాజెస్ తయారుచేస్తున్నారు. మన వాళ్లు ఒక్కమారు చూస్తే, కొద్దిపాటి ట్రైనింగ్‌తో ఎగుమతి స్థాయి వస్తువులు చేయగలరు.

కొబ్బరి పువ్వు - అది ఒక బ్యూటిఫుల్ కట్ ప్లవర్‌గా మార్కెట్ చేయబడుతుంది. నేనొకమారు నా స్నేహితుని కుమార్తె వివాహానికి పంత్‌నగర్‌కు కొబ్బరి పువ్వును ఇచ్చాను. పెళ్లికి వచ్చినవారందరినీ ఆ పువ్వు ఎంతగానో ఆకర్షించింది.

కొబ్బరి 6 - 7 నెలలలో బొండాంగా మార్కెట్ చేయబడుతుంది. 9 - 10 నెలల వయసు కాయలను దైవకార్యానికి మరియు ఆహారంగా వినియోగిస్తున్నారు. 11 - 12 మాసాల వయసు కాయలను కొబ్బరి తీసి ఆయిల్‌గా మార్చడానికి వినియోగిస్తున్నారు. కురడీ కొబ్బరి నేనిక్కడ కురిడీని తయారుచేసే విధానం విదేశాలలో చూడలేదు. కొబ్బరికి సంబంధించి అనేక సమస్యలు అపరిష్కారంగా ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సంబవించినపుడు గానీ, ఇరియోఫిడ్ మైట్ సంబవించినపుడుగానీ శాసనసభలలో, పార్లమెంట్‌లో తగిన విధంగా స్పందించాలి. కొబ్బరి ఉద్యమంలో ఇంచుమించు అన్ని దశలలోను భద్రత లేని బడుగు జీవులే కనిపిస్తుంటారు. వీరు భద్రత విషమంలో ప్రభుత్వాలు మరింతగా స్పందించాలని ఈ సభాముఖంగా కోరుచున్నాను.

వ్యవసాయ కిట్టుబాటు ధర కాదు. లాభసాటి గా ఉండాలి.

కొబ్బరి రైతు, కాయలను పండించడంతో పాటు తన క్షేత్రములో నిరంతరం కార్బన్ డై ఆక్సైడ్‌ను ఆక్సిజన్‌గా మార్చగలుగుచున్నాడు. ప్రకృతి సమతుల్యానికి తమ వంతు కృషి చేస్తునాడు. ఒకవైపు పరిశ్రమ స్థాపించి వాతావరణాన్ని కలుషితం చేస్తూ పోతూ ఉన్నాటువంటి వారి విషయంలో తగిన చర్యలు తీసుకోవాలి కదా! నా ఉద్దేశ్యంలో కార్బను ఉత్పత్తి దారులపైన కార్బరు టాక్సు విధించి ఆ డబ్బు అన్యవిధాలుగా పోకుండా హార్టికల్చర్ అభివృద్ధికి తరలించి ప్రోత్సహిస్తే బాగుంటుందని భావిస్తుఉన్నాను.

-) (-

కొబ్బరి ఆధారిత ఉత్పత్తులు

డా. బి.శ్రీనివాసులు, డా. బి.గౌతమ్, డా. ఎ.సుజాత, ఎమ్. కల్పన, పి.విజయలక్ష్మి
ఉద్యాన పరిశోధనా స్థానం, ఆంధ్ర ప్రదేశ్ ఉద్యాన విశ్వవిద్యాలయం,
అంబాజీపేట, తూర్పు గోదావరి జిల్లా

కొబ్బరి మనకు భగవంతుడు ప్రసాదించిన అమృతభాండము. అందుకే కొబ్బరిని కల్పవృక్షమని పిలుస్తారు. కొబ్బరి చెట్టులోని ప్రతి భాగము మానవాళికి ఉపయోగకరము. ప్రపంచ దేశాలలో కొబ్బరితో తయారైన ఉప ఉత్పత్తులకు మంచి గిరాకి ఉన్నది. ఈ ఉప ఉత్పత్తులలో కోకో కెమికల్స్, కొబ్బరి పాలు ఉత్పన్నాలు, కొబ్బరి నీరు ఆధారంగా ఉత్పన్నాలు, కొబ్బరి టెంక మరియు కొబ్బరి పీచుతో ఉత్పన్నాలు ప్రధానమైనవి. కొబ్బరి చెట్టు ఆధారంతో చేతితో తయారుచేసిన అలంకార వస్తువులు ముందంజలో ఉన్నాయి.

మన దేశంలో కొబ్బరి పంట విస్తీర్ణంలో మన రాష్ట్రం నాల్గవ స్థానంలో, ఉత్పత్తిలో మూడవ స్థానంలోను, ఉత్పాదకతలో మొదటి స్థానంలో ఉంది. రాష్ట్రంలో సగానికి పైగా కొబ్బరి విస్తీర్ణం ఉభయగోదావరి జిల్లాలకి పరిమితమైనది. కొబ్బరి నుండి పలురకాల ఉత్పత్తులను తయారుచేసి, ఎన్నో గృహ పరిశ్రమలు స్థాపించడానికి మన రాష్ట్రంలో చాలా అవకాశాలు, వనరులు ఉన్నాయి. అయినా అనాదిగా మనం కొబ్బరిని ఎక్కువగా కేవలం కొబ్బరి నూనె తీయడానికి మరియు తినుబండారాలలో ఎండు కొబ్బరిని ఉపయోగిస్తున్నాము. కాయను వలచిన తరువాత కొబ్బరి పీచు, పొట్టు, పెంకు, డొక్క వంటి పదార్థములు వ్యర్థంగా మిగిలిపోతున్నాయి. ఈ పదార్థముల నుండి ఎన్నో విలువైన ఉత్పత్తులను తయారు చేయవచ్చును. ఇటీవల దేశ, విదేశీ మార్కెట్లలో కొబ్బరి నూనె ధరల మార్పుల వలన, మన దేశంలో కొబ్బరి కాయ ధర కూడా తగ్గుముఖం పట్టింది. కాబట్టి, కొబ్బరి నుంచి ఎక్కువ ఆదాయం పొందడానికి, కొబ్బరితో ఎన్నో ఉత్పత్తులను తయారుచేసి, అమ్మవచ్చును లేదా ఎగుమతి చేయవచ్చును. చిన్నతరహా పరిశ్రమల స్థాపన ద్వారా గ్రామాలలో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. అనగా, కొబ్బరి ఆధారిత పరిశ్రమలను రాష్ట్రంలో స్థాపించుటకు పెక్కు అవకాశాలు కూడా ఉన్నవి. రాష్ట్రంలో కొబ్బరిని ఒక పరిశ్రమగా అభివృద్ధి చేయుటకు, చిన్నతరహా పరిశ్రమలు ప్రారంభించాలి.

కొబ్బరితో వివిధ ఉత్పత్తుల తయారీ:

1. కొబ్బరి నుండి ఉత్పత్తులు
2. కొబ్బరి పీచుతో ఉత్పత్తులు
3. కొబ్బరి పెంకుతో ఉత్పత్తులు
4. కొబ్బరి కలపతో ఉత్పత్తులు

కుటీర పరిశ్రమలకు అనువైన కొబ్బరి ఆధారిత ఉత్పత్తులు మరియు కొబ్బరి వినియోగాలు

1. లేత కొబ్బరి బొండాం :- కొబ్బరి నీరు ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరము. ప్రతి నిత్యము కొబ్బరి నీరు సేవించిన అమృతముతో సమానము. రోజూ ఒక కొబ్బరి బొండాం త్రాగుటవలన ఆరోగ్యానికి చేరువగా, వైద్యునికి దూరముగా

ఉండవచ్చును. ఇదే విధముగా కొబ్బరి బొండాం నీటితో పళ్ళ రసాలు, లస్సీ మరియు కొబ్బరి షేక్‌లను తయారుచేసుకొనవచ్చును. వివరములు కోనసీమ కొబ్బరి వంటకాలు పుస్తకములో తెలుపడమైనది.

2. ముదురు కొబ్బరి నీళ్ళతో ఉత్పన్నాలు :- కొబ్బరి నీళ్ళు, కొబ్బరి వెనిగర్, నాటా-డీ-కోకో, కొబ్బరి తేనె, కొబ్బరి సాస్, కొబ్బరి లెమనేడ్

   ముదురు కొబ్బరిని నిలువ ఉంచుకొనుటకు కొబ్బరిని పగులగొట్టిన తరువాత ఆ లోపలి భాగములో వెనిగర్ రాసినచో భూజు పట్టకుండా 24 గంటలు ఉంటుంది. అలా వెనిగర్‌ని రోజూ పట్టించిన ఎడల అవి నాలుగు రోజుల వరకు పాడవకుండా ఉంటాయి.

   కొబ్బరి నీళ్ళతో నాటా-డి-కోకో తయారుచేయు విధానము :- కొబ్బరి నీళ్ళలో పంచదార, గ్లాషియల్ యసిటిక్ యాసిడ్ కలపాలి. 10 నిమిషాలు వేడి చేసి చల్లార్చిన తరువాత, కొద్ది కొద్దిగా సమానంగా ప్లాస్టిక్ కప్స్‌లో వేసి, పేపర్ కాని గుడ్డతోగాని దుమ్ముపోకుండా కట్టాలి. దీన్ని రెండు మూడు వారాలు కదపకుండా ఉంచాలి. తెల్లని జెల్లీ వంటి మందమైన పొర ఏర్పడిన తరువాత శుభ్రంగా నీటితో కడగాలి. దీన్ని మళ్లీ వేడి చేసి గాజు సీసాలలో వేసి స్టెరిలైజ్ చేయాలి.

3. కొబ్బరి బెల్లము

4. పచ్చి కొబ్బరి ఉత్పన్నాలు:- కొబ్బరి వర్జిన్ నూనె, కొబ్బరి పాలు, కొబ్బరి తురుము, కొబ్బరి పాలపొడి, కొబ్బరి జామ్, కొబ్బరి సిరప్, కొబ్బరి తేనె, కొబ్బరి కాండీ

5. ఎండు కొబ్బరి ఉత్పన్నాలు:- కొబ్బరి బర్ఫీ, కొబ్బరి కుకీస్, కొబ్బరి చట్నీపొడి, ఎండు కొబ్బరి, కొబ్బరిచిప్స్

6. కొబ్బరి నూనె, కొబ్బరి నూనె నుండి తయారైన సబ్బులు మరియు ఔషదాలు, కొబ్బరి నూనెకేక్ (ఇది పశువులకు మంచి పౌష్ఠికరమైన ఆహారం)

7. కొబ్బరి చిప్పతో ఉత్పన్నాలు:- కొబ్బరి చార్‌కోల్ (బొగ్గు), కొబ్బరి చిప్పతో కప్స్ మరియు జార్స్, కొబ్బరి చిప్పతో యాక్టివేటెడ్ కార్బన్, కొబ్బరి చిప్పల పొడి, కొబ్బరి చిప్పలతో అలంకార వస్తువులు.

8. కొబ్బరి పీచుతో ఉత్పన్నాలు:- కొబ్బరి తాళ్ళు, కొబ్బరి పొట్టు, కొబ్బరి పీచుతో వస్త్రములు, కొబ్బరి పొట్టుతో వర్మికంపోస్ట్, కొబ్బరి పొట్టుతో సేంద్రీయ ఎరువు.

9. కొబ్బరి ఆకులతో ఉత్పన్నాలు:- కొబ్బరి చాపలు, కొబ్బరి ఆకుల ఈనెలతో చీపుర్లు, అలంకార వస్తువులు, కొబ్బరి ఆకులు, కమ్మలు, డొలకలతో వర్మికంపోస్ట్.

10. కొబ్బరి కలపతో ఉత్పన్నాలు:- తలుపులు, కిటికీలు, ఫర్నిచర్ మరియు అలంకార వస్తువులు

కొబ్బరి చెట్టులో ప్రతిభాగము ఉపయోగకరమైనది. నైపుణ్యం మరియు ఆలోచన శక్తితో ఎన్నో విధాలైన పదార్థములను, వస్తువులను తయారుచేయవచ్చును. అందుకే కొబ్బరి కల్పవృక్షం.

<u>కొబ్బరి ఉత్పత్తులు :</u>

1. ఎండు కొబ్బరి తయారీ (కోప్రా) :- మన దేశంలో సగానికి పైగా పండించిన కొబ్బరిని ఎండు కొబ్బరిగా తయారుచేస్తున్నారు. పచ్చి కొబ్బరి చిప్పలలో ఉన్న సుమారు 50 శాతం తేమను ఎండబెట్టడం ద్వారా 6 శాతానికి తగ్గిస్తారు. ఈ ఎండు కొబ్బరికి (కోప్రా) మార్కెట్‌లో ఎప్పుడూ మంచి గిరాకీ ఉంటుంది. వీటిని వంటకాలలోను, కొబ్బరి నూనె తియ్యడానికి ఉపయోగిస్తారు. ప్రస్తుతం కొబ్బరిని ఎండలో ఎండబెట్టడం ద్వారా

తయారుచేస్తున్నారు. ఈ పద్ధతిలో ఆలస్యంతోపాటు నాణ్యమైన కొబ్బరి తయారుకాదు. ఇటీవల కొబ్బరి చిప్పలను ఎండబెట్టే పలురకాలైన డ్రయ్యర్స్ అనే యంత్రపరికరాలు లభ్యమవుతున్నాయి. వీటి ద్వారా 48 గంటలలో మంచి నాణ్యత గల ఎండు కొబ్బరిని తయారు చేయవచ్చు.

2. కొబ్బరి నూనె ఉత్పత్తి :- ఎండు కొబ్బరిని యంత్ర సహాయంతో పిండడం ద్వారా నాణ్యమైన కొబ్బరినూనెను ఉత్పత్తి చేయవచ్చు. ఈ కొబ్బరి నూనెను పరిశ్రమలలో, వంటలలో విరివిగా వాడతారు. నూనె తయారీలో మిగిలిపోయిన కొబ్బరి పిండిని ఎరువుగా, పశువుల దాణాగా వాడవచ్చు.

3. వర్జిన్ కొబ్బరి నూనె :- కొబ్బరినూనెను తక్కువ ఉష్ణోగ్రత వద్ద మరిగించి దీనిని తయారుచేస్తారు. విదేశాలకు ఎగుమతి చేయవచ్చు. శరీరానికి బలమివ్వడానికి దీనిని సేవించవచ్చును.

4. ఎండు కొబ్బరిపొడి తయారీ :- కొబ్బరి చిప్పలను బాగా ఎండబెట్టి కేవలం 3 శాతం తేమ ఉండేటట్లు చేసి, తరువాత పొడిగా తయారుచేయవచ్చు. ఈ ఎండు కొబ్బరి పొడిని చాక్లెట్లు, బిస్కట్లు, మిఠాయి తయారీ మరియు వంటకాలలో ఎక్కువగా వాడతారు. ఒక టన్ను కొబ్బరి పొడిని తయారుచేయడానికి 8000 కొబ్బరి కాయలు కావాలి. ఈ పొడి చాలా రోజుల వరకు నిల్వ ఉంటుంది. సూపర్ మార్కెట్లలో విరివిగా అమ్ముడవుతోంది. పరిశ్రమ స్థాపించడానికి సుమారు రూ. 20 లక్షల వరకు ఖర్చు అవుతుంది.

5. కొబ్బరి పాలు/కొబ్బరి క్రీము :- పచ్చి కొబ్బరికి కొద్దిగా నీటిని కలిపి చిలకడం ద్వారా కొబ్బరి సిరప్, కొబ్బరిపాలు, కొబ్బరి జాము, కొబ్బరి క్రీము మొదలగునవి యంత్ర సహాయముతో తయారుచేయవచ్చు. ప్యాక్టరీ ప్రారంభించడానికి సుమారు 1.50 కోట్ల రూపాయలు ఖర్చు అవుతోంది.

6. కొబ్బరి పాలతో పొడి :- కొబ్బరిపాల నుండి స్ప్రే డ్రైయింగ్ పద్ధతి ద్వారా నాణ్యమైన పాలపొడిని తయారుచేయవచ్చు. ఈ పాలపొడికి మార్కెట్లో మంచి గిరాకీ ఉంది. రూ. 2 కోట్ల వరకు పరిశ్రమ నెలకొల్పడానికి ఖర్చు అవుతుంది. 1000 కాయల నుండి 100 కిలోల పొడి లభిస్తుంది.

7. కొబ్బరినీరు :- తాజా కొబ్బరి నీటిని ప్రత్యేకమైన పద్ధతిలో ప్యాకింగ్ చేయడం ద్వారా చాలా రోజుల నిల్వ ఉంచి అమ్మవచ్చు. సూపర్ మార్కెట్లో పెద్ద నగరాలలో ఈ ప్యాకెట్లకు మంచి డిమాండ్ ఉంది. ప్యాక్టరీ ప్రారంభించడానికి 35 లక్షల వరకు వ్యయమవుతుంది.

8. కొబ్బరి వెనిగర్ :- కొబ్బరి నీటి నుండి అసిటిక్ ఆమ్లాన్ని తయారుచేస్తారు. దీనినే వెనిగర్ అని పిలుస్తారు. రూ. 7 లక్షల వ్యయంతో పరిశ్రమ స్థాపించవచ్చును.

9. కొబ్బరి పానీయాలు :- కొబ్బరితో ఎన్నో రకాలైన కార్బొనేటెడ్ పానీయాలు తయారుచేయవచ్చును. తగిన సాంకేతిక విజ్ఞానం ఆర్.ఆర్.లేబొరేటరీస్, తిరువనంతపురం ద్వారా పొందవచ్చును.

పై ఉత్పత్తుల తయారీలపై సాంకేతిక అవగాహనకు, సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, మైసూర్ - 13 వారిని సంప్రదించవచ్చును.

<u>ఎండు కొబ్బరి తయారీ</u>

కొబ్బరిని మన దేశములో ఎక్కువగా ఎండు కొబ్బరి తయారీకి, కొబ్బరి నూనె ఉత్పత్తికి ఉపయోగించుచున్నారు. పచ్చి కొబ్బరి చిప్పలో తేమ ఎక్కువగా ఉండుటచే (50.55 శాతం) తక్కువ కాలం నిల్వ ఉండి, త్వరగా చెడిపోవును. కావున పచ్చికొబ్బరి కాయలను పగులగొట్టిన వెంటనే నాలుగు గంటలలోపల చిప్పలను కళ్లములో 6 శాతం ఉండునట్లు ఎండబెట్టవలయును.

ఎండు కొబ్బరి తయారీలో పద్ధతులు :

1. ఎండలో ఎండబెట్టుట (దేశవాళీ పద్ధతి)

2. పొయ్యి ద్వారా ఎండబెట్టుట (స్మోక్ డ్రైయింగ్)

3. డ్రైయర్ ద్వారా ఎండబెట్టుట (యంత్ర సహాయము ద్వారా)

ఎండలో ఎండబెట్టుట (దేశవాళీ పద్ధతి): ఈ పద్ధతి చాలా సులభంగా, చౌకగాను ఉండి రైతులకు అందుబాటులో ఉన్న పద్ధతి. వర్షాకాలములో ఈ పద్ధతి అంతగా వీలుకాదు. ఈ పద్ధతి ద్వారా సుమారు 8 - 10 రోజులు కళ్లములో పచ్చి కొబ్బరి చిప్పలను ఎండబెట్టి ఎండుకొబ్బరి తయారుచేయవచ్చు. గాలిలో ఉండు ధూళి, సూక్ష్మక్రిముల తాకిడి వలన ఎండు కొబ్బరి త్వరగా బూజు పట్టి నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంది. తద్వారా ఎండు కొబ్బరి నిల్వకాలం తగ్గిపోతుంది. అయితే వేసవి కాలంలో ఈ పద్ధతిని సులభంగా పాటించవచ్చును.

పొయ్యి ద్వారా ఎండబెట్టుట (స్మోక్ డ్రైయింగ్): ఈ డ్రైయర్ సామర్థ్యము 1000 కాయల వరకు ఉండి ధర రూ. 15,000/- ఉంటుంది. సుమారు నాలుగు నుండి ఐదు రోజులలో ఎండు కొబ్బరి తయారుచేయవచ్చు. ఇండ్లలో వాడు వంట చెరకు ఉపయోగించి, ఈ డ్రైయర్‌ను వేడిచేయుట ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఎండు కొబ్బరి తయారుచేయవచ్చును.

డ్రైయర్ ద్వారా ఎండబెట్టుట (యంత్ర సహాయము ద్వారా):

అ. సోలార్ డ్రైయర్: సుమారు మూడు నుంచి నాలుగు రోజులలో నాణ్యమైన ఎండు కొబ్బరి తయారుచేయవచ్చు. ఈ డ్రైయర్ ద్వారా ఒక్కసారి 100 కాయల వరకు ఎండబెట్టవచ్చును. ధర సుమారు రూ. 4,000 - 5,000/. ఈ డ్రైయర్ సూర్యరశ్మి సహాయంతో పనిచేయును. తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఎండు కొబ్బరిని తయారుచేయవచ్చును.

ఆ. ఎలక్ట్రికల్ డ్రైయర్: విద్యుత్ శక్తి సహాయంతో నడిచే డ్రైయర్ ద్వారా ఒక్కసారి 1000 కాయల వరకు రెండు రోజులలో ఎండు కొబ్బరి తయారుచేయవచ్చు. ఈ పద్ధతి ద్వారా నాణ్యమైన ఎండు కొబ్బరిని తయారుచేయవచ్చు. డ్రైయర్ ఖరీదు సుమారు రూ. 20,000/-.

పై పద్ధతుల ద్వారా ఎండు కొబ్బరిని తయారుచేసుకొనవచ్చును. ఎండు కొబ్బరి చిప్పలు (కురిడి) ఎక్కువ కాలం నిల్వ ఉండాలంటే ఎండు కొబ్బరిలో తేమ 6 - 8 శాతం మించి ఉండరాదు. దేశవాళీ పద్ధతుల కన్నను, కోప్రా డ్రైయర్ అనగా యంత్ర సహాయముతో వేగముగా మరియు నాణ్యతగల ఎండు కొబ్బరి తయారుచేయవచ్చును.

కోప్రా డ్రైయర్ (ఎండు కొబ్బరి తయారుచేయు యంత్రములు) లభించు వివరములు:-

1. డివిజన్ ఆఫ్ పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ, సెంట్రల్ ప్లాంటేషన్ క్రాప్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, కాసరగాడ్ (కేరళ) - 671 124

2. ఎగ్రోస్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, కాసరగాడ్ (కేరళ) - 671 124

కొబ్బరి పీచుతో ఉత్పత్తులు:

అతి విలువైన కొబ్బరి పీచును కొబ్బరి డొక్కల నుంచి నార వేరుచేయుట ద్వారా తయారుచేయవచ్చును. పీచుతో ఇతర ఉత్పత్తులు తయారుచేయవచ్చును. వీటికి, జర్మనీ, బ్రిటన్, నెదర్లాండ్, కువైట్, స్పెయిన్, టర్కీ మొదలగు విదేశాల్లో ఎగుమతికి మంచి అవకాశం ఉంది. గత సంవత్సరం రూ. 59.4 కోట్ల విలువగల పీచుని కాయర్ బోర్డు ఇతర దేశాలకు ఎగుమతి చేసింది. అలాగే కొబ్బరి పొట్టుకు కూడా విదేశాలలో వాడకం పెరుగుతుంది. పీచు పరిశ్రమ

భవిష్యత్‌లో అతిపెద్ద పరిశ్రమగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. దాదాపు 84 వేల కాయర్ యూనిట్లతో కేరళ పీచు తయారీలో మొదటి స్థానంలో ఉంది. మిగిలిన దక్షిణాది రాష్ట్రాలలో కేవలం 650 యూనిట్లు మాత్రమే ఉన్నాయి. ఒక కొబ్బరికాయ నుండి సగటున 90 గ్రాముల దారం, 180 గ్రాముల పొట్టు ఉత్పత్తి అవుతుంది. తూర్పుగోదావరి మరియు ఇతర జిల్లాలలో కాయర్ పరిశ్రమలు చెదురుమదురుగా ఉన్నాయి. వీటిని ఆధునిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. ఇటీవల తూర్పు గోదావరి జిల్లాలో పీచు పరిశ్రమ అభివృద్ధికి కాయర్ బోర్డు శ్రీకారం చుట్టింది.

1. కొబ్బరి నార / పీచు తయారీ :- కేరళలో నాణ్యమైన విలువగల తెల్ల పీచు తయారవుతుంది. ఉప్పునీటిలో ఊరబెట్టడం ద్వారా నాణ్యమైన తెల్లపీచును తయారుచేయవచ్చును. విలువగల తివాచీలకు, చాపల అల్లకానికి దీనిని ముఖ్యంగా వాడతారు. ప్రత్యక్షంగా కాయలనుంచి పీచు తీస్తే గోధుమ రంగు గల నార తయారవుతుంది. దీనిని రబ్బరు చాపలు, సోపాలకు వాడతారు. 1000 కొబ్బరి కాయలనుండి 80 కిలోల పీచు దిగుబడి ఉంటుంది. కొబ్బరి నారను పలు ఉత్పత్తులలో, పీచు పరిశ్రమలో విరివిగా ఉపయోగిస్తున్నారు

2. కొబ్బరి పొట్టు ఉపయోగాలు :- కొబ్బరి డొక్కల నుండి పీచు/నార వేరు చేయగా వచ్చు పొడి పదార్థమే కొబ్బరిపొట్టు (కాయర్‌పిత్). ఈ పొట్టు, పీచు పరిశ్రమలో ఉత్పత్తి అవుతుంది. కొబ్బరి పొట్టుకు అనేక ఉపయోగాలు ఉన్నప్పటికీ, చాలావరకు వ్యర్థ పదార్థంగా మిగిలిపోతుంది. పొట్టును ప్లూరోటస్ శిలీంధ్రం లేదా రాక్‌ఫాస్ఫేట్, యూరియాల ద్వారా కుళ్ళించుటచే రెండు మూడు నెలల్లో చక్కని కంపోస్ట్ ఎరువు తయారుచేసుకుని పొలంలో ఎరువుగా వాడవచ్చు. ఈ ఎరువులో సుమారు 5 శాతం నత్రజని, 0.7 శాతం ఫాస్ఫరస్ మరియు 1 శాతం పొటాష్ పోషకాలుంటాయి. ఈ ఎరువు భూసారాన్ని పెంచి భూమిలో తేమను కాపాడుతుంది. పొట్టును అట్టలు, ఇటుకల తయారీలకి మరియు పండ్ల నర్సరీలలో, మొక్కలను కుండీలలో పెంచడానికి కూడా వాడవచ్చు. కాయర్ బోర్డ్ ద్వారా సాంకేతిక మరియు ఇతర వివరాలు పొందవచ్చు.

<u>కొబ్బరి పెంకుతో ఉత్పత్తులు :-</u>

చాలావరకు కొబ్బరి పెంకులు వంటచెరకుగా వాడగా మిగిలినది వ్యర్థ పదార్థంగా మిగిలిపోతుంది. ఇప్పుడిప్పుడే పెంకు సంబంధిత పరిశ్రమలు చార్‌కోల్ ఏక్టివేటెడ్ కార్బన్, షెల్ పౌడర్ తదితర ఉత్పత్తులను తయారుచేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

1. షెల్ పౌడర్ :- కొబ్బరి పెంకును యంత్రాలతో పొడిగా తయారుచేయవచ్చు. ఈ పొడిని వివిధ పరిశ్రమలలో వాడవచ్చు. 12,000 పెంకుల నుండి సుమారు ఒక టన్ను పొడి లభ్యమవుతుంది. దాదాపు 23 లక్షల వ్యయంతో పరిశ్రమ నెలకొల్పవచ్చు.

2. షెల్ చార్ కోల్ :- పెంకులో 30 శాతం వరకు కర్బనం ఉంటుంది. పెంకును ప్రత్యేక బట్టీలలో కాల్చడం ద్వారా కర్బనపు పొడి తయారవుతుంది. ఈ పొడిని వివిధ పరిశ్రమలలో నీటిని శుభ్రపరచడానికి ఉపయోగిస్తున్నారు. మూడువేల టన్నుల పెంకు ద్వారా ఒక టన్ను పొడి తీయవచ్చును. పరిశ్రమలు నెలకొల్పడానికి సుమారు 30 లక్షలు ఖర్చు అవుతుంది.

<u>కొబ్బరి కలపతో ఉత్పత్తులు :-</u>

కొబ్బరి చెట్ల కలపను ఇళ్ళ నిర్మాణమునకు, వాసములకు, కొయ్యపనికి, స్తంభాలుగాను, హస్తకళల తయారీలోను ఉపయోగిస్తారు. చేవదేరిన కలపకు మార్కెట్లో మంచి గిరాకీ ఉంటుంది.

కొబ్బరిఉత్పత్తుల తయారీకి సాంకేతిక పరిజ్ఞానం అందించు సంస్థలు :-

1. సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, మైసూర్ - 13.

2. కాయర్ బోర్డ్, రాజమండ్రి మరియు కాయర్ బోర్డ్, కోచి (కేరళ)

3. సెంట్రల్ ప్లాంటేషన్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, కాసరగాడ్ (కేరళ) - 671 124

4. డిప్యూటీ డైరెక్టర్, కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డ్, ప్లాట్ నెం. 49, డా. సుబ్బారావ్ కాలనీ, పికెట్, వెస్ట్‌మారెడిపల్లి పోస్ట్, సికిందరాబాద్ - 26 మరియు కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డ్, కోచి (కేరళ)

కొబ్బరి ఆధారిత పరిశ్రమల స్థాపనకు ఆర్థిక సహాయం అందించు సంస్థలు :-

పరిశ్రమలు స్థాపించదలచిన వారు ఈ క్రింది ప్రభుత్వ సంస్థలను సంప్రదించవచ్చు.

1. డైరెక్టర్, స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీసెస్ ఇన్‌స్టిట్యూట్, బాలానగర్, నర్సాపూర్ క్రాస్‌రోడ్, హైదరాబాద్.

2. కాయర్ బోర్డ్, రాజమండ్రి మరియు కాయర్ బోర్డ్, కోచి (కేరళ)

3. స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్, బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఆఫీస్, 5-9-89, 13 ఫ్లోర్, పోస్ట్‌బాక్స్ నెం. 130, నాంపల్లి, హైదరాబాద్ - 1.

4. డిప్యూటీ డైరెక్టర్, కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డ్, ప్లాట్ నెం. 49, డా. సుబ్బారావ్ కాలనీ, పికెట్, వెస్ట్‌మారెడిపల్లి పోస్ట్, సికిందరాబాద్ - 26 మరియు కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డ్, కోచి (కేరళ)

కొబ్బరి పొట్టుతో సేంద్రీయ ఎరువు (కంపోస్ట్) తయారీ :-

కొబ్బరి ఆధారిత పరిశ్రమలో కొబ్బరి పీచు ఉత్పత్తుల తయారీ ప్రముఖపాత్ర వహిస్తోంది. కొబ్బరి డొక్కల నుంచి పీచు లేదా నార వేరు చేయగా మిగిలిన పొడి పదార్థమే కొబ్బరి పొట్టు (కాయర్‌పిత్). దాదాపు 10,000 కొబ్బరి డొక్కల నుంచి పీచు వేరు చేయగా, ఒక్క టన్ను పొట్టు ఉప ఉత్పత్తిగా లభిస్తుంది. అంటే ఒక్క కొబ్బరి కాయ నుంచి సుమారు సగటున 90 గ్రాముల దారం / నార, 180 గ్రాముల పొట్టు ఉత్పత్తి అవుతుంది. ఈ పొట్టు ఎక్కువ నీరు నిల్వ చేసుకునే శక్తి కలిగి ఉంటుంది. అందుకే దీనిని తేలిక మరియు ఇసుక నేలలలో మల్చింగ్ పదార్థంగా ఉపయోగించుకోవచ్చు. అయితే కొబ్బరి పొట్టులో ఎక్కువ శాతం ఫినాల్సు, లిగ్నిన్ అనే రసాయన పదార్థములు మరియు ఎక్కువ కార్బన్ - నత్రజని నిష్పత్తి ఉండటం వలన త్వరగా కుళ్ళదు. అందుకే కొబ్బరి పీచే ప్యాక్టరీల దగ్గర తయారైన పొట్టు నిరుపయోగంగా ఉండి పర్యావరణ కాలుష్యానికి కారణమవుతుంది. ఈ పొట్టును సద్వినియోగపరచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. వివిధ పరిశోధనాశాలల్లో చేపట్టిన ప్రయోగాల ద్వారా పారిశ్రామికంగా ఈ పొట్టును బ్రికెట్ల తయారీకి, ఇండ్ల పైకప్పులకు వాడే షీట్ల తయరీకి, పార్టికల్ బోర్డుల తయారీకి మరియు వ్యవసాయపరంగా కంపోస్ట్ తయారీకి లాభదాయకంగా ఉపయోగించుకోవచ్చు. కొబ్బరిపొట్టును జపాన్, మధ్య ప్రాచ్య దేశాలకు ఎగుమతి చేయవచ్చును. కొబ్బరిపొట్టును కంపోస్ట్ ప్రక్రియ ద్వారా ఎరువుగా తయారుచేయుట వలన అందులోని ఫినాలిక్స్ మరియు లిగ్నిన్ పదార్థాలను విషరహితం చేసి, తద్వారా సూక్ష్మజీవుల పెరుగుదలకు దోహదం చేయవచ్చు. పొట్టు పరిమాణాన్ని గణనీయంగా తగ్గించి, నేలలో మొక్కకు అందుబాటులో లేని పోషక పదార్థాలను త్వరగా లభ్యమయ్యే రూపంలోనికి మార్చవచ్చును. కొబ్బరి పొట్టును ఎరువుగా మార్చే పద్ధతిని ఇటీవల కాలంలో సెంట్రల్ ప్లాంటేషన్ క్రాప్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, కాసరగాడ్ వారు అభివృద్ధి పరిచారు.

ఒక టన్ను పొట్టును ఎరువుగా వేసుకొవటానికి కావలసిన ముడి పదార్థములు:-

1. ప్లూరోటస్ సాజర్ కాజు అనే శిలీంధ్రము పొడి లేదా ట్రైకోడెర్మా హార్జియానమ్ పొడి - 2 కిలోలు

2. సున్నము - 5 కిలోలు

3. యూరియా - 5 కిలోలు

4. రాతి భాస్వరం - 5 కిలోలు

5. పెంట / పేడ లేదా జనుము, గ్లైరిసీడియా మొదలగు పచ్చి రొట్ట - 100 కిలోలు

ఒక టన్ను కొబ్బరి పొట్టును కంపోస్ట్‌గా మార్చడానికి సుమారు 200 రూపాయలు ఖర్చు అవుతుంది.

శిలీంధ్రము యొక్క స్పాన్ (పొడి) తయారుచేయుట:-

ఈ శిలీంధ్రము పొట్టులోని ఫినాలిక్ / లిగ్నిన్ పదార్థాలను విషరహితం చేసి, బయోపాలిమరైజింగ్ ఎంజైములు ఉత్పత్తి చేస్తుంది. పొట్టులోని సెల్యులోజ్ ఈ శిలీంధ్రం పెరుగుదలకు తొలిదశలో ఉపయోగపడి, లిగ్నిన్ పదార్థాన్ని నిర్వీర్యం చేస్తుంది. శిలీంధ్రము యొక్క స్పాన్ తయారుచేయుటకు జొన్న, మొక్క జొన్న లేదా సజ్జలను అంతే పరిమాణంలో నీటిని కలిపి కుక్కర్‌లో వేసి సగం ఉడకనివ్వాలి. ఎక్కువగా ఉన్న నీటిని తీసి చల్లార్చాలి. తరువాత 1 కిలో గింజలను 20 గ్రాముల కాల్షియం కార్బనేట్‌ను కలిపి 500 మి.లీ. గ్లూకోజ్ సీసాలతో 300 గ్రాముల చొప్పున నింపి తడిపీల్చని దూదితో బిగించి, చదరపు సెంటిమీటరుకు 1.4 కిలోల పీడనం వద్ద ఆటోక్లేవ్ లేదా కుక్కర్‌లో స్టెరిలైజ్ చేయాలి. చల్లార్చిన ఈ జొన్నలను శిలీంధ్రంతో కలిపి 23 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద 15 రోజులపాటు ఉంచినట్లయితే శిలీంధ్రంతో అభివృద్ధి చెంది సీసా లోపలి భాగమంతా అల్లుకుపోతుంది. దీనిని తీసి కంపోస్టింగ్‌కి ఉపయోగించుకోవాలి.

కంపోస్ట్ తయారుచేయు పద్ధతి :-

కంపోస్టింగ్‌ను నీడ ప్రదేశంలో గుట్ట పద్ధతి ద్వారా చేసుకొనవచ్చు. కంపోస్ట్ చేయుటకు 5 మీటర్ల పొడవు, 3 మీటర్ల వెడల్పు కొలతలతో లేదా వీలయిన కొలతలలో పొట్టును వేసుకోవాలి. పొట్టు గుట్ట మాత్రం ఒక మీటరులోపు ఉండేటట్టు చూసుకోవాలి. ముందుగా ఒక టన్ను పొట్టును 5 కిలోల సున్నము, 5 కిలోల రాతి భాస్వరం, 5 కిలోల యూరియా మరియు 100 కిలోల పేడ లేదా పచ్చిరొట్టలైన జనుము లేదా గ్లైరిసీడియా లేదా పచ్చిరొట్ట కలుపుకుని 15 రోజులపాటు నిలువ ఉంచాలి. ఎల్లప్పుడూ పొట్టులో తేమ ఉండేటట్లు చూసుకోవాలి. పదిహేను రోజులపాటు నిల్వ ఉంచిన పొట్టుకు శిలీంధ్రమును చల్లాలి. పొట్టులో తేమ శాతం 200 వరకు వచ్చునట్లు నీటిని చల్లుతూ, చివరగా కొబ్బరి పీచుతో గాని, ఆకులతో గాని, గోనెపట్టాలతో గాని తేమ తగ్గకుండా కప్పిఉంచాలి. సుమారు 50 రోజుల తరువాత కొబ్బరిపొట్టు నల్లని పొడిగా మారి మొక్కలకు ఉపయోగపడే చక్కని కంపోస్ట్ ఎరువుగా తయారవుతుంది. కొబ్బరిపొట్టు పరిమాణము నుండి 50-60 శాతం వరకు కంపోస్ట్ ఉత్పత్తి చేయవచ్చును. ఈ విధముగా తయారైన కొబ్బరి సేంద్రీయ ఎరువులో కార్బన్, నత్రజని నిష్పత్తి 20 : 1, నత్రజని 1.2-1.8 శాతం, భాస్వరం 0.7 శాతం మరియు పొటాష్ 1.2 శాతం మొదలగు పోషకాలతో పాటు ఇతర సూక్ష్మపోషకాలు కూడా ఉంటాయి.

కొబ్బరి పొట్టు కంపోస్ట్ ఉపయోగాలు :-

1. కొబ్బరిపొట్టు కంపోస్ట్ ఎరువును సంవత్సరానికి 20-30 కిలోల చొప్పున ఒక్కొక్క కొబ్బరి చెట్టుకు వాడితే మంచి దిగుబడులు సాధించవచ్చు.

2. కొబ్బరి తోటల్లో ముఖ్యంగా గానోడెర్మా తెగులున్న తోటలలోని చెట్ల పళ్ళెములలో ప్రతి సంవత్సరము వాడితే తెగులు ఉధృతి మరియు వ్యాప్తిని అరికట్టవచ్చును.

3. ఈ ఎరువు భూసారాన్ని పెంచి భూమిలో తేమను కాపాడుతుంది.

4. తీరప్రాంత తేలికపాటి ఇసుక నేలల్లో వరుసగా 6 - 8 సంవత్సరాలపాటు కొబ్బరిపొట్టు వాడినపుడు నేల స్వభావం మారటంతోపాటు, నీరు నిలువ ఉంచుకునే శక్తి నేలలో సేంద్రీయ కర్బనం పెరిగి, కొబ్బరి చెట్లు త్వరగా కాపుకు వస్తాయి.

5. ఈ కొబ్బరి పొట్టును మొక్కల నర్సరీలలో, కుండీలలో మట్టితో కలిపి వాడితే, తేమ ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది. దూరప్రాంతాలకు నర్సరీ మొక్కలను రవాణా చేయడానికి, మొక్కల ప్యాకింగ్‌నకు ఉపయోగపడును.

కొబ్బరి ఆకులు మరియు వ్యర్థాలతో వర్మికంపోస్ట్ తయారీ

కొబ్బరి తోటలలో అధిక దిగుబడులు సాధించడానికి ప్రధాన పోషకములు ముఖ్యపాత్ర వహిస్తాయి. పోషకాలను సేంద్రీయ ఎరువుల రూపంలో తక్కువ ఖర్చుతో కొబ్బరి తోటలకు అందించుట వలన కాపు స్థిరంగా ఉంటుంది. కొబ్బరి తోటలలో ఎండిన ఆకులు, గెలడొప్పలు తదితర ఎండు భాగాలు కలిసి హెక్టారుకు 8 టన్నుల వరకు ఉంటాయి. ఈ మొత్తాన్ని కొబ్బరి తోటలో తిరగవేస్తే కొబ్బరిచెట్టుకు కావలసిన పోషకాలలో అధికశాతం నత్రజని, భాస్వరం, కొద్ది మోతాదులో పొటాషియం, ఇతర సూక్ష్మపోషకాలు లభ్యమవుతాయి. ఆకులలో మరియు ఉండు భాగాలలో ఎక్కువ శాతం లిగ్నిన్, సెల్యులోజ్ మరియు పాలిఫినాల్స్ అనబడే రసాయన పదార్థాలు ఉండటంవలన, ఈ సేంద్రీయ పదార్థాలు అతి మెల్లగా కుళ్ళుట వలన ఎరువగా మారటానికి చాలా సమయం పడుతుంది. కానీ కొన్ని జాతుల వానసాములు ఈ వ్యర్థపదార్థాలను తిని త్వరగా ఎరువుగా తయారుచేస్తాయి. వానపాములలో చాలా రకములు ఉన్నను, కేంద్రీయ తోటపంటల పరిశోధన సంస్థ, కాసరగాడ్‌లో చేసిన పరిశోధనలలో యూడ్రిలస్ అను రకం మెరుగైనదని బుజువైనది. ఈ యూడ్రిలస్ రకం వానపాములు కొబ్బరి చెట్టునుండి లభ్యమయ్యే ఎండు ఆకులు, మట్టలు, డొప్పలు మొదలగు సేంద్రీయ పదార్థాలను సమర్ధవంతముగా కుళ్ళింపచేసి ఎరువుగా మార్చును. బాగుగా కాపుకాస్తున్న కొబ్బరి తోట వ్యర్థ సేంద్రీయ పదార్థము నుండి, హెక్టారుకు సుమారు 4 టన్నుల వరకు వర్మికంపోస్ట్ లభిస్తుంది.

వానపాముల ఉత్పత్తి :-

వానపాములు వేగంగా ప్రత్యుత్పత్తి కావడానికి పేడ, కుళ్ళిన కొబ్బరి ఆకులు 1 : 1 నిష్పత్తిలో సిమెంట్ తొట్లలో గాని, చెక్క పెట్టెలలో గాని ప్లాస్టిక్ బకెట్‌లో లేదా సేంద్రీయ పదార్థం కుప్పగా పోసి ఉంచాలి. దీనిలోని ప్రతి 10 కిలోల మిశ్రమానికి 50 వానపాములను ప్రవేశపెట్టాలి. కుప్పపై గడ్డి లేదా గోనెసంచులను కప్పి ఉంచాలి. నీటిని అప్పుడప్పుడూ చిలకరిస్తూ ఉండాలి. ఎక్కువైన నీరు బయటకిపోవడానికి అనువుగా తగిన సదుపాయం కల్పించాలి. ఈ విధముగా ప్రవేశపెట్టిన వానపాములు రెండు నెలల్లో 300 రెట్లు పెరుగుతాయి. వీటిని ఎక్కువ మోతాదులో వర్మికంపోస్ట్ చేయడానికి ఉపయోగించవచ్చు.

వర్మికంపోస్ట్ తయారీ విధానం:-

ఈ కంపోస్ట్ తయారుచేసుకోవడానికి కొబ్బరి తోటలలో ఒక అనువైన ప్రదేశం ఎన్నుకోవాలి. కంపోస్టింగ్ ప్రక్రియను ట్యాంక్ లేదా గుంత పద్ధతి లేదా చెట్ల మొదలులో కంపోస్టింగ్ పద్ధతి లేదా కుప్ప పద్ధతి మొదలగు పద్ధతుల ద్వారా చేయవచ్చు. మొదట కొబ్బరి తోటలలోని కొబ్బరి చెట్టు యొక్క తాజా భాగాలను (ఆకులు, గెల భాగాలు, డొప్పలు మొదలైనవి) లేదా రెండు లేక మూడు నెలలపాటు తోటలో వడిఉన్న వాటిని ఉపయోగించవచ్చు. వీటిని చిన్నచిన్న ముక్కలుగా చేసుకోవాలి. ట్యాంక్ పద్ధతిలో అయితే ఒక మీటరు లోతు, వీలైనంత పొడవు మరియు వెడల్పు ఉన్న ట్యాంక్‌లో కంపోస్టింగ్ చేసుకొనవచ్చు. కుప్ప పద్ధతిలో అయితే కొబ్బరి తోటలో ఏదైనా అనువైన ప్రదేశంలో ముక్కలు చేసిన ఎండు భాగాలను కుప్పగావేసుకోవాలి.

ఏ పద్ధతిలో అయినా మొదట ఎండు భాగాలపై పేడ నీటిని చల్లుకోవాలి. ప్రతి టన్ను కొబ్బరి భాగాలకు 100 కిలోల

పేడ చొప్పున పొరలు పొరలుగా చల్లుకోవాలి. పేడ శాతం ఎక్కువగా ఉంటే వానపాములు పేడను మాత్రమే తిని కొబ్బరి భాగాలను వదిలేస్తాయి. ఇలా చేసిన తరువాత వ్యర్ధభాగాలను కుప్పగా వేసి దాదాపు మూడు వారాలు ఉంచాలి. నీటిని తగినంత పెడుతూ ఉండాలి. ప్రతి టన్ను కుప్పకు దాదాపు 1000 వానపాములు ప్రవేశపెట్టాలి. కుప్పను ఆకులతో గాని, గడ్డి లేదా గోనె పట్టాతో కప్పాలి. కుప్పలో నీటి తేమ ఉండేటట్టు చూసుకోవాలి. నీటి తేమని 40 - 50 శాతం వరకు ఉంచడం కోసం వారానికి ఒక్కసారైన నీటిని చిలకరించాలి. ఈ విధముగా చేస్తే 2 లేదా 3 నెలలలో మంచి కంపోస్ట్ తయారవుతోంది. రెండు మూడు నెలల తర్వాత నీరు పెట్టడం ఆపాలి. కుప్పలో తడి ఆరినకొద్దీ వానపాములు అడుగుభాగానికి చేరుకుంటాయి. కుప్ప పైభాగంలోని కంపోస్ట్ తీసి వాడుకోవచ్చు. ప్రతి టన్ను కొబ్బరి భాగాలకు 600-700 కిలోల వర్మికంపోస్ట్ అనగా సేంద్రీయ పదార్థము నుండి 60-70 శాతం కంపోస్ట్ తయారవుతోంది.

ఈ విధముగా కొబ్బరి వ్యర్ధాలతో తయారైన వర్మికంపోస్ట్‌లో నత్రజని 1.2 - 1.8 శాతం, భాస్వరం 0.1 - 0.22 శాతం, పొటాష్ 1.4 శాతం, కార్బన్ - నత్రజని నిష్పత్తి 24 : 1 ఉంటాయి. కొబ్బరి వ్యర్ధాలతో తయారైన వర్మికంపోస్ట్ ఉపయోగించుట వలన కొబ్బరి తోటల పోషణలో ఎన్నో లాభాలు ఉన్నాయి.

& మొక్కకు కావలసిన పోషకాలు, సేంద్రీయ పదార్థములు, సూక్ష్మజీవులు ఉంటాయి. ఇవి మొక్కలకు చాలా సులభంగా లభ్యమవుతాయి.

& మొక్కల పెరుగుదలకు ఉపయోగపడే హార్మోన్‌లు మరియు విటమిన్‌లు కూడా ఉంటాయి.

& ఎక్కువ శాతం సూక్ష్మజీవులు ఉండటం వలన దీనిని ఉపయోగించుట ద్వారా క్రమేపీ భూసారాన్ని మరియు మట్టి భౌతిక లక్షణాలను పెంచవచ్చు.

& కంపోస్ట్ వాడకం వలన నేలలో నీరు నిల్వ చేసుకునే శక్తి కూడా పెరుగుతుంది. అంతేకాక నేలలో సేంద్రీయ పదార్ధ.శాతం గణనీయంగా త్వరగా పెరుగుతుంది. భూమి గుల్లబారి మొక్కల వేర్లు బాగా పెరుగుతాయి. కొబ్బరి భాగాలను ఎక్కువ స్థాయిలో వర్మి కంపోస్ట్ చేయడానికి ప్రతి టన్ను సేంద్రీయ పదార్ధానికి సుమారు రూ. 500/ - ఖర్చు అవుతుంది.

కొబ్బరి సాగులో ఆధునిక సేద్య పద్ధతులు మరియు కొబ్బరిలో అంతర పంటలు

డా. బి. గౌతమ్ మరియు కుమారి. ఎమ్. కల్పన
ఉద్యాన పరిశోధనా స్థానం, ఆంధ్ర ప్రదేశ్ ఉద్యాన విశ్వవిద్యాలయం
అంబాజీపేట (తూర్పు గోదావరి జిల్లా)

మన రాష్ట్రములో కొబ్బరి ఎన్నో శతాబ్దాలుగా పండించబడుతున్నది. మానవ జీవనానికి అవసరమైన ఆహారము, వంటచెరకు, కలప మొదలగు నిత్య అవసరాలను ఇచ్చి కొబ్బరి చెట్టు 'కల్పవృక్షము'గా పేరు పొందినది. పచ్చి కొబ్బరిలో పిండి పదార్థములు (20%), క్రొవ్వు పదార్ధములు (36%), మాంసకృత్తులు (4%), 'సి', 'బి' విటమినులు మరియు కాల్షియం, భాస్వరము మొదలగు పోషక పదార్థములు గలవు. కొబ్బరి నీటికి ఎన్నో ఔషధ విలువలు కూడా ఉన్నాయి. కొబ్బరి నీటిలో చక్కెరలు (4%), మాంసకృత్తులు (0.1%), కాల్షియం, భాస్వరము, సోడియము (105 మి.గ్రా/100 మి.లీ), పొటాషియం (312 మి.గ్రా) మొదలగు ఖనిజ లవణములు ఎక్కువగా గలిగి, మానవ ఆరోగ్య రక్షణకు మరియు ఆహార పానీయముగా ఉపయోగపడును.

కొబ్బరిని ఎక్కువగా పండించే రాష్ట్రాలలో మన రాష్ట్రం ఒకటి. మన రాష్ట్రంలో కొబ్బరి పంట లక్ష హెక్టార్లలో సాగు చేయబడుతోంది. విస్తీర్ణంలో కేరళ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల తరువాత మన రాష్ట్రం 4 వ స్థానంలోను, ఉత్పాదకతలో మొదటి స్థానంలో ఉన్నది. విస్తీర్ణంలో సగానికి పైగా ఉభయగోదావరి జిల్లాలలో, ఉత్తరకోస్తా, కృష్ణ, గుంటూరు, చిత్తూరు జిల్లాలలోను ఉన్నది. ఉత్పాదకతలో మన రాష్ట్రం ముందు ఉన్నా దిగుబడి ఇంకా పెంచడానికి చాలా అవకాశము ఉన్నది. శాస్త్రీయమైన ఆధునిక సేద్య పద్ధతులు పాటిస్తే, కొబ్బరి రైతులు దిగుబడితో పాటు వారి ఆదాయాన్ని కూడా పెంచుకోవచ్చును. ఆచార్య యన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము వారి పరిధిలో వ్యవసాయ పరిశోధన స్థానం, అంబాజీపేటలో గత 50 సంవత్సరములుగా కొబ్బరి పంట మీద విస్తృతంగా పరిశోధనలు జరిగినవి. కొబ్బరిలో మంచి దిగుబడి, నాణ్యత సాధించడానికి తగిన శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను ఈ దిగువ తెలపడమైనది.

వాతావరణం - నేలలు:-

గాలిలో తేమ ఎక్కువగా ఉండే కోస్తా ప్రాంతాలు, వర్షపాతం అధికముగాను, సక్రమంగా ఉండే ప్రాంతాలు అనువుగా ఉంటాయి. సాలీనా వర్షపాతం 1000-2000 మి.మీ. వరకు ఉండాలి. నీటి సదుపాయం, మురుగు వసతి గల సారవంతమైన డెల్టా భూములు ఈ పంటకు చాలా అనుకూలము. నీటి సదుపాయముగల గరప, ఎర్రనేలలు కూడా సాగుకు అనుకూలము. కోస్తా ప్రాంతానికి దూరంగా ఉండు లోతట్టు ప్రాంతాలు కొబ్బరి పెంపకమునకు అనుకూలం కాదు. సగటు ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల సెల్సియస్ కంటే తగ్గినట్లయితే, కొబ్బరి మొక్క పెరుగుదల బాగా తగ్గిపోవును.

<u>*కొబ్బరి రకములు:-*</u> కొబ్బరిలో చాలా రకములు గలవు. మన రాష్ట్రమందలి వాతావరణ పరిస్థితులలో ఈ దిగువ సూచించిన రకములు అధిక దిగుబడినిచ్చుచున్నవి.

1. ఈస్ట్ కోస్ట్ టాల్ (దేశవాళీ): ఈ రకము మన తూర్పు కోస్తా ప్రాంతములలో విస్తారముగా పెంచబడుతున్నది. ఇది సాధారణముగా 7 సంవత్సరములలో కాపునకు వచ్చి సగటున సాలుకు చెట్టు ఒక్కింటికి 75 నుండి 100 కాయలు దిగుబడినిచ్చును. కాయలో 146 గ్రాముల ఎండు కొబ్బరి మరియు 64 శాతము నూనె ఉండును.
2. గౌతమి గంగ: ఈ పొట్టి రకము మన రాష్ట్రంలోని కోనసీమ ప్రాంతంలో కొబ్బరి నీళ్ల కోసం పెంచుతారు. ఈ రకం నాలుగు సంవత్సరాలకే కాపుకు వస్తుంది. కాయలు మధ్య సైజులో బొప్పాయి కాయ ఆకారంలో ఉంటాయి. గెలలు, ఆకులు ఆకుపచ్చగా ఉంటాయి. సగటున సాలుకు 60 కాయలు వరకు దిగుబడి ఉంటుంది. దానిలో ఎండు కొబ్బరి 148 గ్రాములు, 68 శాతం నూనె లభిస్తుంది. చెట్లు పొట్టిగా ఉండును.
3. డబుల్ సెంచరీ (ఫిలిప్పీన్స్ ఆర్డినరీ): ఈ పొడుగు రకము దేశవాళీ కంటె ఎక్కువ దిగుబడినిచ్చు, తూర్పు తీర ప్రాంతంలో సాగుకు అనువైనదిగా తేల్చబడినది. ఈ రకము 1994 సంవత్సరములో విడుదల చేయబడినది. సుమారు 7 సంవత్సరములకు కాపుకొచ్చి సగటున సాలీన 130 కాయలు దిగుబడినిస్తుంది ఈ రకం కాయలు 160 గ్రాముల ఎండు కొబ్బరి మరియు 64 శాతం నూనె కలిగి ఉండును.
4. గోదావరి గంగ (హైబ్రిడ్): మన రాష్ట్రంలో ఈస్ట్ కోస్ట్ టాల్ (దేశవాళీ)ను తల్లి చెట్టుగాను, గంగా బొండంను మగ చెట్టుగాను ఉపయోగించి హైబ్రిడ్ రకాన్ని అంబాజీపేట వ్యవసాయ పరిశోదనా స్థానం శాస్త్రజ్ఞులు రూపొందించారు. ఈ హైబ్రిడ్‌ను 'గోదావరి గంగ' అను పేరుతో మన రాష్ట్రంలో సాగునకు విడుదల చేయబడినది. జాతీయ స్థాయిలో కూడా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో సాగుకు సిఫార్సు చేయబడినది. ఈ రకం నాలుగు సంవత్సరములలో కాపునకు వచ్చి 6 - 7 సంవత్సరాలలో మంచి దిగుబడినిచ్చుట ప్రారంభిస్తుంది. సాలుకు సగటున చెట్టు ఒక్కింటికి 140 కాయలు దిగుబడినిస్తుంది. కాయకు 68 శాతం నూనె కలిగి 150 గ్రాముల కొబ్బరి ఉంటుంది.

ఈ నాణ్యమైన రకముల మొక్కలను, ఉద్యాన పరిశోధన స్థానం, అంబాజీపేట వారిని సంప్రదించి పొందవచ్చును.

<u>సేద్య పద్ధతులు</u>

✿ <u>*కొబ్బరిలో విత్తనపు కాయ ఎంపిక మరియు నారుమడి తయారీ పద్ధతి:-*</u> విత్తనమునకు కొబ్బరికాయలను మంచి లక్షణాలు గలిగిన, ఎంపిక చేసిన తల్లి చెట్లనుండి మాత్రమే సేకరించాలి. విత్తనమునకు ఎంపిక చేసిన తోటలో తల్లి చెట్లకు అధిక దిగుబడి (సగటున 100 కాయలు/సం./చెట్టుకు), కాయ నాణ్యత (ఎండుకొబ్బరి కాయకు 150 గ్రాములు) కలిగి ఉండాలి. తోటలో చెట్ల వయస్సు 15-40 సంవత్సరములు ఉండాలి. తల్లి చెట్లు ఆరోగ్యముగా ఉండి, నిలకడగా అధిక దిగుబడినిచ్చేవిగా ఉండాలి. ఏప్రిల్-మే మాసాల్లో చెట్టుపై పూర్తిగా బాగా తయారయిన కాయలను (12 నెలల వయస్సు) మాత్రమే విత్తనమునకు సేకరించాలి. విత్తనపు కాయలను 20 రోజులు నీడలో ఆరబెట్టి జూన్ మాసంలో నారుమడిలో నాటుకోవాలి.

✿ <u>నారుమడి తయారీ :-</u> మురుగునీరు పోయే వసతి గల తేలికపాటి మెరక భూములు నారుమడి తయారీకి అనుకూలము. వర్షాకాలములో నీరు నిలుచు బరువైన భూములలో, ఎత్తైన నారుమడిని తయారుచేసుకోవాలి. పొడవైన నారుమడిలో వరుసల మధ్య 30 సెం.మీ., వరుసలో రెండు కాయల మధ్య 10-15 సెం.మీ. దూరములో నాటి, తరువాత తేమ ఆరకుండా తరచుగా నీరు కట్టాలి. కలుపు మొక్కలను నివారించుకోవాలి. పురుగులు, తెగుళ్ళను సస్యరక్షణ చర్యలతో నివారించాలి. సాధారణంగా నాటిన 2 నెలలలో విత్తనము మొలకెత్తును. మొలక శాతము 65-70 ఉండును.

✿ <u>కొబ్బరి మొక్కల ఎంపిక మరియు నాటు పద్ధతి:-</u> కొబ్బరిలో మంచి దిగుబడిని నిలకడగా పొందాలంటే నాణ్యమైన మొక్కలను ఎంపిక చేసుకొని, నాటుకోవాలి. నారుమడిలో ముందుగా మొలక వచ్చి, ఎక్కువ ఆకులు గలిగి, మొదలు లావుగా ఉండి (10 సెం.మీ) ఆకులు త్వరగా నిడివడే లక్షణాలు గల మొక్కలు నాణ్యమైనవిగా అనుకోవచ్చు. ఈ లక్షణాలు గల మొక్కలను ఎంపిక చేసుకోవాలి. మొక్కలు ఆరోగ్యంగా ఉండి ఏ విధమైన చీడపీడలు లేకుండా ఉండాలి. 1 - 1/2 సం. వయస్సు గలిగిన మొక్కలను మాత్రం తోటలో నాటడం మంచి పద్ధతి. సాధారణంగా వర్షాకాలం వచ్చే ముందే అంటే ఏప్రియల్ - మే మాసాలలో గోతులను తీసి ఉంచేయోవాలి. మొక్కకు, వరుసకు మధ్య (ఎటువైపునయినా) 8 మీటర్ల దూరం ఉండేలా గోతులను తీసి ఉంచుకోవాలి. ఎకరానికి 60 మొక్కలు చొప్పున నాటుకోవచ్చును. 1 × 1 × 1 మీ. పరిమాణం గల గోతులను తీసికొని, ఎండాకాలంలో బాగా ఆరనివ్వాలి. జూన్ - జూలై మాసాలలో తొలకరించాక, గోతిని మంచి మట్టితో/ ఒండ్రు మట్టి మరియు బాగా చివికిన పశువుల ఎరువు (25 కిలోలు) + 500 గ్రాముల సూపర్ ఫాస్ఫేట్‌తో నింపుకోవాలి. ఎంపిక చేసిన కొబ్బరి మొక్కను గోతి మధ్యలో ఉంచి, మట్టితో నింపి, మట్టిని గట్టిగా తొక్కి, వెంటనే పలచగా నీరు పెట్టుకోవాలి.

✿ <u>నీటి యాజమాన్యము:-</u> తేమ ఆరకుండ, భూమి, స్వభావాన్ని, వాతావరణాన్ని బట్టి కొబ్బరి చెట్లకు నీరు సక్రమముగా అందించాలి. డెల్టా ప్రాంతాలలో నీటిని తోటలలో పారించే పద్ధతిని పాటించబడుతుంది. అయితే, ఈ పద్ధతిలో సేద్యపు నీరు ఎక్కువగా వృధా అయి, తెగుళ్ళు కూడా తొందరగా వ్యాపించవచ్చును. చెట్లు చుట్టూ పళ్ళెము చేసి 'బేసిన్ పద్ధతి ద్వారా' నీటిని అందించుట మంచిది. డ్రిప్పు పద్ధతి ద్వారా నీటిని తోటలకు అందించడము ద్వారా నీటిని బాగుగా పొదుపు చేయవచ్చును. నల్ల భూములలో 20 రోజులకు, తేలికపాటి ఎర్రభూములలో 10 రోజులకు నీరు తప్పక అందించాలి. తేలిక భూములలో వేసవి మాసాల్లో 5 - 7 రోజులకొకసారి తడినీయక తప్పదు. నీటి ఎద్దడికి గురికాకుండా కొబ్బరి తోటలలో జాగ్రత్త పడాలి. నీటి ఎద్దడి వలన పిందెరాలుడు, కాయ యొక్క పరిమాణం తగ్గిపోవడం జరుగుతుంది.

✿ <u>నీటి ఎద్దడి లక్షణాలు, ప్రభావం:-</u> వేసవి మాసాల్లో సగటున కాపుకాసే చెట్టుకు రోజుకు సుమారు 50 - 60 లీటర్ల వరకు చెట్టుకు సేద్యపు నీరు అవసరమవుతోంది. భూగర్భ జలాలు అడుగంటడంతో రైతులు సిఫార్సు చేసిన మేరకు నీరు కొబ్బరి తోటలకు అందించలేకపోతున్నారు. ఫలితంగా కొబ్బరి తోటలు నీటి ఎద్దడికి గురి అవుతున్నాయి. ఈ నీటి ఎద్దడి వలన తోటలలో ముదురు చెట్ల క్రింద వరుస ఆకులు వాడి వేలాడడం, పూత కొద్దిగా వచ్చుట, పిందె ఎక్కువగా రాలడం వంటి లక్షణాలు కనబడుతాయి. ఈ నీటి ఎద్దడి వలన కొత్త ఆకులు ఏర్పడడం తగ్గుతుంది. పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండి వేడిగాలులు సోకే వేసవి మాసంలో పూల ఫలదీకరణ

తగ్గి, పిందె కట్టడం కూడా బాగా తగ్గుతుంది. అంతేకాక కొబ్బరి దిగుబడి, కాయ సైజు, కొబ్బరి నాణ్యత కూడ తగ్గుతాయి. అందువలన, వేసవి మాసాల్లో, చెట్టు పళ్లెంలో కొబ్బరి డొక్క లేదా కొబ్బరి ఆకు లేదా కొబ్బరి పొట్టును పరచి, తేమను నిల్వఉంచేలా చేసుకోవాలి.

✿ <u>ఎరువుల యాజమాన్యం:-</u> కొబ్బరి తోటలలో చెట్లపై సంవత్సరం పొడవున పూత, పిందె, ఎదిగే కాయలు ఉ ంటాయి. పూత, పిందె పెరుగుటకు మొక్క నేల నుండి సాలీనా అధిక మోతాదులో ముఖ్య పోషకములను గ్రహిస్తుంది. సంవత్సరము పొడవున, కొబ్బరి చెట్టు నేలలో పోషకములను గ్రహిస్తుంది. కావున సంవత్సరము పొడవున, కొబ్బరి చెట్టు నేలలో పోషకములను గ్రహిస్తుంది. కావున సంవత్సరము పొడవున, కొబ్బరి చెట్టుకు నేలలో పోషకాలు లభ్యమయేలా చూడాలి. కొబ్బరిలో అధిక దిగుబడులు సాధించడానికి ప్రధాన పోషకాలు అయిన నత్రజని, భాస్వరము, పొటాష్ ముఖ్యపాత్ర వహిస్తుంది. కనుక కొబ్బరితోటలలో మంచి దిగుబడి, నాణ్యత సాధించాలంటే సేంద్రీయ మరియు రసాయన ఎరువుల ద్వారా ప్రతి ఏటా పోషకాలను తప్పనిసరిగా అందించాలి.

<u>కొబ్బరిలో ముఖ్య పోషకములు – పాత్ర</u>

✿ <u>నత్రజని:-</u> కొబ్బరిలో లేత మొక్కల ఎదుగుదలకు, త్వరగా పొత్తు రావడానికి నత్రజని ముఖ్యపాత్ర వహిస్తుంది. కాపు వచ్చిన చెట్లలో నత్రజని, పొటాష్‌తో కలిపి సరైన పాళ్లలో వేస్తే దాదాపు 28 శాతం కాయ దిగుబడి పెరిగిందని పరిశోధనల్లో తేలింది.

✿ <u>భాస్వరం:-</u> లేత కొబ్బరి మొక్కలలో మొదలు లావుగా ధృడంగా తయారవడానికి, ఎక్కువ ఆకులు ఏర్పడాటానికి ఈ భాస్వరం ఉపయోగపడుతుంది. అందువలన మొక్కలు పొలంలో నాటేటపుడు బాగా చివికిన పశువుల ఎరువుతో పాటు భాస్వరం 250 గ్రాములు మట్టితో కలిపి, సూద మొక్కను నాటినట్లయితే మొక్కలు ధృడంగా పెరిగే అవకాశం ఉంటుంది. కాపుకు వచ్చిన చెట్లకు భాస్వరాన్ని, నత్రజని, పొటాష్ ఎరువులతో కలిపి వేసినపుడు వేరు బాగా తొడిగి భూమిలో ఉండే నత్రజనిని పీల్చుకోవడానికి తోడ్పడుతుంది.

✿ <u>పొటాష్:-</u> కొబ్బరి తోటలలో అతి ముఖ్యమైన స్థూలపోషక పదార్థం పొటాషియం. దీనివల్ల మొక్కలు త్వరగా కాపుకు వస్తాయి. పొత్తుల సంఖ్య పెరిగి, బంతులలో ఫలదీకరణ సవ్యంగా జరిగి, కాపు నిలబడడానికి అవకాశము కలుగుతుంది. కాయలలో కొబ్బరి, నూనె దిగుబడి బాగా పెరుగుతుంది. పొటాష్ కారణంగా మొక్కలు చీడపీడలను, నీటి ఎద్దడిని తట్టుకునే శక్తిని కలిగి ఉంటాయి.

<u>కొబ్బరిలో ప్రధాన పోషక లోప లక్షణాలు:</u>

1. నత్రజని లోపం చిన్న వయసు గల మొక్కల్లోనే అధికంగా ఉంటుంది. మొక్క పెరుగుదల ఆగిపోతుంది. ముదర ఆకులు పసుపుగా మారిపోతాయి.

2. భాస్వరం లోపం వలన పొత్తులు రావటంలో ఆలస్యం అవుతుంది. అంతేకాక కాయలు పక్వానికి రావు.

3. పొటాష్ లోపించినపుడు ముఖ్యంగా కింది ఆకులలో ఈనెల కిరుప్రక్కల ఉండే ఆకుభాగంపై అక్కడక్కడ లేత ఆకుపచ్చ రంగు మచ్చలు ఏర్పడి, క్రమంగా అవి పెద్దవై, నారింజ, పసుపు రంగుకు మారి, తరువాత గోధుమ రంగు లేదా తుప్పురంగు మచ్చలుగా ఏర్పడతాయి. ఆకులు క్రమంగా పసుపుబారతాయి. చెట్లు పొట్టిగానూ, తలకట్టు ఆకులు చిన్నవిగా ఉంటాయి. చెట్లు ఆలస్యంగా కాపునకు వస్తాయి. కాయలు తక్కువగాను, చిన్నవిగాను ఉంటాయి. దెయ్యపు కాయలు, తట్టుకాయలు ఏర్పడడానికి పొటాష్ లోపం ముఖ్యకారణం.

4. నత్రజని, పొటాష్ వంటి ముఖ్యమైన పోషకాలు నేలలో లోపించినపుడు, పూత నిలవక పిందె సరిగా కట్టదు. లేదా కట్టిన పందెలో బలము లేక పిందె రాలటం గమనించవచ్చు.

✿ <u>*కొబ్బరి తోటలలో వాడవలసిన ఎరువుల వివరాలు:-*</u> నాటిన 1 సంవత్సరము నుండి, సిఫార్సు చేసిన మోతాదులలో ఎరువులు వాడవలయును. వేపపిండి, పశువుల ఎరువు, వర్మికంపోస్ట్ వంటి సేంద్రీయ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువుల వాడకం చాలా లాభదాయకంగా ఉంటుంది. దిగుబడులు నిలకడగా ఉంటాయి.

1 - 4 సంవత్సరముల వయస్సు చెట్లకు : 1/2 కిలో యూరియా + 1 కిలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ + 1 కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్ + 20 కిలోల పశువుల ఎరువు/సం./చెట్టుకు. అదేవిధముగా 5 సంవత్సరములు వయస్సు మించిన కాపుకాయు చెట్లకు : 1 కిలో యూరియా + 2 కిలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ + 2 1/2 కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్ + 25 కిలోల పశువుల ఎరువు లేదా 2 కిలోల వేపపిండి /సం./చెట్టుకు వేయాలి.

✿ <u>*ఎరువులు వేయు పద్ధతి:-*</u> ఎరువులను సక్రమమున పద్ధతిలో చెట్టు పళ్ళెములో వేసినపుడే, అవి నేలలో ఇంకి, వేర్లు గ్రహించడానికి వీలు పడుతుంది. ఎరువులను రెండు సమభాగములలో జూన్ - జూలై మరియు సెప్టెంబర్ - అక్టోబర్ మాసాల్లో రెండు దఫాలుగా వేసుకోవాలి. చెట్టు కాండమునకు 3 అడుగుల దూరంలో చుట్టూ గాడిచేసి, ఎరువులను చల్లి, మట్టితో కప్పి వెంటనే నీరు కట్టాలి. మొక్కలకు ఉప్పువేయుట, వేర్లను నరికివేయుట మొదలగనవి శాస్త్రీయమైన పద్ధతులు కావు. ఈ చర్యలవలన చెట్లుకు హాని కలుగుతుంది.

✿ <u>*అంతర సేద్యము:-*</u> కొబ్బరి వరుసల మధ్య ఉన్న ప్రదేశాలను సంవత్సరానికి రెండుసార్లు అంటే తొలకరిలోను, రెండవ విడత వర్షాకాలం తరువాత శుభ్రంగా దున్నుకోవాలి. తద్వారా కలుపుమొక్కలను నివారించవచ్చు. ఈ ప్రదేశాలలో అనేక అంతర పంటల సాగుద్వారా, అదనపు ఆదాయాన్ని పొందవచ్చు.

✿ <u>*కొబ్బరిలో సేంద్రీయ ఎరువుల పాత్ర:-*</u> కొబ్బరి మొక్క నేలనుండి అనేక ముఖ్య పోషకాలును ఉదాహరణకు పొటాషియం, నత్రజని, భాస్వరము, కాల్షియం మరియు మెగ్నీషియం హెచ్చు మోతాదులలో పీల్చుకొనును. కొబ్బరి తోటలలో దిగుబడి స్థిరముగా ఉండడానికి సేంద్రీయ ఎరువులు ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ ఎరువులు మట్టిలో మెల్లగా కుళ్లి పోషకాలను విడుదల చేస్తాయి. చాలా రకముల సేంద్రీయ ఎరువులను రైతులు తక్కువ పెట్టుబడితో సులభముగా వారే వారి తోటలలో తయారుచేసుకొనవచ్చును. ఒక హెక్టారు కొబ్బరి తోటనుండి ఉత్పత్తి అయిన సుమారు 16 టన్నుల సేంద్రీయ పదార్థములు (కొబ్బరి ఆకు, డొలకలు, డొక్క మొదలగునవి) వ్యర్థమగుచున్నవి అని పరిశోధనల అంచనా.

ఈ వ్యర్థపదార్థములను కంపోస్ట్‌గా మార్చుకొని, చక్కని సేంద్రీయపు ఎరువుగా తయారుచేసుకొనవచ్చును. సేంద్రీయపు ఎరువులు వాడుతూ, సిఫార్సులో కేవలం 50 శాతం రసాయనిక ఎరువుల వాడితే సరిపోతుంది.

<u>సేంద్రీయ ఎరువుల వలన ఉపయోగాలు:</u>

1. ముఖ్యముగా తేలిక నేలల్లో తేమను ఎక్కువ కాలము ఉండునట్లు చేయును.
2. భూమిలో ముఖ్యపదార్థమైన సేంద్రీయ కర్బనమును ఎక్కువ చేయును.
3. భూమిలో సూక్ష్మజీవుల సంతతి పెంచి, తద్వారా మట్టిలో మొక్కల వేర్లను పోషకాల లభ్యత ఎక్కువచేయును.
4. భూమిలో అధిక మోతాదులో ఉన్న లవణములను చౌడును తగ్గించును.
5. భూమి యొక్క భౌతిక లక్షణములను అభివృద్ధి పరచును.

సేంద్రీయపు ఎరువులను కొబ్బరి తోటల్లో ప్రతి సంవత్సరము వాడుట వలన భూమిలో లభ్యమగు పోషకాలు క్రమేపీ పెరిగి మొక్కలు బాగుగా పెరుగుటకు సహాయపడును. తద్వారా భూమియొక్క ఆరోగ్యము కూడా కాపాడబడును.

<u>కొబ్బరి తోటలలో ఉపయోగపడు సేంద్రీయ ఎరువులు :</u>

1. వర్మికంపోస్ట్ :- కొబ్బరి తోటలలో వ్యర్థపదార్థాలైన ఎండు ఆకులను 'యుడ్రిలస్' అనే వానపాముల ద్వారా (ఆవు పేడ మరియు ఆకులు 1 : 1 నిష్పత్తిలో) వర్మికంపోస్ట్‌ను తయారుచేయవచ్చును. 10 కిలోల సేంద్రీయ పదార్థములకు 50 వానపాముల చొప్పున వాడవచ్చును. 2 - 3 నెలల్లో సేంద్రీయ పదార్థము కుళ్లి చక్కని వర్మికంపోస్ట్‌గా తయారగును. ఈ కంపోస్ట్ ఎరువలో సుమారు 1.8% నత్రజని, 1% భాస్వరం, 0.16% పొటాషియం మొదలగు పోషకములు ఉండును. మరియొక పద్ధతిలో కంపోస్ట్‌ను కొబ్బరిచెట్టు చుట్టూ గాడిచేసి, గాడిలో కొబ్బరి ఆకులకు వానపాములను చేర్చి, గాడిలోనే ఎరువుగా మార్చుకొనవచ్చును. ఈ పద్ధతిలో సుమారు 90 రోజులలో ఎరువు తయారగును.

2. కొబ్బరి పొట్టు కంపోస్ట్ :- పొట్టును కుళ్లించు ప్లూరోటస్ అను శిలీంధ్రము పొడిని (0.2%) ఉపయోగించి, సున్నము (5%), యూరియా (0.5%), రాక్ ఫాస్ఫేట్ (0.5%) మరియు ఆవుపేడ కలిపి కొబ్బరి పొట్టునుంచి ఎరువు తయారుచేసుకొనవచ్చును. సుమారు 2, 3 నెలల్లో కంపోస్ట్ ఎరువు తయారగును. ఈ ఎరువునందు సుమారు 1.2 - 1.8% నత్రజని, 0.1 - 0.22% భాస్వరం, 0.1 - 0.4% పొటాషియం మొదలగు పోషకములుండును. ఈ ఎరువును కొబ్బరి చెట్టుకు 20 - 25 కిలోల వరకు వాడవచ్చును.

3. పచ్చిరొట్ట ఎరువులు :- పచ్చిరొట్ట ఎరువులైన జనుము, జీలుగ, పిల్లిపెసర, బొబ్బర్లు (అలసంద) తొలకరి వర్షాలు పడగానే పెంచి, సుమారు 2 నెలలు తరువాత దుక్కిలో బాగుగా కలియదున్నాలి. ఈ పచ్చిరొట్ట పైరుల వలన భూమిలో నత్రజని (6-7%), భాస్వరం (1-2%) మరియు పొటాష్ (4-5) మొదలగు ముఖ్యపోషకాలు చేరుతాయి. ఇవే కాకుండా అనేక సూక్ష్మ పోషకాలు కూడా మొక్కలకు లభ్యమవుతాయి.

4. చిక్కటి సేంద్రీయపు ఎరువులు :- వేపపిండి, గానుగపిండి, వేరుశనగపిండి మొదలగు సేంద్రీయపు ఎరువులలో 3-8% వరకు నత్రజని, 1-2% భాస్వరం మరియు పొటాష్ ఉంటాయి. వీటిని కూడా సేంద్రీయపు ఎరువులుగా చెట్టుకు 2-5 కిలోల చొప్పున వాడవచ్చును.

5. స్థూల సేంద్రీయపు ఎరువులు :- కంపోస్ట్ ఎరువు, పశువుల ఎరువు, కోళ్ల ఎరువు, మేక లేక గొర్రెల ఎరువు మొదలగు స్థూల సేంద్రీయపు ఎరువుల్లో పోషకపు విలువలు తక్కువగాయున్నను, మిగిలిన లాభాలు ఎన్నో ఉన్నాయి. ఈ ఎరువులు మట్టిలో కలిసి భూమిని గుల్లబార్చి, తేమ ఎక్కువగా భూమిలో ఇంకేలా చేస్తాయి. ఈ ఎరువులో సుమారు 1-2 నత్రజని, 0.5 భాస్వరం మరియు 1% పొటాషియం కలిగి ఉంటాయి.

కొబ్బరిలో అంతర పంటల సాగు వలన లాభాలు :

1. కొబ్బరిలో అంతర పంటలు సాగు చేయుట వలన పెక్కు లాభములు గలవు. సాధారణంగా ఇతర వాణిజ్య పంటలు మాదిరిగా కొబ్బరిలో కూడా మార్కెట్లో ధరలు మారుతూ ఉంటాయి. కొబ్బరి ఆధారిత పరిశ్రమలు అంతగా అభివృద్ధి చెందకపోవడము, దేశ విదేశములలో కొబ్బరి నూనె ధరల మార్పుల వలన కొబ్బరి ధరల్లో మార్పులు కలుగుతున్నాయి. కాబట్టి కొబ్బరిని ఏకపంటగా కాక, అంతరపంటల సాగు ద్వారా రైతులు సుమారు ఎకరానికి రూ. 10,000 - 15,000/- వరకు అదనపు ఆదాయాన్ని కొబ్బరితో పాటు పొందవచ్చు.

2. అంతర పంటల సాగు ద్వారా కొబ్బరి దిగుబడులు మరియు ఆదాయము స్థిరంగా ఉంటాయి.

3. కొబ్బరి వరుసల మధ్య సుమారు 4-5 మీటర్ల విస్తీర్ణం ఖాళీగా ఉండి ఎక్కువ కలుపు మొక్కలు పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి అంతర పంటలు సాగు చేయుట వలన ఈ కలుపు మొక్కలను అదుపులో ఉంచవచ్చు.

4. సహజ వనరులైన భూమిని, నీరును, సూర్యరశ్మిని సమర్థవంతముగా వినియోగించుకోవచ్చు.

ఏక వార్షిక, బహు వార్షిక పంటల వివరములు:

- *ఏక వార్షిక పంటలు:-* 5 సంవత్సరములలోపు వయస్సు గల లేత కొబ్బరి తోటలలో, గాలి, వెలుతురు బాగా ఉంటాయి. ఈ పరిస్థితులలో కొబ్బరి బాగా కాపుకి వచ్చే వరకు ఏక వార్షికములైన పసుపు, అల్లం వంటి వాణిజ్య పంటలు, కంద, చేమ, కాబేజి, కాలీఫ్లవర్, చిక్కుళ్ళు, తీగజాతి కూరగాయలు, మిరప, వంగ, బెండ మొదలైన కూరగాయపంటలు, అపరాలు, వేరుశనగ మొదలైన పంటలను పండించవచ్చును.

- *బహు వార్షిక పంటలు:-* 20 సంవత్సరములు మించిన కొబ్బరి తోటలలో బహు వార్షికములైన, అరటి, కోకో, మిరియం, అనాస, బొప్పాయి, హెలికోనియా వంటి వాణిజ్యపరమైన పూలమొక్కలు మొదలైన పంటలు పండించుకోవచ్చు. వీటి ద్వారా నాటిన 2-3 సంవత్సరములలో స్థిరమైన ఆదాయం కొబ్బరితో పాటు పొందవచ్చు.

  నీటి వసతి ఎక్కువగా లేని తేలిక నేలలే అనగా ఎర్రగరప, ఇసుక నేలలో కేవలం వర్షాకాలంలో మాత్రమే భూమిలో తేమ నిలిచి ఉంటుంది. కాబట్టి తొలకరిలో త్వరగా ఏపుగా పెరిగే చిక్కుళ్ళు, వేరుశనగ, మొక్కజొన్న వంటి పంటలను సాగుచేసుకొనవచ్చును. వర్షాధారపు తోటలలో పచ్చిరొట్ట అనగా జనుము, పిల్లిపెసర, జీలుగ మొదలైనవి సాగు చేయుట ద్వారా భూమిని సారవంతము చేసి నీరు ఇంకేలా చేయవచ్చును. కొబ్బరికి ఎరువులు

వాడుతూ, అంతరపంటలకు కూడా, అదనముగా పంటను బట్టి ఎరువులు అందించాలి. ఈ జాగ్రత్త రైతులు పాటించాలి. లేదా కొబ్బరిలో దిగుబడి తగ్గే అవకాశము ఉంటుంది.

కొబ్బరి తోటలలో ఇతర సమస్యలు – నివారణ:

1. *పిందె రాలుడు:-* ముఖ్యంగా కొత్తగా కాపు పట్టిన లేత తోటలలో 8 - 10 సంవత్సరముల వయస్సులో పిందెలు రాలడం సహజంగా గమనిస్తూ ఉంటాము. అయితే, ఈ రాలుడు ఎక్కువయినపుడు నివారణ చర్యలు చేపట్టాలి. ఇతర కారణములయిన పొటాష్ లోపం, నీటి ఎద్దడి, హార్మోన్ల లోపాలు కూడా పిందెరాలుడుని ఎక్కువ చేస్తాయి. కొన్ని పురుగుల తాకిడి ఉదాహరణకు పొలుసు, పిండి పురుగులు, ఇరియోఫిడ్ నల్లి వలన కూడా అప్పుడప్పుడూ పిందె రాలడం గమనించవచ్చు. పిందెరాలుడు నివారణఖు సిఫార్సు చేసిన మోతాదులో పొటాష్ ఎరువు వాడాలి (2 1/2 కిలోలు/చెట్టుకి) తోట బెట్టకు గురి కాకుండా నీరు సక్రమంగా కడుతూ ఉండాలి. ఈ పద్ధతుల వలన చాలావరకు పిందె రాలుడుని కొబ్బరిలో మనం తగ్గించవచ్చు. పురుగుని గుర్తించితే, తగిన సస్యరక్షణ చర్యలు పాటించాలి. ఎలుకలు, ఉడతలు కూడా పిందెలను ఆశించి, పిందె రాలేలా చేస్తాయి. మొవ్వులో అపుడపుడూ 'రోబోన్' అనే ఎలుకల మందు ఉంచడం ద్వారా ఎలుకలను నివారించవచ్చు.

2. *తట్టుకాయలు:-* తోటలో అక్కడక్కడ కొన్ని చెట్లకు మాత్రం గెలలో కొన్ని కాయలు గాని, కొన్ని గెలలు కానీ దెయ్యపు కాయలను ఇస్తూ ఉంటుంది. ఈ కాయలు ఎదుగుదల లేక, చాలా చిన్నవిగా ఉండిపోతాయి. లేదా కొన్ని కొబ్బరికాయలు మామూలు పరిమాణంతో ఉండి లోపల కొబ్బరి మాత్రం ఏర్పడదు. రైతులు వీటిని దెయ్యపు/తట్టుకాయలు అని పిలుస్తుంటారు. ఈ లక్షణాలు బోరాన్ లేక పొటాష్ ధాతులోపం వలన ఏర్పడతాయి. బోరాన్ లోపం వలన మొవ్వు ఆకులు కూడా విడవక, ముద్దగా మొవ్వులోనే ఉండిపోతాయి. ఇలాంటి చెట్లకు మాత్రం చెట్టుకు 100 గ్రాముల బోరాక్స్ అనే పొడిని చెట్టు పళ్ళెంలో వేసి నీరు కట్టాలి. తద్వారా తట్టుకాయలను నివారించవచ్చును. సిఫార్సు చేసిన మోతాదులో పొటాష్ ఎరువుల వాడి (చెట్టుకు 2 1/2 కిలోలు) కాయ పరిమాణము మరియు కాయలో కొబ్బరిని పెంచవచ్చును.

జీవ నియంత్రణ పద్ధతుల ద్వారా కొబ్బరిని ఆశించు తెగుళ్ళ యాజమాన్యం

డా. బి.శ్రీనివాసులు, ప్రిన్సిపల్ సైంటిస్ట్
ఉద్యాన పరిశోధనా స్థానం, ఆంధ్ర ప్రదేశ్ ఉద్యాన విశ్వవిద్యాలయం
అంబాజీపేట (తూర్పు గోదావరి జిల్లా)

భారతదేశపు కొబ్బరి పంట ఉత్పత్తిలో 90 శాతం భాగస్వాములైన రాష్ట్రములు కేరళ, తమిళనాడు, కర్నాటకలతో పాటు ఆంధ్రప్రదేశ్ కూడ ప్రాముఖ్యమైనది. ఆంధ్రరాష్ట్రములో ఉభయగోదావరి జిల్లాలు, శ్రీకాకుళము, విజయనగరము, విశాఖపట్నం మరియు చిత్తూరు జిల్లాల సముద్ర తీరప్రాంతములకే పరిమితమనుకొన్న కొబ్బరి పంట ఇటీవల కాలములో నీటి వసతి కల్పించగలిగిన మెట్ట ప్రాంతములకు గూడ విస్తరించుట విశేషము. కొబ్బరిని ఆశించు తెగుళ్ళలో బూజు జాతి శిలీంధ్రముల వలన కలుగు గానోడెర్మా (ఎర్రలక్క), నల్లమచ్చ మరియు మొవ్వుకుళ్ళు, కాయకుళ్ళు తెగుళ్ళు ముఖ్యమైనవి.

కొబ్బరిని ఆశించు గానోడెర్మా తెగులు:-

కొబ్బరి తోటలను ఆశించు తెగుళ్ళలో గానోడెర్మా తెగులు ముఖ్యమైనది మరియు చాలా ప్రమాదకరమైనది. దీనిని సిగ తెగులు, ఎర్రలక్క తెగులు, బంకకారు తెగులు, పొట్టులక్క తెగులు అని కూడా అంటారు. ఈ తెగులు నల్ల నేలలో కంటె తేలిక నేలల్లోని కొబ్బరి తోటలలో ఎక్కువగా కనబడుతుంది. వ్యాప్తి కూడా తేలిక నేలల్లో విస్తారంగా ఉంటుంది. వర్షపాతం ఎక్కువగా ఉన్న సంవత్సరాలలో వ్యాధి వ్యాప్తి తక్కువగా ఉండటం గమనించవచ్చు. సాధారణంగా నవంబరు నుండి జూన్ వరకు ఉండే వాతావరణ పరిస్థితులు ఈ తెగులు వ్యాప్తికి దోహదపడుతుంటాయి. ఈ తెగులు తీవ్రత మరియు తెగులు వ్యాప్తి నీటి ఎద్దడి అధికముగా ఉండు తోటలలో ఎక్కువగా ఉంటుంది. సాధారణముగా రైతులు, కొబ్బరి చెట్ల వేర్లను నరికివేయడం చేస్తూ ఉంటారు. అలా చేయరాదు. కొబ్బరి వేర్లు నరికివేయడం వలన వేర్లు గాయము ఏర్పడి నేలలో ఉండే గానోడెర్మా తెగులు కలుగచేయు శిలీంధ్రబీజాలు గాయమైన వేర్లద్వారా చెట్లను ఆశించడం జరుగుతుంది.

గానోడెర్మా తెగులు లక్షణాలు:-

గానోడెర్మా తెగులు నేలలో ఉండే బూజు జాతి శిలీంధ్రబీజముల వలన కొబ్బరికి సోకుతుంది. గానోడెర్మా తెగులు తొలుత భూమిలో నుండు వేర్లను ఆశించును. ఈ దశలో మనము తెగులును గమనించలేము. అధికశాతం వేర్లు కుళ్ళిన తరువాత కాండములోకి వ్యాపించి కణాలు పూర్తిగా కుళ్ళేలా చేస్తుంది. అయితే ఈ కుళ్ళు భూమిలోను, కాండములోను అంతర్గతమవడం వలన బయటకు కనిపించదు. క్రమక్రమముగా ఈ తెగులు వేర్లనుండి కాండములోనికి ప్రవేశించును. ఈ దశలో కాండము మొదలు చుట్టూ ఉన్న చిన్న చిన్న పగుళ్ళ నుండి ముదురు గోధుమ రంగు నుండి తెలుపు వర్ణం కలిగిన చిక్కటి జిగురు వంటి ద్రవం కారడం గమనించవచ్చు. కాండములోని కణసముదాయం పూర్తిగా కుళ్ళిపోవడం వలన చెట్టు అవసరమైన నీరు, పోషక లవణాలను భూమి నుండి తీసుకోలేకపోతుంది. ఈ దశలో కాండము మొదలు చుట్టూ ముందు చిన్న చిన్న పగుళ్ళ ద్వారా జిగురు కారును. ఈ బంక కారుట క్రమేణా పైకి

వ్యాపించును. తెగులు సోకిన చెట్టు ఆకులు పసుపు వర్ణమునకు మారి వడలిపోయి గోధుమ వర్ణానికి మారుతాయి. కొత్త ఆకులు ఆలస్యముగా రావడమువలన తెగులు సోకిన చెట్టుపై ఆకుల సంఖ్య తక్కువగా ఉండటం గమనించవచ్చు. అదే విధముగా ఆకు పరిమాణము కూడా తగ్గిపోతుంది.

తెగులు సోకిన కొబ్బరి మొక్కలలో పుష్పాల సంఖ్య బాగా తగ్గిపోవడమే కాకుండా మగ పుష్పాల సంఖ్య పెరిగి ఆడ పుష్పాల సంఖ్య బాగా తగ్గిపోతుంది. పిందెలు, కాయలు రాలడము కూడా ఈ తెగులు యొక్క లక్షణము. ఈ తెగులు ఆశించిన కొబ్బరి చెట్టు వేర్లను గమనించినట్లయితే పూర్తిగా కుళ్ళిపోయి నలుపు రంగులో మారడం చూడవచ్చు. తెగులు తీవ్రతగా ఉన్న చెట్లలో సుమారు 70 శాతం వేర్లు కుళ్ళిపోయి ఉంటాయి. కొత్త వేర్లు పుట్టవు. ఏ మాత్రము అశ్రద్ధ చేసినను తెగులు తీవ్రమయి చెట్టు ఆకులు పసుపు వర్ణంలోకి మారి వడలి వ్రేలాడిపోవు దశకు చేరును. తరువాత మొవ్వు భాగం మొత్తం వడలి చెట్టు ఎండిపోతుంది. ఈ లక్షణము గానోడెర్మా తెగులుగా గుర్తించాలి. పిమ్మట ఈ ఎండిపోయిన కొబ్బరి ఆకులు రాలిపోవడము జరుగుతుంది. కొబ్బరి ఆకులు పూర్తిగా రాలిపోవడం వలన కాండము మొండిగా తయారై చెక్కిన పెన్సిల్ మొన మాదిరిగా అగుపిస్తుంది. తదుపరి 5, 6 మాసములలో చెట్టు చనిపోవును. కొన్ని సమయాలలో తెగులు సోకి చివరి దశలో ఉన్న చెట్ల మొదళ్ళపై పుట్టగొడుగులు మొలచును. ఈ పుట్టగొడుగుల పై భాగము లక్క రంగులో ఉండును. క్రింది భాగము తెలుపు లేక బూడిద రంగులో ఉండును. ఈ భాగమును శ్రద్ధగా చూసినచో లక్షలాది సూక్ష్మరంధ్రములు కనిపించును. వీటి నుండి కోట్ల కొలది తెగులు కలిగించు శిలీంధ్రము యొక్క బీజములు బయల్పడి గాలి ద్వారా వ్యాప్తి చెందును. తడికి ఇవి మొలకెత్తి శిలీంద్రమును పెంచి దగ్గరలో ఉన్న కొబ్బరి వేర్లను తెగులుకు గురిచేయును. అందుచేతనే ఈ గానోడెర్మా తెగులును పుట్టగొడుగులు ఏర్పడువరకు రానిచ్చుట అత్యంత ప్రమాదకరము. బలమైన గాలులు వీచినపుడు ఈ గానోడెర్మా తెగులు సోకి చనిపోయిన చెట్లు, అడుగు భాగములో విరిగి పడిపోవడం కొబ్బరి తోటలలో గమనిస్తూ ఉంటాము. ఈ పడిపోయిన కొబ్బరి దుంగలను గమనించినపుడు దుంగల లోపలి భాగము కుళ్ళిపోయి గుల్లమాదిరి ఉండటము కూడా గమనించవచ్చు.

<u>గానోడెర్మా తెగులు నివారణకు జీవ నియంత్రణ పద్ధతులతో కూడిన సమగ్ర యాజమాన్య పద్ధతులు:-</u>

1. తోటలో గానోడెర్మా తెగులు లక్షణాలు గమనించిన వెంటనే తెగులు ఉన్న ప్రాంతమును ఒక మీటరు లోతు, 50 సెం.మీ. వెడల్పు గల గోతిని త్రవ్వి తెగులు సోకిన చెట్ల నుండి వేరు చేయాలి. ఈ విధముగా చేయడం వలన తెగులు సోకిన చెట్టు వేర్లు వద్ద ఉన్న తెగులు కలుగచేయు శిలీంధ్రబీజాలు ఆరోగ్యవంతమైన చెట్టువద్దకు చేరజాలవు.
2. తోటలోని చనిపోయిన మరియు తెగులు ఎక్కువగా సోకిన చెట్లను వేర్లతో సహా పెకలించి తగులబెట్టవలయును. లేనిచో చనిపోయిన చెట్లకాండముపై పుట్టగొడుగులు మొలచి తెగులు వ్యాప్తిని నిరోదించుట కష్టసాధ్యమగును. ఆ గోతులలో చెత్త, గడ్డి వేసి తగులబెట్టవలయును. ఏ పరిస్థితులలోను చనిపోయిన చెట్ల మొదళ్ళను తోటలో నిలువయుంచరాదు. లేనిచో కొత్తగా నాటిన మొక్కలు చనిపోవును.
3. చనిపోయిన చెట్ల స్థానములో తిరిగి మొక్కలను నాటేముందు, గుంతలను వారం, పదిరోజులు సూర్యరశ్మికి బాగా ఎండేలా చేయాలి. తరువాత చెత్త చెదారం వేసి కాల్చడం ద్వారా వేరు కుళ్ళు శిలీంద్రాలను నియంత్రించవచ్చు. కొత్త మొక్కలను తిరిగి నాటునపుడు చెత్త వేసి కాల్చిన గోతులలో బాగా చివికిన పశువుల ఎరువు, కంపోస్ట్

ఎరువులతోపాటు 50 గ్రాముల ట్రైకోడెర్మా విరిడి అనే శిలీంధ్రపు పొడిని 1 కిలో వేపపిండి మిశ్రమముతో నింపి మొక్కను నాటవలయును.

4. కొత్తగా తోటలు పెంచడానికి తెగులు ఉనికి ఉన్న ప్రాంతాలలో పెంచిన మొక్కలు ఎన్నుకోవాలి.

5. గానోడెర్మా తెగులు కలిగించే శిలీంధ్రబీజాలు నేలలో ఉండి తెగిన లేక దెబ్బ తిన్న వేర్ల ద్వారా చెట్లకు వ్యాపిస్తుంది. కనుక కొబ్బరి చెట్ల వేరు నరుకుట, వేర్లు తెగునంతవరకు లోతుగ దుక్కి చేయుట పనికిరాదు. ఎట్టి పరిస్థితులలోను చెట్ల వేర్లు నరకరాదు.

6. ఈ తెగులు ఎక్కువగా తేలిక నేలల్లో వస్తుంది. అందువల్ల ఈ తేలిక నేలల్లో జీలుగ, జనుము వంటి పచ్చిరొట్ట పంటలు చిక్కగ పెంచి పూతకు వచ్చే దశలో భూమిలో కలియదున్నాలి. ఇందువల్ల భూమిలో సేంద్రీయ పదార్థములు పెరిగి నీటిని నిలువ ఉంచు శక్తి అధికమవుతుంది. దీనితో పాటుగా గానోడెర్మా శిలీంధ్రాన్ని అదుపులో ఉంచే శిలీంధ్రాలు కూడ అభివృద్ధి అవుతాయి.

7. చెట్ల మొదలు చుట్టూ రెండు మీటర్ల వ్యాసార్థం గల పళ్ళాలు చేసి, బోదెల ద్వారా ప్రతి చెట్టుకు విడివిడిగా నీరు పెట్టాలి. అలా కాకుండ తోటలకు మడులుగా చేసి నీరు పెడితే గానోడెర్మా శిలీంధ్రము నీటి ద్వారా అన్ని చెట్లకు వ్యాపిస్తుంది.

8. గానోడెర్మా తెగులు ఉన్న నేలల్లో కొబ్బరిచెట్టుకు ప్రతి సంవత్సరము 50 గ్రాముల ట్రైకోడెర్మా విరిడి అనే శిలీంధ్రపు పొడిని 5 కిలోల వేపపిండిలో కలిపి వేయాలి. ఈ ట్రైకోడెర్మా విరిడి శిలీంధ్రపు పొడిని ఖచ్చితముగా వేపపిండితో కలిపి వేయవలెను. ఎందువలన అనగా ఈ ట్రైకోడెర్మా విరిడి శిలీంధ్రము వేపపిండిలో బాగా వృద్ధిచెంది గానోడెర్మా తెగులు కలుగచేయు శిలీంధ్రబీజాలు అభివృద్ధి చెందకుండా అరికట్టగలుగుతుంది.

9. కొబ్బరి తోటలో ఏ ఒక్క చెట్టుపై గానోడెర్మా తెగులు లక్షణాలు కనిపించినా, ఆ తోటలోని అన్ని చెట్లకు పైన వివరించిన విధముగా చర్యలు చేపట్టవలయును.

10. ట్రైకోడెర్మా శిలీంధ్రపుపొడిని బోర్డో మిశ్రమముతో కాని లేక ఇతర తెగులు మందులతో కలిపి వాడరాదు. అలా వాడినపుడు ఆ మందుల ప్రభావము వలన ఈ ట్రైకోడెర్మా శిలీంధ్రము చనిపోవును. కావున ఎట్టి పరిస్థితులలోను బోర్డో మిశ్రమమును ట్రైకోడెర్మా విరిడి వాడకానికి ముందు కాని, తరువాత కాని వాడరాదు. ఈ నష్టపరిణామమే కాకుండా బోర్డోమిశ్రమము వాడినపుడు సహజముగా నేలలో ఉండే ట్రైకోడెర్మా విరిడితో పాటు ఇతర లాభదాయక సూక్ష్మజీవులు కూడా నశించిపోతాయి.

కొబ్బరిని ఆశించు నల్లమచ్చ తెగులు:-

నల్లమచ్చ తెగులును నల్లలక్క తెగులు అని కూడా అంటారు. ఈ తెగులు థీలావియాప్సస్ పేరడాక్సా అనే బూజు జాతి శిలీంధ్రము వలన కలుగుతుంది. ఈ తెగులు అన్ని వయస్సుల కొబ్బరి చెట్లను ఆశిస్తుంది. కాని తక్కువ వయస్సుగల చెట్లపై తెగులు వ్యాప్తి అధికంగా ఉంటుంది. భూమిలో ఎత్తయిన నీటి మట్టం మరియు నేల యొక్క అధిక ఆమ్ల లేదా క్షార లక్షణములు ఈ తెగులు కలగడానికి దోహదం చేస్తాయి.

నల్లమచ్చ తెగులు లక్షణాలు:-

కాండముపై పగుళ్ళ నుండి ముదురు రంగు ద్రవం కారుట ప్రదాన లక్షణము. అలా కారిన ద్రవం నలుపురంగులోకి మారి నల్లమచ్చగా మారుతుంది. ఈ నల్లమచ్చ క్రిందనున్న భాగమంతా కుళ్ళిపోతుంది. ఈ నల్లమచ్చ ప్రాంతములో చెక్కినట్లయితే పసుపునుండి గోధుమ వర్ణం కలిగిన ద్రవం బయటకి వస్తుంది. తెగులు బాగా అభివృద్ధి చెందితే కాండముపైన బెరడు ఊడిపోతుంది. ఈ తెగులుకు అనుకూల పరిస్థితులు తోడు అయినపుడు, కాండము అంతయూ నల్లని చారలుగా అగుపించును. ఈ తెగులు ఆశించిన చెట్లలో కొబ్బరికాయల దిగుబడి తగ్గిపోతుంది. ఈ తెగులు లేత వయసు మొక్కలను ఆశించినపుడు, ఆ మొక్కలు చనిపోయే ప్రమాదము ఉన్నది. ఈ తెగులు కలుగచేయు బూజు శిలీంధ్రము కాండముపై ఏర్పడిన గాయముల ద్వారా, పగుళ్ళ ద్వారా చెట్టులోనికి ప్రవేశించి తెగులును కలుగచేయును.

నల్లమచ్చ తెగులు యాజమాన్య పద్ధతులు:-

1. కొబ్బరి చెట్టు కాండముపై ఎటువంటి గాయము కలిగించరాదు.
2. ఈ తెగులు లక్షణాలు కాండముపై కనిపించిన వెంటనే, ఆ భాగముపై ట్రైకోడెర్మా విరిడి శిలీంధ్రపు పొడిని పేస్ట్‌గా తయారుచేసి పూయవలెను (50 గ్రాముల పొడికి 25 మి.లీ. నీటిని కలిపిన పేస్ట్ తయారగును).
3. ఈ తెగులును కలిగించే శిలీంధ్రబీజాలు కూడా గానోడెర్మా తెగులు కలిగించే శిలీంధ్ర బీజాలవలనే నేలలో ఉండి, తగిన వాతావరణ పరిస్థితులలో కాండముపై ఉన్నటువంటి సహజమైన పగుళ్ళద్వారా కొబ్బరిని ఆశించి తెగులును కలిగిస్తాయి. కావున నేలలో ఉన్నటువంటి శిలీంధ్రబీజములను అరికట్టుటకు ప్రతి సంవత్సరము చెట్టుకు 50 గ్రాముల ట్రైకోడెర్మా విరిడి శిలీంధ్రపు పొడిని 5 కిలోల వేపపిండితో కలిపి పాదులలో వేయడం వలన లాభదాయకంగా ఉంటుంది.

కొబ్బరిని ఆశించు మొవ్వుకుళ్ళు తెగులు:-

మొవ్వుకుళ్ళు, కాయకుళ్ళు తెగులు వర్షాకాలంలో కొబ్బరిని ఆశించి నష్టపరుస్తాయి. వర్షాల ఆరంభముతోనే ఈ తెగులు లక్షణాలు కనిపించడానికి అవకాశము కలదు. మొవ్వుకుళ్ళు, కాయకుళ్ళు తెగులు సోకిన చెట్లు, నివారణ చర్యలు తీసికొననిచో చనిపోతాయి. ఈ తెగులును ఫైటోప్తోరా పామివోరా అనే బూజుజాతి శిలీంధ్రము కలుగచేస్తుంది. కొబ్బరిలో మొవ్వు, కాయకుళ్ళు తెగులు నారుమడిలోని చిన్న మొక్కల నుంచి 25 ఏళ్ళలోపు చెట్లకు ఆశించి నష్టపరుస్తుంది. నీటి ముంపునకు గురైన తోటల్లో ఇది ఎక్కువగా ఆశిస్తుంది. లంక భూముల్లోని తోటల్లో వరద ముంపునకు గురయిన సంవత్సరాలలో ఎక్కువ నష్టం కలిగిస్తుంది.

మొవ్వుకుళ్ళు తెగులు లక్షణాలు:-

తెగులు సోకిన మొక్కల్లో మొదట మొవ్వు ఆకు, దాని పక్కనున్న రెండు లేదా మూడు ఆకులు వడలిపోతాయి. మొవ్వు నుంచి బయటకొచ్చే భాగంలో ఎండుకుళ్ళు ఏర్పడుతుంది. మొవ్వు ఆకు పసుపురంగుకు మారి ఎండిపోతుంది. తర్వాత ఇతర పరాన్నజీవులు చేరి మొవ్వు పూర్తిగా కుళ్ళి, చెడు వాసన వస్తుంది. ఈ ఆకును లాగితే ఊడివస్తుంది.

ఈ కుళ్ళు మొవ్వుఆకు క్రిందకు వ్యాపించి కొబ్బరి చెట్టులోని ఏకైక అంకురాన్ని ఆశించి, తద్వారా అంకురం చనిపోయి చెట్టు చనిపోతుంది. కొన్నిసార్లు మొవ్వు కుళ్ళినప్పటికీ అంకురం బ్రతికి ఉండుటచేత కొన్ని మాసాల తరువాత కొత్త ఆకులు జనిస్తాయి. కాని అవి అంచులు మాడి కురచగా గిడసబారినట్లుగా ఉంటాయి. ఇటువంటి ఆకులు మొవ్వులోని పీచుతో నొక్కివేయబడి గుబురుగా ఉంటాయి. తగిన సమయంలో నివారణ చర్యలు తీసుకొననిచఈ తెగులు కొబ్బరి తోటలకు విపరీతంగా నష్టాన్ని కల్గించును.

మొవ్వుకుళ్ళు శిలీంధ్రమే నడివయసు చెట్లలో కాయకుళ్ళు కలుగచేస్తుంది. మొవ్వుకుళ్ళుకు అనువైన వాతావరణ పరిస్థితులే కాయకుళ్ళు అభివృద్ధి, వ్యాప్తికి కూడా అనుకూలిస్తాయి. ముప్పేట పరవు కాయలు కాయకుళ్ళుకు ఎక్కువగా లొంగిపోతాయి. కాయలపై మొదట నీటిమచ్చలుగా ఏర్పడి క్రమేపి గోధుమ రంగులోకి మారి ఒకదానితో ఒకటి కలిసి పెద్దమచ్చలుగా ఏర్పడతాయి. ఈ మచ్చల దిగువనున్న పీచు, చిప్ప, కొబ్బరి పూర్తిగా కుళ్ళి నీటితో నిండి కుళ్ళు వాసన వస్తుంది. కుళ్ళు వలన పీచులో తేమ శాతం పెరిగి కాయ బరువెక్కి ముచ్చిక బలహీనపడి కాయలు రాలిపోతాయి. ముందుగా గెలలోని ఒకటి, రెండు కాయలకు తెగులుసోకి నెమ్మదిగా గెలలోని ఇతర కాయలకు, ఇతర గెలలకు వ్యాపిస్తుంది. తగిన సమయంలో నివారణ చర్యలు తీసుకొననిచో కాయకుళ్ళు తెగులు కొబ్బరి తోటలకు విపరీతంగా నష్టాన్ని కల్గించును. ఈ తెగులు సోకిన చెట్టు, నివారణ చర్యలు తీసుకొననిచో చనిపోతాయి. కాయకుళ్ళు, మొవ్వుకుళ్ళు వర్షాలు అధికముగా ఉన్న సంవత్సరాలలో, కొబ్బరి మొక్కలు దగ్గరగా అంటే 8 మీటర్ల మధ్య దూరం కంటే తక్కువగా పెట్టి నాటినపుడు, తోటలలో మురుగునీరు నిలువ ఉన్నప్పుడు ఎక్కువగా ఆశిస్తుంది. తెగులు యొక్క అభివృద్ధి, వ్యాప్తి వాతావరణ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. అధిక వర్షపాతము, గాలిలో తేమ, సమతల శీతోష్ణస్థితి ఈ తెగులు అభివృద్ధి మరియు వ్యాప్తికి బాగా అనుకూలిస్తాయి. గాలిలో తేమ 95% ఉండి, కనిష్ఠ శీతోష్ణస్థితి 24^{0} సెల్సియస్ కంటే తక్కువగా ఉంటే ఈ తెగులుకు అనుకూలం.

<u>మొవ్వుకుళ్ళు తెగులు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు:-</u>

తెగులు సోకిన తర్వాత నివారణ చర్యలు తీసుకునేకంటే రాకుండా రైతులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.

1. సిఫారసు చేసిన విధంగా 8 మీటర్ల ఎడంతో కొబ్బరి మొక్కలు నాటాలి. దగ్గర దగ్గరగా నాటితే గాలిలో తేమ పెరిగి త్వరగా, సులభంగా తెగులు వ్యాప్తి చెందుతుంది.
2. తోటలో మురుగునీరు నిల్వకుండా బయటకుపోయే ఏర్పాటుచేయాలి.
3. తెగులు సోకి చనిపోయిన చెట్లను తీసి కాల్చివేయాలి. మొవ్వుకుళ్ళు సోకిన చెట్టు మొవ్వు, దాని ప్రక్కన కుళ్ళిన భాగము తీసివేసి తగులబెట్టాలి. గిడసబారి కురచ ఆకులున్న చెట్ల మొవ్వులోని పీచు కోసివేసి ఆకులు సులభంగా బయటకొచ్చేలా వదులుచేయాలి.
4. కొబ్బరి మొక్క మొవ్వు భాగంలో సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ టాల్క్ పొడిని వేయాలి. మొక్క వయసు బట్టి సంవత్సరం లోపు మొక్కకు 5 గ్రాములు, ఒక సంవత్సరం మొక్కకు 10 గ్రాములు ఇదే విధముగా 2, 3, 4, 5 మరియు 5 సంవత్సరముల కంటే ఎక్కువ వయసు గల మొక్కలకు 75, 100, 150, 200 గ్రాముల టాల్క్ పొడిని వేయాలి.
5. కాయకుళ్ళు సోకిన గెలను తొలగించి, ఇతర గెలలు, మొవ్వుభాగం తడిచేలా సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ కల్చర్ ద్రావణాన్ని పిచికారి చేయాలి.

6. వరద ముంపుకు గురయిన తోటలలో వరద నీరు తగ్గగానే మొవ్వులలో చేరిన ఒండ్రు మట్టి పోయేలా శుభ్రంగా కడిగివేయాలి. తదుపరి మొక్క వయసునుబట్టి పైవిధముగా సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ టాల్క్ పొడిని వేయాలి లేక సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ కల్చర్ ద్రావణాన్ని మొవ్వు ఆకులు తడిచేలా పిచికారి చేయాలి.

జీవనియంత్రణ పద్ధతుల వెనుక గల శాస్త్రీయ పరిజ్ఞానం :

1. ట్రైకోడెర్మా విరిడిను ప్రతి సంవత్సరం పొలంలో వేస్తే నేలలో నివాసం ఏర్పరచుకొని వృద్ధి చెందుతుంది. ఇది సెల్యులోజ్, కైటనేస్ అనే రెండు ఎంజైములను, ట్రైకోడెర్మా (గయోటాక్సిన్) అనే యాంటీబయోటిక్స్‌ను ఉత్పత్తి చేసి తెగుళ్ళకు సంబంధించిన శిలీంద్రాలతో పోటీపడి నశింపచేస్తుంది.

2. ట్రైకోడెర్మా విరిడి శిలీంధ్రము వేపపిండిలో బాగుగా వృద్ధి చెందుతుంది. కావున ఈ ట్రైకోడెర్మా విరిడిని వాడునపుడు ఖచ్చితముగా వేపపిండిలో కలిపి వాడవలయును.

3. ట్రైకోడెర్మా విరిడిని వ్యవసాయ శాఖవారు మరియు వివిధ కంపెనీలు తయారుచేయుచున్నవి. ఈ ట్రైకోడెర్మా శిలీంధ్రపు పొడి ట్రైకోజెన్-టి, ట్రైకోడెర్మా విరిడి, ట్రైకోడెర్మ్ రక్ష మరియు డెర్మోవిట్ అని వివిధ వ్యాపారనామాలతో మార్కెట్లో లభ్యమవుచున్నవి.

4. ఈ ట్రైకోడెర్మా విరిడి శిలీంధ్రనాశనిని రాష్ట్ర వ్యవసాయ శాఖ ద్వారా కొన్ని ప్రైవేట్ సంస్థలు అనగా ***NFCL, Excel, Pesticides India Ltd., Agrobiotech*** మొదలైన కంపెనీలు తయారుచేసి అమ్మడం జరుగుతోంది. ఒక కిలో శిలీంధ్రనాశిని పొడి 150 రూపాయలకు లభ్యమవుతుంది.

5. ట్రైకోడెర్మా విరిడిని వేపపిండితో కలిపి వాడడం వలన చాలా లాభాలు ఉన్నాయి. మొక్కల పెరుగుదల మరియు దిగుబడికి వేపపిండి అనేకవిధాలుగా సహకరిస్తుంది. అనగా (1) నత్రజని ఎరువుల వినియోగ సామర్థ్యాన్ని పెంచడం, (2) ప్రత్యక్షంగా సేంద్రీయ ఎరువుగా ఉపయోగపడటం, (3) నులిపురుగుల నియంత్రణ, (4) భూమి ద్వారా వ్యాపించే తెగుళ్ళు, చీడపీడల నియంత్రణ.

6. వేపపిండి వేపగింజల నుంచి తయారుచేయబడినదగుట వలన వేపపిండిలో మొక్కలలో ఉండే అనేక జీవ రసాయన పదార్థాలతోపాటు నత్రజని (5.2-5.6%), భాస్వరం (1.1%) మరియు పొటాష్ (1.5%) ఉంటాయి. వేపపిండి రసాయన స్వభావం అది తయారుచేయబడిన విధానంపై ఆధారపడి ఉంటుంది.

7. వేపపిండిలో ఉండే రసాయన పదార్థాలు : తేమ (6.85%), చక్కెర పదార్థాలు (37.26%), మాంసకృత్తులు (17.09%), పీచుపదార్థాలు (28.20%), నూనె (2.31%), బూడిద (15.14%), సిలికాన్ (0.01%), కాల్షియం (1.93%), నత్రజని (3.00%), భాస్వరం (0.5%), పొటాష్ (1.6%) మరియు సల్ఫర్ (1.07%) ఇవికాక క్రిమిసంహారక గుణంగల ఎన్నో రసాయన పదార్థాలు కూడా ఉంటాయి. అజాడిరక్టిన్, నింబిన్, నింబిడిన్ వంటివి ముఖ్యమైనవి.

ట్రైకోడెర్మా విరిడి వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు :-

1. దీనిని రసాయన ఎరువులు, పురుగు మందులతో కలిపి వాడరాదు.
2. ట్రైకోడెర్మా విరిడి శిలీంధ్రనాశినిని తయారుచేసిన ఆరు నెలలోగా వాడాలి.
3. ట్రైకోడెర్మా విరిడి శిలీంధ్ర పొడిని విడిగా వేపపిండిలో కలిపి వాడాలి.
4. జీవన ఎరువులు, సేంద్రీయ ఎరువులతో కలిపి వాడవచ్చు.
5. ట్రైకోడెర్మా విరిడి కల్చర్‌ను వాడేటప్పుడు నేలలో తగు తేమ ఉండాలి.
6. వేడి ప్రదేశాల్లోను, ఎండలోను నేరుగా ట్రైకోడెర్మా పొడిమందును ఉంచరాదు.

జీవ నియంత్రణ పద్ధతుల ద్వారా కొబ్బరిని ఆశించు పురుగుల యాజమాన్యం

డా. ఎ.సుజాత, ప్రిన్సిపల్ సైంటిస్ట్ (ఎంటమాలజీ)

ఉద్యాన పరిశోధనా స్థానం, ఆంధ్ర ప్రదేశ్ ఉద్యాన విశ్వవిద్యాలయం

అంబాజీపేట (తూర్పు గోదావరి జిల్లా)

భారతదేశపు కొబ్బరి పంట ఉత్పత్తిలో 90 శాతం భాగస్వాములైన రాష్ట్రములు కేరళ, తమిళనాడు, కర్నాటకలతో పాటు ఆంధ్రప్రదేశ్ కూడ ప్రాముఖ్యమైనది. ఆంధ్రరాష్ట్రములో ఉభయగోదావరి జిల్లాలు, శ్రీకాకుళము, విజయనగరము, విశాఖపట్నం మరియు చిత్తూరు జిల్లాల సముద్ర తీరప్రాంతములకే పరిమితమనుకొన్న కొబ్బరి పంట ఇటీవల కాలములో నీటి వసతి కల్పించగలిగిన మెట్ట ప్రాంతములకు గూడ విస్తరించుట విశేషము. కొబ్బరిని ఆశించు పురుగులలో నల్లముట్టె పురుగు, కొమ్ము పురుగు, ఎర్రముక్కు పురుగు మరియు ఇరియోఫిడ్ నల్లి ముఖ్యమైనవి.

<u>కొబ్బరిని ఆశించు నల్లముట్టె పురుగు:-</u>

నల్లముట్టె పురుగు అన్ని వయస్సుల కొబ్బరిచెట్లను, తోటలను (నారుమడి, ఎదిగిన తోటలు, వరిచేల గట్లు, చేపల చెరువుల గట్లు) ఆశిస్తుంది. అడుగు వరుస కొబ్బరి ఆకులలో చేరి, పత్రహరితమును గోకి తింటుంది. రంపపు పొట్లు వంటి రెట్టలతో, నోటి దారాలతో గూళ్ళు కట్టి, ఆకులను అతికించి, ఆ గూళ్ళలో ఉంటుంది.

<u>నల్లముట్టె పురుగు లక్షణాలు:-</u>

- ఈ పురుగు ఆశించిన ఆకులపై ఎండిన మచ్చలు ఏర్పడతాయి.
- పురుగు తీవ్రత పెరిగిన కొలది, మచ్చలన్నీ కలిసిపోయి, ఆకు మొత్తం ఎండిపోతుంది. ఈ విధముగా చెట్టుపై ఆకులన్నీ ఎండి, వాలిపోతాయి.
- తోటంతా కాలిపోయినట్లు కనిపిస్తుంది. ఎక్కువ ఉద్ధృతంగా ఉన్నపుడు కాయలు కూడా దెబ్బతినగలవు.

<u>నష్టము:-</u>

- చిన్న మొక్కలను ఆశించినపుడు మొక్కలు గిడసబారిపోయి, ఆలస్యముగా కాపుకు వచ్చును.
- పెద్ద మొక్కలను ఆశించిన ఎడల ఆకులలో ఆహారము తయారుచేయగల పత్రహరితరేణువులను తినిపోయుటవలన మొక్కకు ఆహార పదార్థముల సరఫరా తగ్గిపోయి కాపు తగ్గడమేగాక కాయ సైజు కూడా తగ్గిపోవును.
- ఆకులు ఎండిపోవుటచే, పిందెలు రాలిపోతాయి. పొత్తులు రాక, దిగుబడులు తగ్గుతాయి. చెట్టు కోలుకోవడానికి 2, 3 సంవత్సరములు పట్టును.

<u>జీవిత చరిత్ర:-</u>

బూడిద రంగు రెక్కలు గల తల్లి పురుగు, క్రింది వరుస ఆకులలో పాత గూళ్లు ఉన్న దగ్గర గుడ్లు పెడుతుంది. గుడ్లు 5 రోజులలో పొదగబడి, చిన్న లార్వాలు ఆకు తింటూ ఎదుగుతాయి. గొంగళి పురుగులు ఆకు మడతలలో తింటూ, దాదాపు ఒక నెల ఎదుగుతాయి. రెట్టలలో గూడు కట్టుకుని, నిద్రావస్థ దశ 10 - 12 రోజులలో పూర్తి చేసుకొని రెక్కల

పురుగుగా వెలువడుతుంది. ఈ విధంగా ఆరు వారములలో జీవిత చక్రము పూర్తి అవుతుంది.

యాజమాన్యం:-

- పురుగు ఆశించి, ఎండిన అడుగు వరుస ఆకులు తీసి కాల్చవలెను.
- పురుగు తక్కువ స్థాయిలో ఉన్నచో (1 లేక 2 ఆకులకు పురుగు ఉన్నచో) దశలకు సంబంధించిన బదనికలు వదలవలెను (ఈ బదనికలు వ్యవసాయ పరిశోధనా స్థానం, అంబాజీపేట వారి నుండి పొందవచ్చును.
- ఎక్కువలగా పురుగు ఆశించిన ఆకులకు డైక్లోరోవాస్ 1.00 మి.లీ / ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయవలెను.
- పురుగు స్థాయి తీవ్రముగా ఉండి, గొంగళి పురుగు దశలో ఉన్నచో, వేరు ద్వారా మోనోక్రోటోఫాస్ 10 మి.లీ. / 10 మి.లీ నీరు కలిపి ఎక్కించవలెను. ముఖ్య గమనిక: మందు పెట్టిన 45 రోజుల వరకు కొబ్బరి బొండాలు/ కాయలు కోయరాదు.
- కొబ్బరి తోటల పరిసరాలలో ఉన్న తాటిచెట్టుపై ఉన్న నల్లముట్టె పురుగుకు మందు చల్లి నివారించవచ్చు.
- పురుగు సోకి ఎండిపోయిన తోటలకు సిఫారసు మేరకు ఎరువులు (1 కిలో యూరియా, 2 కిలోల సూపర్ ఫాస్ఫేట్ మరియు 2 1/2 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ /చెట్టు/సంవత్సరము) వేసి, నీరు పెట్టిన త్వరగా కోలుకొని కాపునిచ్చును.

కొబ్బరిని ఆశించు కొమ్ము పురుగు:-

కొమ్ము పురుగు యొక్క రెక్కల పురుగులు ధృడమైన రెక్కలు కలిగిన నల్లని పెంకు పురుగులు. వీటి తలపై ఖడ్గమృగముకున్నట్లు కొమ్ము ఉండుటచే కొమ్ముపురుగు అని వ్యవహరిస్తారు.

లక్షణాలు:-

- విప్పారిన ముదురు ఆకులపై 'వి' ఆకారములో కత్తిరించినట్లు ఉంటుంది. కొబ్బరి చెట్టు మొవ్వులో పురుగు తొలచిన రంధ్రము, మొవ్వులో పురుగు నమిలిన పిప్పి ఉండును.

నష్టము:-

- కొమ్ము పురుగు కొబ్బరి లేత మొవ్వు భాగమును, పొత్తులను దొలుచుట వలన విప్పారని లేత ఆకులు, పొత్తులు నష్టపోయి కొబ్బరి దిగుబడులు తగ్గుతాయి.
- చిన్న మొక్కలలో ఈ పురుగు ఆశించి మొవ్వు దెబ్బతిని మొక్క చనిపోయే ప్రమాదమున్నది.
- ఈ పురుగు ప్రత్యక్షముగా కలుగచేసే నష్టమేగాక, ఒక చెట్టునుండి మరియొక చెట్టుకు తిరుగునపుడు మొవ్వు కుళ్ళు తెగులును వ్యాప్తిచేస్తుంది.
- అంతేగాక కొమ్ముపురుగు నష్టపరచిన మొవ్వు భాగమునుండి వచ్చే పులిసిన వాసనకు కొబ్బరి కాండము దొలిచే ఎర్రముక్కు పురుగు ఆశించి నష్టము కలుగచేసే ప్రమాదమున్నది.

జీవిత చరిత్ర:-

తెల్లని అండాకాములు గల గ్రుడ్లు 2 నుండి 6 అంగుళాలు లోతులో ఒక మాదిరి తేమగల ప్రాంతములో విడివిడిగా పెట్టి, అక్కడ పదార్థముతో కప్పుతుంది. పగిలే సమయానికి గ్రుడ్లు ఉబ్బి, రంగు కూడా పసుపు, బ్రౌన్ రంగులోకి మారును. ఏడు నుండి 20 రోజులలోగ్రుడ్లు పగిలి, లార్వాలుగా మారును. ఒక తల్లి పురుగు దాదాపు 140 గ్రుడ్లు 6, 7 దఫాలలో పెడుతుంది. తోటలోని కుళ్ళుతున్న, సేంద్రీయ పదార్థము, చచ్చి పడిపోయిన కొబ్బరి చెట్లు, మొదళ్ళు మొదలగు చోట్ల గ్రుడ్లు పెడుతుంది. గ్రుడ్లు నుండి నుండి పగిలిన లద్దె పురుగు తెల్లగా, ధృడమైన భాగాలు కలిగి ఉ ంటుంది. సేంద్రీయ పదార్థాన్ని విపరీతంగా తింటూ 99 నుండి 180 రోజులలో నిద్రావస్థ దశకు చేరుతుంది. నిద్రావస్థ దశ గడపడానికి నున్నని గది ఏర్పాటు చేసుకుని, ఎర్రని, బ్రౌన్ రంగులోకి లార్వా మారుతుంది. 17 నుండి 62 రోజులలో నిద్రావస్థ దశ నుండి తల్లి పురుగు వస్తుంది. వచ్చిన 10 రోజుల వరకు ఆ గదిలోనే ఉండి, తరువాత వెలుపలికి వచ్చి, కొబ్బరి చెట్ల మొవ్వులు లేక ఉత్పత్తి కేంద్రాలయిన చచ్చిన కొబ్బరి చెట్లు లేక పశువుల ఎరువుల కుప్పలు, కంపోస్ట్ పిట్స్‌పై తిరుగుతూ దాదాపు 200 రోజులకంటే ఎక్కువ రోజులు బ్రతుకుతుంది. దాదాపు 130 నుండి 196 రోజులలో జీవిత చరిత్ర పూర్తి అవుతుంది. ఈ పురుగులు సంవత్సరము పొడుగునా చురుకుగా ఉండి చెట్లకు నష్టం చేస్తాయి.

నివారణ:-

1. తోటలలో ఉన్న పడిపోయిన చెట్లను తొలగించి, వాటిని తగిన విధంగా వినియోగించుకోవాలి లేదా నాశనము చేయాలి.
2. పడిపోయన చెట్ల మొదళ్ళు (భూమిలో ఉన్న భాగము) త్రవ్వించి, తగులబెట్టించాలి.
3. తోటలో పశువుల ఎరువు కుప్పలు ఉంచరాదు. దగ్గరలోని పశువుల ఎరువు కుప్పలను 3 నెలల కొకసారి తిరగేస్తూ కార్బరిల్ 50 శాతము నీటిలో కలిసే పొడి మందు (3 గ్రాములు/లీటరు నీరు) పిచికారి చేయాలి.
4. బ్యాకులో వైరస్ తెగులు సోకించిన కొమ్ముపురుగును ఒక హెక్టారుకి 10 లేక 15 చొప్పున ప్రతి మూడు నెలలకొకసారి తోటలో వదలాలి.
5. 3 నెలల కొకసారి కొబ్బరి చెట్ల మొవ్వులలో, ఆకు వలమయులలో వేపపిండి లేక వేప గింజలపొడి 100 గ్రాములు, 150 గ్రాముల ఇసుకలో కలిపి చల్లాలి.
6. మెటారైజియమ్ ద్రావణాన్ని మూడు ఘనపు మీటర్ల కుప్పకు ఒక లీటరు ద్రావణము చొప్పున చల్లి, మెటారైజియమ్ బూజు తెగులును, పురుగు ఉత్పత్తి కేంద్రాలైన పశువుల పెంట, వ్యర్థ సేంద్రీయ పదార్థాల కుప్పలలో వ్యాప్తి చెయ్యాలి.
7. కొమ్ముపురుగును ఆకర్షించు రైనోల్యూర్ అను ఫిరమోన్ ఎరలను బక్కెట్లో పెట్టి అయిదు ఎకరముల తోటకు ఒకటి చొప్పున పెట్టి, ఆకర్షితమైన తల్లి పురుగులను చంపాలి.

కొబ్బరిని ఆశించు ఎర్రముక్కు పురుగు :-

ఎర్రముక్కు పురుగు నష్టము చాలా తీవ్రంగా ఉంటుంది. నిర్లక్ష్యము చేస్తే తోటంతా చనిపోయే ప్రమాదము ఉంది. తరచుగా 5 నుండి 10 సంవత్సరముల వయస్సు కలిగిన తోటలు ఈ పురుగు తాకిడికి ఎక్కువగా గురి అవుతాయి. అరటి అంతర పంటగా వేసిన తోటలలో కూడా ఈ పురుగు ఎక్కువగా వస్తుంది. అంతేకాకుండా మొవ్వు కుళ్ళు లేక పిడుగుపాటుతో చనిపోయిన చెట్లు కాని, మొవ్వులో కొమ్ము పురుగు ఆశించిన చెట్లు తోటలో ఉన్నపుడు ఎర్రముక్కు పురుగు ఆకర్షించబడుతుంది. కాండముపై పరిముట్లతో గాయము చేసిన లేక వేరు నరికిన లేక ట్రాక్టరుతో దున్నినపుడు మొదలు వద్ద చేసిన గాయముల వద్దకు కూడా ఈ పురుగు ఆకర్షించబడుతుంది. తూర్పు తీర ప్రాంతములో, 1996 సంవత్సరములో వచ్చిన తుఫాను తాకిడికి గురైన తరువాత పాతిక కొత్త తోటలకు ప్రస్తుతము 6 సంవత్సరముల వయస్సు వచ్చింది. ఎర్రముక్కు పురుగు తాకిడికి అనువైన వయస్సులో (10 సం. లోపు) ఉండుట వలన మరియు అరటి అంతరపంటగా ఉండుట వలన ప్రస్తుతము తూర్పు గోదావరి జిల్లాలోని లేత కొబ్బరి తోటలలో ఎర్రముక్కు పురుగు ఉధృతి పెరిగింది.

లక్షణాలు:-

- మధ్య వలయములలో ఆకులు పసుపురంగులో మారుతాయి లేక ఎండిపోవుట జరుగుతుంది.
- కాండముపై రంధ్రముల ద్వారా చిక్కని ముదురు ఎరువు రంగు జిగురు కారుతుంది. రంధ్రముల నుండి నమిలిన పిప్పి వెలుపలికి వస్తుంది.
- కమ్మ మొదలు వద్ద నిలువుగా చీలుతుంది.
- పీచుతో పురుగు కట్టిన ఉండలు లేక నమిలిన పిప్పి ఆకు వలయాలలో లేక చెట్టు మొదలు వద్ద కనిపిస్తాయి.
- పురుగు ఆశించిన చెట్టు కాండముపై చెవి ఆన్చిన, లోపలి లద్దె పురుగుల కాండమును తిను శబ్ధము వినిపిస్తుంది.

నష్టము:-

- చెట్టు పాక్షికముగా దెబ్బతినినపుడు ఎదుగుదల తగ్గి, కాపు ఆలస్యమౌతుంది.
- చెట్టు పూర్తిగా డొల్ల అయినపుడు చెట్టు చనిపోయి, పడిపోతుంది.

జీవిత చరిత్ర:-

కాండముపై పగుళ్ళు, కత్తిగాట్లు గాయములలో తల్లి పురుగులు ఒకదానికొకటిగా గోధుమ రంగులో ఉండి, నున్నగా మెరిసే గ్రుడ్లు దాదాపు 200 వరకు పెడుతుంది. 2-5 రోజుల వ్యవధిలో గ్రుడ్లునుండి లద్దె పురుగులు పొదగబడి కాండములోని మెత్తని పదార్థమును తిని ఎదుగుతాయి. లద్దె పురుగులు, దారపు కండె ఆకారములో, ముడుతలు పడిన చర్మముతో మధ్యలో ఉబ్బుగా, లావుగా గోధుమరంగులో కాళ్లు లేకుండా ముదురు ఎరుపు రంగు తల కలిగి

ఉంటాయి. ఇవి రెండు నెలలు బాగా ఎదిగి నిద్రావస్థకు చేరి, పీచుతో దారపు కండెలవంటి గూళ్లు కట్టుకుంటాయి. అందులో రెండు, మూడు వారములు గడిపి, తల్లి పురుగుగా రూపొంది బయటకు వస్తుంది. దీని జీవిత చక్రము దాదాపు 3 మాసములలో పూర్తి అవుతుంది. తల్లి పరుగు 2-3 నెలల వరకు జీవిస్తుంది.

యాజమాన్యం:-

- ఈ పురుగు ఆశించి, చనిపోయిన మాసులను సత్వరమే నరికి, చీల్చి తగులబెట్టాలి.
- పిడుగుపాటుతో లేక మొవ్వు కుళ్ళుతో చనిపోయిన చెట్లను వెంటనే తోటలో నుండి తొలగించాలి.
- తోటలో కొమ్ముపురుగు ఆశించిన మొవ్వుల నుండి పురుగును తీసి వేపపిండి 100 గ్రాములు + 150 గ్రాముల ఇసుక మిశ్రమాన్ని ఆ రంధ్రములో కూరాలి.
- కొబ్బరి చెట్టు కాండముపై, మొదళ్ల వద్ద ఏ విధమైన గాయములు చేయరాదు.
- వేరు నరకరాదు మరియు పచ్చి ఆకులు లాగకూడదు.
- సకాలములో ఈ పురుగు ఉనికిని గమనించి మోనోక్రోటోఫాస్ 10 మి.లీ. + 10 మి.లీ. నీటిలో కలిపి వేరు ద్వారా మందు ఎక్కించాలి. వేరు ద్వారా మందు పెట్టిన 45 రోజుల వరకు కాయలు దింపు తీయరాదు.
- ఎర్రముక్కు తల్లి పురుగులను గుంపుగా ఆకర్షించు కృత్రిమ ఎరను బక్కెట్లో ఉంచి, కొబ్బరి చెట్టు కాండమునకు 1 1/2 మీటర్ల ఎత్తులో అమర్చిన, ఎర్రముక్కు తల్లి పురుగులు ఆకర్షితమయ్యి, బక్కెట్ లోపల గల విషాహారములో పడి చనిపోతాయి.
- సగం డొల్ల అయిన కాండములోని చెత్త, కుళ్ళు పదార్థమును శుభ్రం చేసి, పుండుపై కోల్ తార్ లేక జపాన్ బ్లాక్‌ను పూతగా పూయాలి. చెట్టు తొర్రను సిమెంట్, ఇసుక, రాళ్ల మిశ్రమముతో పూడ్చిన, చెట్టు బలంగా ఉండి, పెద్ద గాలులు వచ్చినపుడు పడకుండా ధృఢంగా ఉంటుంది.

కొబ్బరిని ఆశించు ఇరియోఫిడ్ నల్లి :-

మన రాష్ట్రంలో ఇటీవల కొబ్బరిని ఆశిస్తూ, ఎక్కువ నష్టం కలుగచేస్తున్న పురుగులలో ఇరియోఫిడ్ జాతికి చెందిన నల్లి ముఖ్యమైనది. కొబ్బరినాశించు కీటకములతో పాటు ఇతర నల్లులు ఇదివరకు నమోదు చేయబడినప్పటికి, ఇరియోఫిడ్ కుటుంబానికి చెందిన నల్లి ఎసీరియా గుర్రురోనిస్ మన దేశములో కొబ్బరి కాయలపై నమోదు చేయుట మొదటిసారి.

లక్షణాలు:-

- సాధారణముగా 2 - 3 నెలల వయస్సు గలిగిన లేత పిందెలను ఈ నల్లి ఎక్కువగా ఆశిస్తుంది.
- ముచ్చిక క్రింద గల మెత్తని ఎదిగే కణజాలము వద్ద ఈ పురుగులు వేల సంఖ్యలో గుంపులుగా చేరి రసం పీల్చడం వలన, మొదట తెల్లని చారలు పొడవుగా ఏర్పడతాయి.
- తరువాత పసుపు లేదా గోధుమ రంగు ముక్కోణాకారపు మచ్చలు ముచ్చిక నుంచి కాయ క్రింద వైపు వ్యాపిస్తాయి.
- తరువాత ఈ మచ్చలు ఎరుపు రంగుగా మారి, చర్మము ఎండి నిలువుగా పగుళ్ళు ఏర్పడి, గజ్జికాయలుగా మారతాయి.

➥ పగుళ్ళ నుండి కొన్నిసార్లు జిగురు వస్తుంది.

<u>నష్టము:-</u>

➥ నల్లి సోకిన పిందెలు రాలిపోతాయి. కొబ్బరి కాయ ఎదుగుదల లేక గిడసబారి పరిమాణము తగ్గుతుంది.

➥ కాయ పరిమాణము తగ్గుటచే కొబ్బరి దిగుబడి దాదాపు 25% తగ్గుతుంది. కొబ్బరి దిగుబడి, నాణ్యత కూడా తగ్గుతుంది.

➥ నల్లి సోకిన కాయలపై పీచు గట్టిపడి, పీచు పరిశ్రమకు పనికిరాదు. నల్లి సోకిన కాయలకు మార్కెట్‌లో తగిన వెల రాదు.

<u>జీవిత చరిత్ర:-</u>

ఈ నల్లి గోధుమ రంగులో సన్నని దారం పోగులాగ ఉంటుంది. తల వైపు రెండు జతల కాళ్ళు ఉంటాయి. ఈ నల్లి కేవలం సూక్ష్మదర్శినిలో మాత్రమే కనిపిస్తుంది. 200-250 మైక్రాన్‌ల పొడవు, 40 మైక్రాన్‌ల మందం గల ఈ నల్లులు కొన్ని వేల సంఖ్యలో పిందె యొక్క ముచ్చిక క్రింద చేరి గుంపులుగా నివసిస్తాయి. కొబ్బరి పూలలో అండాశయం దగ్గర కూడా నివసిస్తాయి. తల్లి నల్లి 20-100 గ్రుడ్లు పెడుతుంది. గ్రుడ్లు పొదగబడి 7-10 రోజులలో పురుగుగా మారతాయి. ముచ్చిక క్రింద నల్లుల సంఖ్య చాలి ఎక్కువైన యెడల అవి కాయ లేక పిందె ఉపరితలంపై స్థిరపడతాయి. అచ్చట నుండి గాలి ద్వారా ఈ నల్లులు మిగతా చెట్లకు కూడా వ్యాపిస్తాయి. వర్షం ద్వారా మిగతా పురుగుల ద్వారా ఈ నల్లులు ఒక ప్రాంతం నుండి మరొక చోటికి వ్యాపిస్తాయి. ఈ నల్లి సోకిన కాయలను ఒక ప్రాంతం నుండి మరొక చోటికి చేరవేయుట వలన కూడా ఈ నల్లి వ్యాపిస్తుంది.

<u>యాజమాన్యం:-</u>

➥ నల్లి ఆశించి రాలిపోయిన కొబ్బరి పిందెలను, కాయలను నాశనము చేయవలెను.

➥ వేపపిండి 5-10 కిలోలు/చెట్టుకు/సంవత్సరమునకు వేయవలెను. వేపపిండితో పాటు ఇతర సేంద్రీయ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు విరివిగా వాడవలెను.

➥ సిఫారసు చేయబడిన రసాయన ఎరువులు అనగా 1 కిలో యూరియా, 2 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, $2^1/_2$ కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఒక చెట్టుకు సంవత్సరమునకు వేయవలెను.

➥ నీటి తడులు క్రమముగా ఇవ్వవలెను.

➥ సారవంతమైన భూములలో అరటి, కంద, కోకో, పసుపు లేక కూరగాయలు వంటి అంతరపంటలు పండించుట ద్వారా నల్లి తాకిడిని తగ్గించవలెను.

➥ వేప సంబంధమైన 'అజాడిరక్టిన్' 10000 **ppm** 5 మి.లీ./ఒక లీటరు నీరు చొప్పున కలిపి గెలలపై పిచికారి చేయవలెను (లేక) 10 మి.లీ. మందు + 10 మి.లీ. నీరు/చెట్టుకు చొప్పున వేరు ద్వారా ఎక్కించవలెను. ఈ విధముగా ఒక సంవత్సరములో మూడు సార్లు పెట్టవలెను.

కొబ్బరి బోండాంతో స్నోబాల్ (స్నోబాల్ టెండర్ నట్)

డా. బి.టి.రాయుడు, సీనియర్ సైంటిస్ట్, డా.టి.విధానసింగ్, సీనియర్ సైంటిస్ట్,

శ్రీమతి. యస్.లీనా, సబ్జెక్ట్ మాటర్ స్పెషలిస్ట్,

సెంట్రల్ ప్లాంటేషన్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, కాసరగాడ్, కేరళ

ఈ రోజుల్లో ప్రజలు ప్రయాణాలకి మరియు తీర్థయాత్రలకీ ఎక్కువ ప్రాముఖ్యతని ఇస్తున్నారు. అనేక రకములైన శీతలపానీయాలు వివిధ కంపెనీల ద్వారా మనకు మార్కెట్‌లో, తీర్థయాత్రా ప్రదేశాలలో లభ్యమవుతున్నవి. అయినా ప్రజలు ఆరోగ్యరీత్యా పండ్ల రసాలు మరియు కొబ్బరి బొండాం నీళ్ళు త్రాగడానికి ఎక్కువ ప్రాధాన్యతని ఇస్తున్నారు. పూర్వం నుంచి బొండాం నీళ్ళు ఆరోగ్యదాతగా మరియు వాటి లోపలి మెత్తటి కొబ్బరి గుజ్జు ఒక తీయని, కమ్మని ఆహారం. మనకు ప్రస్తుతం దేశంలో 5% కొబ్బరి బొండాంగా వినియోగిస్తున్నారు.

ప్రస్తుతం కొబ్బరి బొండాం నీళ్ళు బాటిల్స్, పాకెట్స్ రూపంలో వివిధ పద్ధతుల్లో లభ్యమవుతున్నాయి. ఈ పద్ధతుల్లో పెట్టుబడులు చాలా ఎక్కువగా ఉన్నాయి. అందుకే Central Plantation Crops Research Institute, Kasaragod (Kerala) వారు స్నోబాల్ టెండర్ నట్ (SBTN) ను అభివృద్ధి చేసారు. దీని ధర కూడా అనుకూలముగా, లాభదాయకముగా ఉండును.

స్నోబాల్ టెండర్ నట్ (SBTN) :

స్నోబాల్ టెండర్ నట్ అంటే కొబ్బరి బొండాంను (7-8 మాసముల కాయలు) తీసుకుని, పై డొక్క వలచి, పెంకు తీసి, చింతపిక్క రంగుతో ఉండే భాగం అంత శుభ్రంగా తీసేసి, దాన్ని బంతి ఆకారంలో తెల్లగా చేయడాన్నే స్నోబాల్ అంటారు. ఇవి తెల్ల బంతుల మాదిరిగా కనబడతాయి. వీటికి ఏ విధమైన పగుళ్ళు రాకుండా చేసుకోవాలి. దీనిలో నీళ్ళు మరియు కొబ్బరి లేత గుజ్జు ఉండును. తినేముందు వీటికి చిన్న రంధ్రము పెట్టి నీటిని త్రాగాలి.

1. ఇది ప్రకృతి సిద్ధమైన, స్వచ్ఛమైన నీరు.
2. నీళ్ళు త్రాగవచ్చు మరియు లేత కొబ్బరి కూడా ఒకేసారి ఏమీ పారేయకుండా తినవచ్చు.
3. తక్కువ స్థలము సరిపోవును మరియు వేరే ప్రదేశాలకు పంపుటకు సులభము.
4. ఇవి 15 రోజులు పాడు కాకుండా ఉంటాయి (శీతల పెట్టెలలో)
5. చూచుటకు కనువిందు, త్రాగిన ఆరోగ్యానికి మంచిది.
6. సులభముగా అందచేయవచ్చును.

స్నోబాల్ టెండర్ నట్ తయారీ యంత్రము :

స్నోబాల్ టెండర్ నట్ తయారుచేయుటకు స్నోబాల్ టెండర్‌నట్ యంత్రము ఉపయోగకరము. ఈ యంత్రము 1 HP ఎలక్ట్రికల్ మోటార్‌తో పనిచేయును. దీనికి రెండు తిరిగే బ్లేడ్స్ అమర్చి ఉండును. దీనితో ఒకేసారి ఇద్దరు వ్యక్తులు దీనిపై పనిచేయవచ్చును. ఏ విధమైన అవగాహన లేని వ్యక్తి కూడా ఈ యంత్రము సహాయముతో 5 నిమిషాలలో పెంకును తీసేయవచ్చు. బాగా అలవాటు పడిన వ్యక్తి కేవలం 3 నిమిషాలలో పెంకుకు రంధ్రము చేయవచ్చు. ఒక గంటలో 50-60 స్నోబాల్ టెండర్ నట్‌లు తయారుచేయవచ్చు. ఒక రోజుకు సుమారు 500

స్నోబాల్ టెండర్ నట్‌లు ఇద్దరు వ్యక్తులతో తయారుచేయవచ్చును.

తయారుచేయు పద్ధతి :

- ముందుగా 7-8 నెలల వయస్సు గల కొబ్బరి కాయలను ఎంపిక చేసుకొనవలెను.
- కొబ్బరి కాయపై డొక్క తీసివేయాలి.
- లేత బొండాం పెంకుపై స్నోబాల్ టెండర్‌నట్ యంత్రము ద్వారా పెంకుపై చిన్నపాటి గాడిని చేసుకొనవలెను.
- లోపల ఉండే కాయను ప్రత్యేకముగా తయారు చేసుకొన్న కత్తిని ఉపయోగించి తీయవలెను.
- స్నోబాల్ టెండర్‌నట్‌ను విడివిడిగా శీతల పెట్టిలో భద్రపరచుకొనవలెను.

లేత బొండాం నీళ్ళలో మరియు కొబ్బరి గుజ్జులో ఉండే పోషక విలువలు:

- 100 మి.లీ. బొండాం నీళ్ళలో 17.4 కాలరీల శక్తి ఉంటుంది.
- ఈ నీటిలో 95.4% నీళ్ళు, 0.1% ప్రొటీన్లు, 0.1% క్రొవ్వు, 0.4% ఖనిజ లవణాలు, 4.0% కార్బోహైడ్రేట్స్, 0.02% కాల్షియం, 0.01% ఫాస్పరస్ మరియు 0.5 మి.గ్రా. ఇనుము ఉండును.
- ఈ నీటిలో ఎక్కువ మొత్తంలో ఆర్‌జినైన్, ఆలనైన్, సిస్టిన్ మరియు సిరైన్ కలిగిన ప్రొటీన్‌లు లభ్యమగును. ఇవి ఆవు పాలలో ఉండే ప్రొటీన్స్ కంటే కూడా ఎక్కువ శాతంలో ఉండును. ఉదజని సూచిక (pH) 4.8 నుండి 5.3 వరకు ఉండును.
- దీనిలో ఆస్కోర్బిక్ ఆసిడ్ (విటమిన్ C) మరియు విటమిన్ B గ్రూప్ (నికోటినిక్ ఆసిడ్ : 0.64 g/cc, పాంతోనిక్ యాసిడ్ : 0.52 g/cc, బయోటిన్ : 0.02 g/cc, రెబోఫ్లోవిన్ : 0.01, ఫోలిక్ యాసిడ్ : 0.003 మరియు తక్కువ శాతంలో థైయామిన్ మరియు పైరిడోక్సిన్ ఉండును.
- దీనిలో అనేకమైన ఖనిజ లవణాలు (మినరల్స్) ఉండును. అందులో పొటాష్ ప్రధానమైనది. 100 మి.లీ. నీటిలో పొటాషియం : 312 మి.గ్రా., సోడియం : 105 మి.గ్రా., కాల్షియం : 29 మి.గ్రా., మెగ్నీషియం : 30 మి.గ్రా., ఇనుము : 0.1 మి.గ్రా., కాపర్ : 0.04 మి.గ్రా., ఫాస్ఫరస్ : 37 మి.గ్రా., సల్ఫర్ : 24 మి.గ్రా., క్లోరిన్ : 183 మి.గ్రా. ఉండును.
- లేత కొబ్బరి మంచి పోషక విలువలు కలిగి, రుచిగా ఉండును.

లేత కొబ్బరి బొండాం యొక్క ఔషధ గుణాలు, వాటి ప్రాముఖ్యత :

- అనేక ఆయుర్వేద మందులలో వాడతారు.
- ఉదర సంబంధ రోగ నివారణలో దీనిని వాడతారు.
- సలైన్ గ్లూకోజ్‌లా కూడా ఉపయోగపడును.
- వాంతులు, విరోచనాలు కలిగినపుడు రోగి నీరసపడకుండా దీనిని ఇచ్చెదరు.
- రక్త ప్రసరణకు బాగా ఉపయోగపడును.
- కొబ్బరి గుజ్జును అనారోగ్యంతో ఉన్నవారికి ఆహారంలా ఇస్తారు.

స్నోబాల్ టెండర్ నట్ యంత్రము, వాటి వివరాలు :

నెలకు 20 పనిదినముల చొప్పున స్నోబాల్ టెండర్ నట్ యంత్రాన్ని వినియోగించినపుడు ఖర్చు మరియు ఆదాయం వివరములు :

నెలకు తయారగు **SBTN** లు	:	10,000
ఒక కాయ ఖరీదు	:	రూ. 8/-
కాయలు అమ్మకం / ఒక **SBTN**	:	రూ. 15/-
అమ్మకం టర్నోవర్	:	రూ. 1,50,000/-
మొత్తం ఖర్చు	:	రూ. 80,000/-
ఆదాయం	:	రూ. 70,000/-

ఇందులో కాయ పెంకు తీసేటపుడు లేదా స్నోబాల్ తయారుచేసేటపుడు 10 శాతం కాయలు పాడగును. అందుకే ఒక **SBTN** ని రూ. 15/- చొప్పున అమ్మాలి. అవి పాడవకుండా సరైన శీతల పెట్టెలలో నిల్వ ఉంచాలి. ఇవి హోటల్స్ లేక కూల్ బార్స్‌లలో మార్కెట్ చేసుకోవాలి.

పైన చెప్పిన సమాచారం ప్రకారం **SBTN** పరిశ్రమ వలన మనము అనేక మందికి ఉద్యోగం మరియు యువత, స్త్రీలకు మంచి అవకాశం కల్పించవచ్చును. కొబ్బరి పంట అధికముగా ఉన్న ప్రాంతములలో ఇది బాగా అభివృద్ధి చెందును.

సాంకేతిక పరిజ్ఞానము :

ఈ సాంకేతిక సమాచారం కావలసిన వారు 2500/- రూపాయల **DD** ని **ICAR UNIT** పేరుపై **Payable at Kasaragod** అని తీసిన **DD** ని **Director, Central Plantation Crops Research Institute, Kasaragod [Kerala]** - 671 124 వారికి పంపించిన లేక స్వయంగా సంప్రదించిన వారికి, ముగ్గురు సభ్యులకు ఒక రోజు ట్రైనింగ్‌తో సహా పూర్తి సాంకేతిక వివరాలు తెలియచేస్తారు.

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా :

The Director

CENTRAL PLANTATION CROPS RESEARCH INSTITUTE

Kasaragod - 671 124, **[Kerala]**

Phone : 04994-232893, 232894, 232895

E-mail: cpcri@yahoo.com

website: www.cpcri.ernet.in

Ph : 08856 - 234542

అంబాజీపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్

PRIMARY AGRICULTURE CO-OP CREDIT SOCIETY

AMBAJIPETA - 533 214, E.G. District (A.P.)

President :

Ganapathi Veera Raghavulu

Cell : 98850 92299

Sri Devi

PHONE HOUSE & COMPUTERS

3-1-139/1, Opp : Head Post Office
AMALAPURAM
Cell : 98495 81696, 92474 56404
Ph : 08856 - 238577, 329476

- Computers
- Computer Peripherals
- Cell Phones
- Accessories
- SIMs
- Recharges

Ph : 0884 - 2370281
Cell : 9346258281

CHANDRA
MEDINEEDS

SURGICAL & SCIENTIFIC SERVICING CENTRE

Ayyala Apartment, Opp. U.T.F. Building,
Kachiripeta, Kakinada - 533 001,
E-mail : kkdchandra@yahoo.co.in

V.G.S. PUBLISHERS

H.O : Amalapuram Ph. 231807
B.O : Vijayawada Ph. 2510202

OUR PUBLICATIONS :
Engineering, Polytechnic Text Books, EAMCET,
6th to Xth Study Materials, Inter & Degree Guides
and Devotional Books

విశాలాంధ్ర జనరల్ స్టోర్స్

Opp. S.B.I, అమలాపురం.

ఫోన్ : 233278, 291078

మావద్ద :

ఇంజనీరింగ్, మెడికల్, MCA, MBA,
Degree, Inter Text Books, Test Papers,
Guides లభించును. స్టేషనరీ మరియు
శుభలేఖలు సరికొత్త డిజైన్లలో
ప్రత్యేక విభాగములు కలవు.

Ph : 2374269

SRI KESAVA FERTILISERS

Sri Venkata Bheemeswara Bhavan
43-1-46, Main Road
KAKINADA - 533 001

NALAM KESAVA BHIMARAJU,
B.Com.,
MG. PARTNER

N.C.V. SUBRAHMANYAM,
B.Sc., (Ag.)
N. VASUDEVA MURTHY,
B.Com.,
PARTNERS

తూర్పు గోదావరి జిల్లాలోనే రడిమేడ్ శుభలేఖల ప్రత్యేక ఎ.సి. షోరూం

రాజ్ స్క్రీన్ ప్రింటర్స్

కార్డ్ 'ఎన్' కార్డ్

తూర్పు గోదావరి జిల్లాలోనే ప్రప్రథమంగా ప్లానింగ్ - మల్టీకలర్ ప్రింటింగ్, లామినేషన్

రాజ్ మల్టీకలర్ ప్రింట్

మెజిస్టిక్ వీధి, కాకినాడ
ఫోన్ : 2366897, సెల్ : 98480 59122 / 125

GROWWELL
ESTD : 1989

GROWWELL
SCIENTIFIC & SURGICALS

D.No. 36-28-25, Innespeta, Salumurivari Street, Near Saibaba Temple, RAJAHMUNDRY - 533 001, East Godavari District, Andhra Pradesh
☎ : (O) 2321356, 6660549 (R) 2364469, Mobile : 94401 79256, 93902 21356, Fax : 0883 - 2441037, E-mail : growwell9@hotmail.com

Authorised Stockists for :

MERCK	LOBA	NICE
JSGW	K.F.C.	TITAN
TULIP	HI-MEDIA	VENSIL
DOLLAR	OLYMPUS	REMI
TARSONS	TEMPO	B'LORE GENEI

Qualigens Fine Chemicals (Glaxo)
Qualigens Glassware & Allied Products

కొబ్బరి చిప్స్

డా. బి.టి.రాయుడు, సీనియర్ సైంటిస్ట్, డా.టి.విధానసింగ్, సీనియర్ సైంటిస్ట్,

శ్రీమతి. యస్.లీనా, సబ్జెక్ట్ మాటర్ స్పెషలిస్ట్,

సెంట్రల్ ప్లాంటేషన్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, కాసరగాడ్

కొబ్బరి చెట్టుకు ఏ ఇతర చెట్లకు లేని ఒక విశేష గుణం ఉంది. కొబ్బరి మానవాళికి సంవత్సరం పొడువునా ఆహారం (బొండాం, కాయలు) మరియు ఆదాయం ఇస్తుంది. ముదురు కాయలోని గుజ్జును మన దేశమే కాకుండా ఇతర దేశాలలో కూడా ఆహారంలో వాడతారు.

కొబ్బరి చిప్స్ :

పొటాటో చిప్స్ మాదిరిగానే వీటిని కూడా తయారు చేసుకోవాలి. దీని తయారీకి ముదురు కాయ గుజ్జును చిన్న, సన్నని, పలుచటి ముక్కలుగా కోసుకుని, పంచదార పాకంలో వేసి నానబెట్టి, తీసి ఎలక్ట్రికల్ డ్రయ్యర్‌లో పెట్టి తీస్తే అవే తీపి కొబ్బరి చిప్స్. వీటి గుణాలు :

1. వీటిని పొటాటో చిప్స్ మాదిరిగా నూనెలో వేయించాల్సిన అవసరం లేదు.
2. కరకరలాడతాయి.
3. ఏ విధమైన ప్రిజర్వేటివ్స్ వాడనవసరం లేదు.
4. రుచిలోగాని, పోషకాలు గాని ఏమీ పాడుకావు.
5. తినడానికి సులభమైన పదార్థం.
6. మళ్ళీ వాటిని కొంతసేపు నీటిలో ఉడికిస్తే మామూలు కొబ్బరి గుజ్జులాగా అవుతుంది.

కావాల్సిన పదార్థాలు :

ముదురు కొబ్బరి కాయ, పదునైన కత్తి, పీలర్, స్లైసర్, బేసిన్స్, స్టీల్ వడకట్ట, మస్‌లిన్ క్లాత్ (50 x 50 సెం.మీ.), స్టీల్ పప్పు కుడత, పంచదార, ఉప్పు, ఎలక్ట్రికల్ డ్రయర్ (విద్యుత్ యంత్రము), ప్యాకింగ్ మెటీరియల్స్, సీలింగ్ యంత్రము.

తయారుచేయు పద్ధతి :

- ముందుగా ముదురు కాయలను ఎంపిక చేసుకుని డొక్క తీసేయాలి.
- పెంకు తీసి కొబ్బరి గుజ్జు తీయవలెను. పైన ఉన్న ముదురు గోదుమ రంగు (లేక చింతపిక్క రంగు)ను పీలర్‌ను ఉపయోగించి తీయవలెను. తెల్ల గుజ్జు పాడు కాకుండా జాగ్రత్తగా తీయవలెను.
- మూడు అంగుళాల త్రికోణ ఆకారంలో తెల్ల గుజ్జును కోసి, స్లైసర్‌తో సన్నని ముక్కలుగా కోసుకొనవలెను (వాటి మందం 0.75 మి.మి. మించరాదు). స్లైస్ (చిప్స్ ముక్కలు) చేసిన వాటిని శుభ్రంగా రెండు మార్లు నీటితో కడగవలెను.
- వాటిని పంచదార కలిపిన నీటిలో ఒక గంటసేపు నానబెట్టవలెను. పంచదార నీళ్ళను మనం మళ్ళీ మళ్ళీ 75 గ్రాముల పంచదార కలుపుతూ వాడుకొనవచ్చును. ఆ నానబెట్టిన ముక్కలు (స్లైస్‌లను) బయటకు తీసి 15 నిమిషాలు ఆరబెట్టవలెను.
- ఆ ముక్కలను వేడి గాలి విద్యుత్ డ్రయ్యర్‌లో 6 గంటలు ఉంచాలి.
- వివిధ రకాలైన చిప్స్, ఉదా: మసాలా, మెడికేటెడ్, తీపివి, వివిధ ఫ్లేవర్స్ ఉదా: వెనీలా, కార్డమమ్ మొదలైనవి

మనకు ఏ రకము మార్కెట్‌లో బాగా అమ్ముడు అవుతుందో చూసుకుని వాటిని తయారుచేసుకొనవచ్చును.

- కొబ్బరి చిప్స్ గాలిలో తేమను పీల్చుకుని (హైగ్రోస్కోపిక్) తత్వము ఉన్నవి కాబట్టి వీటిని ప్యాక్ చేయడానికి అల్యుమీనియమ్ ఫాయిల్స్‌ను (తగరపు కాగితము) ఉపయోగించాలి.
- అల్యూమినియం ఫాయిల్స్‌తో పాటు LDPE ఫిల్మ్‌ను కలిగిన ప్యాకింగులను ఉపయోగిస్తే కొబ్బరి చిప్స్ యొక్క రుచి మరియు కరకరలాడే తత్వము ఆరు నెలల వరకు పాడుకాకుండా ఉంటాయి.
- నైట్రోజన్ వంటి వాయువులు ఉపయోగించి పిల్లో ప్యాకింగ్ చేస్తే అవి వేరే ప్రదేశాలకు ఎగుమతి చేసేటప్పుడు చిరిగిపోకుండా ఉంటాయి.

కొనుగోలుదారుల అభిప్రాయము :

Central Plantation Crops Research Institute కొబ్బరి చిప్స్ తయారీని చిన్న మరియు భారీ పరిశ్రమగా అభివృద్ధిపరచడానికి కృషి చేస్తుంది. కేరళ, కర్నాటక, తమిళనాడు, పాండిచ్చేరి, ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాలలో కొబ్బరి చిప్స్‌పై అధ్యాయనాలు చేసారు. కొనుగోలుదారులు కొబ్బరి చిప్స్‌పై కూడా ఎక్కువ మక్కువ చూపిస్తున్నారు. ఈ కొబ్బరి చిప్స్ వ్యాపారంలో యువత మరియు స్త్రీలు కూడా ఉపాధి పొందవచ్చు. ఈ కుటీర పరిశ్రమలు నిరుద్యోగ సమస్య నుండి కూడా విముక్తి చేసి ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తుంది.

కొబ్బరి చిప్స్ తయారీ ఖర్చు మరియు ఆదాయము (ఒక నెలకు)

భారీ పరిశ్రమలకు (10,000 కొబ్బరి కాయలు / నెలకు):

కొబ్బరి కాయలు	:	10,000 కాయలు
కొబ్బరి చిప్స్ (కిలో)	:	1,200 కిలోలు
చిప్స్ అమ్మకం ధర / కిలో	:	రూ. 120/-
ఒక కిలో చిప్స్ తయారీ ఖర్చు	:	రూ. 80/- (ప్యాకింగ్ ఖర్చుతో కలిపి)
అమ్మకం టర్నోవర్ (నెలకు)	:	రూ.1,44,000/-
మొత్తం ఖర్చు	:	రూ. 96,000/-
నికర లాభం	:	రూ. 48,000/-

కుటీర, చిన్నతరహా పరిశ్రమలకు (20,000 కొబ్బరి కాయలు / నెలకు):

కొబ్బరి కాయలు	:	2,000 కాయలు
కొబ్బరి చిప్స్ (కిలో)	:	240 కిలోలు
చిప్స్ అమ్మకం ధర	:	రూ. 120/-
ఒక కిలో చిప్స్ తయారీ ఖర్చు	:	రూ. 80/- (ప్యాకింగ్ ఖర్చుతో కలిపి)
అమ్మకం టర్నోవర్ (నెలకు)	:	రూ. 28,000/-
మొత్తం ఖర్చు	:	రూ. 19,200/-
నికర లాభం	:	రూ. 9,600/-

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా :
The Director, Central Plantation Crops Research Institute
Kasaragod - 671 124, [Kerala]
Phone : 04994-232893, 232894, 232895
E-mail: cpcri@yahoo.com website: www.cpcri.ernet.in

కురిడీ డ్రయర్స్

డా. బి.టి.రాయుడు, సీనియర్ సైంటిస్ట్, డా.టి.విధానసింగ్, సీనియర్ సైంటిస్ట్,

శ్రీమతి. యస్.లీనా, సబ్జెక్ట్ మాటర్ స్పెషలిష్ట్,

సెంట్రల్ ప్లాన్టేషన్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, కాసరగాడ్

కురిడి అనగా ఎండబెట్టిన కొబ్బరి, దీని నూనెకు ప్రపంచం అంతా మంచి విలువ ఉంది. 65-70% నూనె కలిగిన కురిడి మంచివి. కురిడిని ఎంచుకోవడం మరియు ఎండబెట్టడంలో మనకు నూనె నాణ్యత పెరుగుతుంది. మంచి నాణ్యత గల కురిడీకి ముదురు కొబ్బరి కాయలను సరైన పద్ధతిలో భద్రపరుచుట, ఎండబెట్టుట మరియు వాటి తేమశాతం 5-6% వరకు ఉండాలి. సాధారణంగా కురిడీని సులభమైన పద్ధతిలో ఎండ బెట్టుట లేదా వేడి పొగ బట్టీలో ఎండబెట్టుట ద్వారా తేమ శాతం తగ్గించెదరు.

సూర్యరశ్మికి ఎండబెట్టుట మనకు తెలిసిన ప్రాచీన పద్ధతి. దీనిలో కురిడీని రెండు సమభాగాలుగా చేసి ఆరు బయట ఎండబెడతారు. దీనికి 8 రోజులు పడుతుంది. కానీ దీని వలన దుమ్ము, వ్యర్థ పదార్థములు చేరి కురిడీ నాణ్యతను తగ్గించును. మబ్బు వాతావరణం లేదా తక్కువ ఉష్ణోగ్రత వద్ద కూడా కురిడీ నాణ్యత పాడగును.

వర్షాకాలంలో కురిడీ తయారీకి అరప (అట్టీ) బాగా వాడకంలో ఉంది. దీనికి ఇంధనం మరియు ఎండబెట్టు సమయం కూడా ఎక్కువ అగును (సుమారు 60 గంటలు). ఈ అరపలలో కురిడీ పొగతో కప్పబడి రంగు మారిపోయి, నూనె నాణ్యత తగ్గి, ధర కూడా తగ్గును.

ఈ దిశలో, సెంట్రల్ ప్లాన్టేషన్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, కాసరగాడ్ (కేరళ) వారు అనేక కురిడీ డ్రయర్స్‌ను వివిధ ఆకారాలలో, వివిధ కెపాసిటీలలో అభివృద్ధి చేసారు. ఆరపపెట్టె పద్ధతిలోనే ఈ డ్రయ్యర్లను తయారుచేసారు. వీటిలో కురిడీ డ్రయ్యర్లు మరియు చిప్పతో పాటు మండే కురిడీ డ్రయ్యర్లు బాగా జనాకర్షణ పొందాయి.

చిన్న కురిడీ డ్రయ్యర్ :

1. తేలికైన డిజైన్ మరియు వాడుట సులభం.
2. దీని కెపాసిటీ 400 కొబ్బరి కాయలు / ఒక మారు.
3. కొబ్బరి చిప్ప, డొక్కలను ఇంధనంగా వాడుకోవచ్చు.
4. కురిడీ తయారుకావడానికి 34-36 గంటల సమయం పడుతుంది.
5. శీతాకాలం ఎండలేని సమయంలో ఈ డ్రయ్యర్ బాగా ఉపయోగపడును.
6. వేడిని సరైన సమయంలో నియంత్రించుకోవాలి.
7. ఈ డ్రయ్యర్ తేలికగా, చిన్నదిగా ఉండును.
8. సులభముగ తయారు చేయవచ్చును.
9. ఈ చిన్న కురిడీ డ్రయ్యర్‌తో మనము వక్క, యాలకులు, కోకో, మిరియాలు మొదలగునవి కూడా ఎండ బెట్టవచ్చు.
10. తయారైన ఎండు కొబ్బరి మంచి నాణ్యత కలిగి ఉంటుంది. ఎందుకనగా కురిడీకి పొగ అంటదు.
11. దీనికి కావలసిన స్థలం కేవలం 3 చదరపు అడుగులు మరియు దీనిని ఇద్దరు ముగ్గురు మనుషులు సులువుగా మోయవచ్చు.
12. ఒక కేజీ కురిడీ తయారీకి 2.00/- రూపాయలు ఖర్చు అవుతుంది.

కొబ్బరి చిప్పతో మండే కురిడీ డ్రయ్యర్ :

1. సాధారణముగా కొబ్బరి చిప్పతో మండే కురిడి డ్రయ్యర్
2. దీని కెపాసిటీ 1000 కొబ్బరి కాయలు.
3. తక్కువ ఇంధనం అవసరం.
4. కురిడీ తయారు కావడానికి 24 గంటలు సమయం పడుతుంది.
5. కొబ్బరి చిప్పను ఇంధనంగా వాడుకొనవచ్చును. దీనితో ఇంధనం ఖర్చు ఆదా అవుతుంది.
6. ఇతర డ్రయర్లుతో పోలిస్తే తక్కువ ధరకే వస్తుంది.
7. ఒకసారి మంట పెట్టిన తరువాత కొబ్బరి చిప్పలనుంచి వేడి ఆరు గంటలు వరకు వస్తుంది.
8. పనివారి సంఖ్య బాగా తక్కువ.
9. ఒక కేజీ కురిడీ తయారీకి 1.25/- రూపాయలు ఖర్చు అవుతుంది.

ఎండబెట్టు ప్రక్రియ:

డ్రయర్‌లో డ్రయ్యింగ్ చాంబర్, ప్లీనమ్ చాంబర్, వేడిని మరియు మంటను మార్చుకునే యూనిట్, పొగగొట్టం, వేడిని నియంత్రించే యూనిట్ ఉంటాయి. కొబ్బరి లేక ఏ పదార్థం మనము ఎండబెట్టతలచామో దానిని డ్రయ్యింగ్ బాంబర్‌లో పెట్టాలి. చాంబర్ లోపల ఉండే **GI** రేకులు వేడెక్కుతాయి. ఈ వేడి చుట్టుప్రక్కల లోపలి భాగం అంతా వేడి అయ్యి, ఆవిరి చాంబర్ పై భాగం నుంచి బయటకు వెళుతుంది. ఒక ఉష్ణమని ద్వారా డ్రయింగ్ చాంబర్‌లో ఉష్ణోగ్రతను ఎప్పటికప్పుడు తెలుసుకొనవచ్చును.

డ్రయింగ్ పద్ధతి – చిన్న కురిడీ డ్రయర్ :

- సమభాగాలు చేసిన కొబ్బరి చెక్కలను డ్రయింగ్ చాంబర్‌లో పెట్టాలి. క్రింద రెండు మూడు వరుసలు క్రిందకు మిగిలినవి పైకి వచ్చేటట్టు పెట్టాలి.
- ఇంధనంగా వాడే కొబ్బరి చిప్పలను వైర్‌మెస్‌లో పెట్టి వెలిగించి మూత పెట్టాలి.
- కావలసినపుడు / అవసరమైనపుడు కొబ్బరి చిప్పలు వేస్తూ ఉండాలి. వీటి ఉష్ణోగ్రత 70 °C ఉండేటట్టు సరిచూసుకొనవలెను.
- 8 - 10 గంటల తరువాత చిప్పలను తీయవలెను.
- ఇంకొంత సమయం డ్రయింగ్ చేసినచో కొబ్బరిలో తేమ శాతం పూర్తిగా తగ్గుతుంది.
- అడుగుభాగంలో వేసిన కొబ్బరిని వదిలేసి మిగిలినవి పైకి ఉంచి పెట్టిన కొబ్బరి తీయవలెను.
- 15 గంటల తరువాత కొబ్బరి చిప్పలు తీయవలెను.
- ప్రతీ 2 గంటలకు ఒకమారు వాటిని కదుపుతూ ఉంచాలి.
- రోజు విడిచి రోజు నాలుగు రోజులపాటు ఈ విధంగా డ్రయింగ్ చేస్తే కురిడీలోని తేమ 6 శాతంకి తగ్గుతుంది. పైగా కురిడి నిల్వ కూడా ఉంటుంది.

డ్రయింగ్ పద్ధతి – కొబ్బరి చిప్పలతో సహా మండే కురిడీ డ్రయర్ :

- సమభాగాలు చేసిన కొబ్బరి చెక్కలను రెండు చాంబర్‌లలో వేయాలి. ఒక్కొక్క చాంబర్‌లో 1000 కొబ్బరి చిప్పలు వేయవచ్చు. చాంబర్ అడుగు భాగంలో రెండు వరుసలు కొబ్బరి చిప్పలను పైకి ఉండేట్టు పెట్టాలి. ఆ పై వరుసలు క్రిందికి ఉండేట్టు పెట్టాలి.
- కొబ్బరి చిప్పలను క్రిందికి ఉండేట్టు ఒక దాని మీద ఒకటి పెట్టి, మంట వచ్చే రెండు వైపులకు కూడా అమర్చవలెను. ఒక్కొక్క ట్రేలో 80 కొబ్బరి చిప్పలు అవసరమవుతాయి.
- కొబ్బరి చిప్పలను కొబ్బరి నుండి 12 గంటల తరువాత వేరు చేయాలి.
- మరల ఆ కొబ్బరిని చాంబర్స్‌లో పెట్టి, తేమ శాతం పూర్తిగా తగ్గేవరకు ఉంచాలి.
- మూడవసారి మంట తగ్గించి పెట్టాలి.
- డ్రయ్యర్ థర్మల్ ఎఫిషియన్సీ 25.25 నుండి 26.48 శాతం ఉంటుంది.

కురిడీ డ్రయ్యర్స్ ఖర్చు మరియు ఆదాయ వివరాలు :

చిన్న కురిడీ డ్రయ్యర్ :

బ్యాచ్‌లు / నెలకు	:	8
ఎండ బెట్టు కొబ్బరి సంఖ్య	:	3200
తయారయ్యే కురిడీ	:	640 కేజీలు
కేజీ కురిడీ అమ్మకపు ధర	:	రూ. 32/-
అమ్మకం టర్నోవర్	:	రూ. 20,480/-
మొత్తం ఖర్చు	:	రూ. 19,200/-
నికర లాభం	:	రూ. 1,280/-

కొబ్బరి చిప్పతో సహా మండే కురిడీ డ్రయ్యర్ :

బ్యాచ్‌లు / నెలకు	:	12
ఎండ బెట్టు కొబ్బరి సంఖ్య	:	12000
తయారయ్యే కురిడీ	:	2400 కేజీలు
కేజీ కురిడీ అమ్మకపు ధర	:	రూ. 32/-
అమ్మకం టర్నోవర్	:	రూ. 76,800/-
మొత్తం ఖర్చు	:	రూ. 72,200/-
నికర లాభం	:	రూ. 4,800/-

పైన సూచించిన విధంగా మెరుగైన కురిడీ తయారుచేయడానికి పైన వివరించిన డ్రయ్యర్‌లను ఉపయోగించి లాభాలు పొందవచ్చు. పల్లెల్లో యువత మరియు మహిళా సంఘం వారు కలిసి దీనిని ఏర్పాటు చేసుకొనవచ్చును.

డ్రయ్యర్లు దొరకు స్థలము :

చిన్న కురిడీ డ్రయ్యరు కేరళ అగ్రో ఇండస్ట్రీస్ కార్పోరేషన్ వారు రూ. 8,000/- కు విక్రయిస్తున్నారు. కొబ్బరి చిప్పలతో సహా మండే కురిడీ డ్రయ్యర్‌ను ATIC, CPCRI, Kasaragod వారు రూ. 28,000/- కు విక్రయిస్తున్నారు.

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా :

The Director
Central Plantation Crops Research Institute
Kasaragod - 671 124, [Kerala]
Phone : 04994-232893, 232894, 232895
E-mail: cpcri@yahoo.com website: www.cpcri.ernet.in

కొబ్బరి అభివృద్ధి బోర్డు - పథకాలు

కె.ఆర్. కుట్టి కృష్ణన్

డిప్యూటీ డైరెక్టర్, కొబ్బరి అభివృద్ధి బోర్డు

స్టేట్ సెంటర్, హైదరాబాద్

కొబ్బరి - ఒక కల్పవృక్షము :

- కొబ్బరి వినియోగము - ఆహార పంట, నూనె కాయ, పీచు పంట, వైద్య పంట, పానీయ పంటగా ఉపయోగపడును.
- కొబ్బరి ఆకులు - ఇంటికి పై కప్పు వేయుటకు, వాటి ఈనెలు చీపురుగా ఉపయోగపడును.
- కొబ్బరి చిప్పలు - వ్యవసాయ / వ్యాపార ఉత్పత్తి, అలంకరణ వస్తువులుగా ఉపయోగం.
- కొబ్బరి మోడు / కాండము - ఇల్లు కట్టే వస్తువులుగా మరియు అలంకరణలో ఉపయోగం.
- కొబ్బరి - కొబ్బరి కల్లు, కొబ్బరి బెల్లము
- కొబ్బరి కాయ - అన్ని కార్య

కొబ్బరి అభివృద్ధి బోర్డు - వ్యవస్థాపన

ప్రధాన కార్యాలయము	-	కొచ్చి
ప్రాంతీయ కార్యాలయము	-	బెంగుళూరు, పాట్నా, చెన్నయ్
రాష్ట్ర కార్యాలయము / రాష్ట్ర కేంద్రాలు	-	హైదరాబాద్, భువనేశ్వర్, పోర్టుబ్లేయర్, కలకత్తా, గౌహతీ, అగర్తలా
ప్రదర్శన మరియు కొబ్బరి విత్తన కేంద్రాలు	-	కర్నాటక, బీహార్, త్రిపుర, అస్సాం, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కేరళ మరియు ఒరిస్సా

కొబ్బరి అభివృద్ధి బోర్డు - పథకాలు

1. సాధారణ పథకాలు / నియమ పథకాలు / ఎల్లప్పుడూ వినియోగపడే పథకాలు
2. సాంకేతికపరమైన పథకాలు

- ఎ.ఇ.పి. - ఏరియా ఎక్స్‌పాన్‌షన్ పథకము (స్థలం పొడిగింపు కార్యక్రమము)
- సొంత కొబ్బరి సూద మొక్కలకు సహాయత పథకము
- కొబ్బరి విత్తన తోటలకు సహాయత పథకము
- ఎల్.ఒ.పి.డి. - ప్రదర్శనా స్థలాలకు లేఅవుట్ పథకము
- ఐంద్రీకమైన సహజ ఎరువు యూనిట్స్ పథకము
- **ఎ.ఇ.పి. - ఏరియా ఎక్స్‌పాన్‌షన్ పథకము (పంట విస్తరణ కార్యక్రమము)**

 - ఒక హెక్టారుకు రూ. 8,000/- సబ్సిడి రెండు దఫాలలో ఇస్తారు.
 - పద్ధతి ప్రకారం వేయాలి
 - ధరఖాస్తును డి.ఒ.హెచ్. గారి చే పంపించాలి.
 - నాలుగు హెక్టార్‌లకు / కనీసం 0.1 హెక్టార్‌కు అనుకూలం
 - ఒక హెక్టార్‌కు / 160 సూద మొక్కలు పెంచే సాంద్రత
 - దీనిని ఇంప్లిమెంటింగ్ ఆఫీసర్‌చే సర్టిఫై చేయించుకోవాలి.
 - స్థలం స్వంతదారు పేరున ఉండాలి.
 - సూద మొక్కలను ప్రభుత్వ నర్సరీలనుంచే కొనుగోలు చేయాలి.

సొంత సూద మొక్కలు అమ్మే తోటలకు సహాయక పథకము:

 - 2 లక్షల పెట్టుబడికి 25% ఆర్థిక సహాయత అందిస్తారు.
 - దీనిని రెండు దఫాలలో ఇస్తారు.
 - ఒక ఎకరాకు 25,000 సూద మొక్కల ఉత్పత్తి ఉండాలి.
 - 40,000 విత్తనపు కాయలు పాతితే అవి 25,000 సూద మొక్కలు ఉత్పత్తి చేస్తాయి.
 - కనీసం 10,000 విత్తనపు కాయలు పాతాలి.
 - ధరఖాస్తు రూ.500/- చెల్లించి పొందవచ్చు.
 - కమిటీ వచ్చి తనిఖీ చేసి సూదమొక్కలు ఎన్నుకొంటారు.
 - సుద మొక్కల ధర కొబ్బరి అభివృద్ధి బోర్డు వారు నిర్ణయిస్తారు.
 - ప్రదర్శనా స్థలం యొక్క వివరముల పట్టిక అమర్చాలి.

కొబ్బరి విత్తన తోటలకు సహాయక పథకము:

 - దీనిని 6 లక్షల పెట్టుబడి 25% ఆర్థిక సహాయత అందిస్తారు.
 - దీనిని మూడు ధఫాలలో ఇస్తారు.
 - కనీసం పది ఎకరాలు ఉండాలి.
 - కావల్సిన పత్రాలు:
 1) స్థలం హక్కు పత్రం
 2) బ్యాంకు పథకము

- ధరఖాస్తును రూ.500/- చెల్లించి పొందవచ్చు.
- కమిటీ వచ్చి తనిఖీ చేసి ఎన్నుకొంటారు.
- ప్రదర్శనా క్షేత్రం యొక్క వివరముల పట్టిక అమర్చాలి.

ఎల్.ఒ.డి.పి. ప్రదర్శనా స్థలాలకు లే అవుట్ పథకము:

- ఒక హెక్టార్‌కి రూ.35,000/- ఆర్థిక సహాయత
- రెండు ధఫాలలో ఇస్తారు.
- యూనిట్ యొక్క కొలత 0.2 - 1 హెక్టారు
- పూర్తిగా సాంకేతిక విజ్ఞానాన్ని తీసుకోవాలి.
- ముందుగా స్థలం యొక్క సర్వే నిర్వహించాలి.
- పథకము సమయంలో విస్తరింపజేయాలి.
- పథకము 5 సం.రాలు
- మొదటి రెండు సం.రాలు కొబ్బరి అభివృద్ధి బోర్డు వారి సహాయత
- ఉమ్మడిగా కూడా ఈ పథకము అమలు చేసుకొనవచ్చును.

ఎల్.ఒ.డి.పి. ప్రదర్శనా స్థలాలకు లేఅవుట్ పథకము:

పై పథకములు ఈ క్రింది పేర్కొనబడిన సంస్థల ద్వారా సహాయత పొందవచ్చును.

- ఉద్యాన శాఖ
- ఎన్.జీ.ఒ.
- నేరుగా కొబ్బరి అభివృద్ధి బోర్డు ద్వారా

సహజ ఎరువు యూనిట్స్ పథకము:

- యూనిట్ రూ.20,000/- ఖర్చు పెట్టుబడి పెడితే 50% ఆర్థిక సహాయం అందుతుంది.
- ఒక దఫాలో డబ్బును చెల్లిస్తారు.
- యూనిట్ యొక్క కొలత 15 మీ × 5 మీ × 0.7 మీ. ఉండాలి

1) వర్మికంపోస్ట్
2) కాయిర్‌పిత్ కంపోస్ట్
3) ఫార్మయార్డ్ మన్యూర్
4) సాధారణ ఎరువు

వీటికి ఆర్థిక సహాయత లభించును.

- ప్రదర్శనా క్షేత్రంలో ఒక వివరముల పట్టికను అమర్చాలి.

మార్కెట్‌లో ప్రోత్సాహ అభివృద్ధి కార్యక్రమాలు:

కొబ్బరి మరియు కొబ్బరి ఉత్పత్తుల మీద వేరు వేరు ప్రదేశాలలో జరిగే ఎగ్జిబిషన్స్, సెమినారులు, మేళాలలో కొబ్బరి అభివృద్ధి బోర్డువారు పాల్గొని మార్కెట్‌లో ఆ ఉత్పత్తుల యొక్క అవగాహనను మరియు వాటి విలువను కూడా తెలియజేస్తున్నారు.

కురిడీ డ్రయర్ స్థాపించుటకు ఆర్థిక సహాయం:

విశేషణ:

ఆధునికమైన కురుడీ డ్రయర్‌కు ఆర్థిక సహాయత అందించి మంచి కురిడీని తక్కువ సమయంలో ఉత్పత్తి చేయుట.

ఆర్థిక సహాయం:

కురిడీ డ్రయర్ యొక్క ఖరీదులో 25% సబ్సిడీ లేదా 10,000/- లు ఆర్థిక సహాయత అందిస్తారు.

ఆర్థిక సహాయమునకు అర్హత:

వ్యక్తిగత /సొసైటీలు / అనుసంధానమైన సంస్థలు మొదలగునవి.

మూడు నెలలలో కురిడీ తయారీ:

ఆర్.ఆర్.ఎల్.టి.వి.ఎమ్. అనే పథకము ఒక క్రొత్త ఆధునికమైన కురిడీ డ్రయ్యర్‌ను త్వరలోనే విడుదల చేస్తున్నారు. దీని సహాయంతో మనకు మూడు నెలల్లోనే తినే కురిడీ ఉత్పత్తి చేయవచ్చును.

దీనికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం మనకు త్వరలో అందుతుంది.

భారతీయ కొబ్బరి పత్రిక:

- అర్థ వార్షిక తెలుగు కొబ్బరి పత్రిక
- సంవత్సర చందా - రూ.40/-
- జీవిత చందా - రూ.1000/-
- అందరూ చందా కట్టి భారతీయ కొబ్బరి పత్రికదారులు కావాలని కోరుతూ చందా పంపించవచ్చు.

పథకము యొక్క నమూనా



అర్హులైన సంస్థలు / సొసైటీలు / వ్యక్తిగతం







సహాయం అందించు క్రమము:

ప్రకటన. 1

యాజమాన్య పద్ధతుల ద్వారా పురుగులు మరియు తెగుళ్ళు ఆశించిన తోటలలో నివారణ:

సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి	సాంకేతిక పరిజ్ఞాన నిరూపణ/ వివరణ	సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయుట/ ఆచరించుట
50 లక్షల పథకమునకు పూర్తి 100% సబ్సిడి ఇవ్వబడును. ఈ పథకమునకు భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ / రాష్ట్రవ్యవసాయ విశ్వవిద్యాలయాలు / రాష్ట్ర ఉద్యాన శాఖ/ రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు కో-ఆపరేటివ్ సొసైటీలు అర్హులు	25 లక్షల పథకమునకు పూర్తి 100% సబ్సిడి ఇవ్వబడును ఈ పథకమునకు భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ / రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు / రాష్ట్ర ఉద్యానశాఖ / రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు రిజిష్టర్ అయిన కో-ఆపరేటివ్ సొసైటీలు అర్హులు.	సాంకేతిక పరిజ్ఞానం అమలు చేయుటకు 25% సబ్సిడి ఇవ్వబడును.
25 లక్షల పథమునకు 50% సబ్సిడీ ప్రభుత్వేతర యాజమాన్య సంస్థలకు మరియు ఇతర పరిశోధన సంస్థలకు ఇవ్వబడును.	ప్రభుత్వేతర / రైతు సంఘాలు సొంత వ్యాపార సంస్థలకు 10 లక్షల పథకమునకు 50% సబ్సిడి ఇవ్వబడును.	రైతు సంఘాలు / ప్రభుత్వేతర యాజమాన్య సంస్థలు / ఇతర సంస్థలకు 25% సబ్సిడి ఇవ్వబడును.

పకటన. 2

శుద్ధి చేయబడిన కొబ్బరి మరియు కొబ్బరి ఉత్పత్తులు వ్యాప్తి చేయుట.

సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి	సాంకేతిక పరిజ్ఞాన నిరూపణ/ వివరణ	సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయుట/ ఆచరించుట
ప్రభుత్వ సంస్థలకు మరియు కో-ఆపరేటివ్ సొసైటీలకు 75 లక్షల పథకమునకు 100% పూర్తి రాయితీ / సబ్సిడీ ఇవ్వబడును.	ప్రభుత్వ సంస్థలకు మరియు కో-ఆపరేటివ్ సొసైటీలకు 100% పూర్తి రాయితీ ఇవ్వబడును.	ప్రభుత్వేతర సంస్థలకు / సొంత వ్యాపారులకు 50 లక్షల పథకమునకు 25% రాయితీ ఇవ్వబడును.
